సూర్య 18వ వసంతంలోకి...
visit us @ http://epaper.suryaa.com

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశం...
APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో
నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్
www.suryaepaper.com
చూడండి.



సంపుటి 18 | సంచిక 173
సోమవారం | 14 ఏప్రిల్ 2025 | విజయవాడ | పేజీలు 8+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi


అనుగ్రహం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : ఉత్తరాయణం - వసంత ఋతువు, చైత్ర బహుళ పాడ్యమి ఉ.6.25, స్వాతి రా.10.18 వర్జ్యం తె.4.29 వరకు
రాహుకాలం ఉ.7.30 నుంచి 9.00 వరకు దుర్ముహూర్తం మ.12.26 నుంచి 1.15 వరకు తిరిగి మ.2.53 నుంచి 3.42 వరకు

## భారత్‌లో ఉగ్రదాడులు?



6లో

- ఇంటెలిజెన్స్ శాఖ హెచ్చరిక
- కేంద్రం అలర్ట్..!

దేశ భద్రతపై మళ్లీ మేఘాలు కమ్ముకున్నాయి. పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాద శక్తులు భారత్లో దాడులకు తెగబడే అవకాశాలు ఉన్నాయని నిఘా సంస్థలు హెచ్చరికలు జారీ చేశాయి. ముఖ్యంగా రైల్వే వ్యవస్థ, రద్దీగా ఉండే స్టేషన్లు, నదీమార్గాల్లో ఉగ్రదాడులకు అవకాశం ఉందని అధికారులు వెల్లడించారు.

## 30 రోజుల్లో
# దేశాన్ని వీడండి

- స్వదేశం వెళ్లిపోవాల్సిందేనని అమెరికా కొత్త నిబంధన
- లేకపోతే తిప్పి పంపిస్తామని వెల్లడి
- వెళ్లకపోతే జైలు శిక్ష తప్పదని హెచ్చరిక
- ఛార్జీలకు డబ్బు లేకపోతే రాయితీ కూడా ఇస్తామని ప్రకటన



6లో

అమెరికాలో ఎక్కువకాలం నివసిస్తున్న విదేశీ జాతీయులు తప్పనిసరిగా ప్రభుత్వం వద్ద రిజిస్టర్ చేసుకోవాలని డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ హెచ్చరికలు జారీ చేసింది. అమెరికాలో 30 రోజులకు మించి నివసిస్తున్న వారు కచ్చితంగా ఫెడరల్ గవర్నమెంట్ వద్ద రిజిస్టర్ చేయించుకోవాలి. ఈ నిబంధనను ఉల్లంఘిస్తే.. నేరం కింద పరిగణించి అపరాధ రుసుం, జైలు శిక్షలు విధిస్తారు.అందుకే ఇప్పుడే సొంతంగా వెళ్లిపోండి అని ఎక్స్‌లో సందేశం ఉంచింది.

## అనకాపల్లి టపాస్ ఫ్యాక్టరీలో
# భారీ పేలుడు

- కైలాస పట్నం బాణాసంచా కేంద్రంలో ఘటన
- 8 మంది మృతి, పలువురి పరిస్థితి విషయం
- మృతుల సంఖ్య పెరిగే అవకాశం
- ఘటనా స్థలానికి హోమ్ మంత్రి అనిత
- క్షత గాత్రులకు పరామర్శ
- మృతుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా 15 లక్షలు
- ఘటనపై పూర్తి స్థాయి విచారణకు ముఖ్యమంత్రి, విద్యా శాఖ మంత్రి ఆదేశాలు





3లో

అనకాపల్లి జిల్లా కోటవురట్ల మండలం కైలాసపట్నం శివారులోని విజయలక్ష్మి ఫైర్ వర్క్స్ మందు గుండు తయారీ కేంద్రంలో ఆదివారం భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 8 మంది మృతి చెందగా, మరికొందరికి గాయాలయ్యాయి.

## మంత్రుల పేషీలపై నిఘా

- ఓఎస్డీ, పీఎస్, పీఏలపై అవినీతి ఆరోపణలు
- షాకింగ్ రిపోర్టు ఇచ్చిన ఇంటెలిజెన్స్
- కొల్లు రవీంద్ర ఓఎస్డీ తొలగింపు
- మరి కొందరిపై వేటు



2లో

## దేశానికే ఆదర్శంగా మంగళగిరి
# వంద పడకల ఆసుపత్రి

- వంద పడకల ఆసుపత్రిని ఏడాదిలోగా పూర్తిచేస్తాం
- మంగళగిరి ప్రజల మూడు దశాబ్దాల కల, ఆ కలను నెరవేర్చే అవకాశం దక్కింది
- చినకాకాని వద్ద వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మంత్రి లోకేష్
- 40 ఏళ్ల క్రితం 30 పడకల ఆసుపత్రికి అన్న ఎన్టీఆర్ శంకుస్థాపన
- 40 ఏళ్ల తర్వాత మంగళగిరి వంద పడకల ఆసుపత్రికి శంకుస్థాపన చేసిన మంత్రి లోకేష్

భారతదేశానికే ఆదర్శంగా మంగళగిరి వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రిని తీర్చిదిద్దుతామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా మంగళగిరి సమీపం చినకాకాని వద్ద వంద పడకల ఆసుపత్రి నిర్మాణానికి విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ శంకుస్థాపన చేశారు. ముందుగా శంకుస్థాపన ప్రాంగణానికి చేరుకున్న మంత్రి నారా లోకేష్ కు కూటమి నేతలు, అధికారులు ఘనస్వాగతం పలికారు. వంద పడకల ఆసుపత్రి సాధన కమిటీ ఆధ్వర్యంలో ప్లకార్డులు చేతబూని మంత్రి లోకేష్ కు స్వాగతం పలికారు.



2లో

## త్వరలో కొత్త ఫిల్మ్ పాలసీ

- ఆంధ్రప్రదేశ్‌లో చలన చిత్ర పరిశ్రమ అభివృద్ధి చెందేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు
- వెస్ట్రన్ లవ్ సినిమాకి క్లాప్ కొట్టిన మంత్రి
- సినిమా బృందానికి అభినందనలు
- యువతకు మంచి సందేశాన్నిచ్చే ఈ చిత్రం ఘన విజయం సాధించాలని ఆకాంక్ష
- రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి దుర్గేష్

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు ఆంధ్రప్రదేశ్లో చలనచిత్ర పరిశ్రమ అభివృద్ధి చెందేందుకు అవసరమైన అన్ని ప్రోత్సాహకాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నారని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. ఆదివారం విజయవాడ బెంజ్ సర్కిల్ సమీపంలోని శ్రీ శేష సాయి కళ్యాణ వేదికలో వారాహి ఆర్ట్స్ అండ్ శక్తి క్రియేషన్స్ రూపొందించిన వెస్ట్రన్ లవ్ అనే సినిమా పూజ ముహూర్త మహోత్సవానికి తొలి క్లాప్ కొట్టారు.



సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## అమరావతి శంకుస్థాపనకు
# భారీ ఏర్పాట్లు

ప్రధాని మోడీ వచ్చే అవకాశం ఉండటంతో ముందస్తు ప్రణాళిక



అమరావతి పునర్నిర్మాణ పనుల శంకుస్థాపనకు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ వచ్చే అవకాశాలు ఉండటంతో జన సమీకరణ చేసే దిశగా అడుగులు వేస్తున్నారు. ఇందుకు తగ్గట్టుగా టెంట్లు, గ్యాలరీలను ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు. నాలుగు లక్షల మందికి కూర్చోవటానికి వీలుగా మూడు భారీ వాటర్ ప్రూఫ్ టెంట్లను ఏర్పాటు చేయాలనుకుంటున్నారు.

## రిటైనింగ్ వాల్ పనులకు
# రూ.300 కోట్లు

- జూన్ నుంచి భూగర్భ డ్రైనేజ్, గ్యాస్, విద్యుత్ ప్రాజెక్టు పనులు ప్రారంభిస్తాం
- లోకేష్ చూపిన చొరవ రాష్ట్రంలో పేదలందరికీ ఉపయోగపడుతోంది



3లో

## కుదటపడిన మార్క్ శంకర్
# ఆరోగ్యం



2లో

- తిరుమలకు ఉప ముఖ్యమంత్రి దంపతులు
- స్వామివారిని దర్శించుకోనున్నారు

అగ్నిప్రమాదం నుంచి తన కుమా రుడు క్షేమంగా బయటపడిన నేపథ్యంలో శ్రీవేంకటేశ్వర స్వామివారిని దర్శించుకోవాలని నిర్ణయించుకున్నారామె. సోమవారం తెల్లవారు జామున శ్రీవారిని దర్శించుకుంటారు. స్వామివారి సేవలో పాల్గొంటారు.

## సామాన్యునికి అందని
# దుర్గమ్మ దర్శనం

- తెలుగు రాష్ట్రాల్లో ప్రాచుర్యం పొందిన దేవాలయం
- దీర్ఘకాలంగా తిష్టవేసిన అధికారులు
- ఈవో మాటను ఖాతరు చేయని వైనం
- దుర్గ గుడి అధికారుల తీరుపై ఈవో ఆగ్రహం

తెలుగు రాష్ట్రాలలోనే అత్యంత ప్రాచుర్యం పొందిన దేవాలయం, నిత్యం వేల సంఖ్యలో వచ్చే భక్తులు, కోట్ల రూపాయల ఆదాయం, మౌలిక సదుపాయాల కోసం కోట్ల రూపాయల ఖర్చు అయినా సామాన్య భక్తుడికి అమ్మ దర్శనం మాత్రం గగనమే.



2లో



# అమరావతి శంకుస్థాపనకు భారీ ఏర్పాట్లు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : అమరావతి పునర్నిర్మాణ పనుల శంకుస్థాపనకు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ వచ్చే అవకాశాలు ఉండటంతో జన సమీకరణ చేసే దిశగా అడుగులు వేస్తున్నారు. ఇందుకు తగ్గట్టుగా టెంట్లు, గ్యాలరీలను ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు. నాలుగు లక్షల మందికి కూర్చోవటానికి వీలుగా మూడు భారీ వాటర్ ప్రూఫ్ టెంట్లను ఏర్పాటు చేయాలనుకుంటున్నారు. ఒకవేళ సభ సాయంత్రం పూట జరిగితే ఓపెన్ గ్యాలరీ ఉంచాలని చూస్తున్నారు. ముందు వరుసలో రాజధాని రైతులకు ప్రత్యేక గ్యాలరీ సిద్ధం చేస్తారు. అధికారులు, ఎంవీఐపీలు, వీవీఐపీలు, ప్రముఖులు, ప్రత్యేక ఆహ్వానితులకు వేర్వేరుగా గ్యాలరీలు ఉంటాయి. వీరందరితో పాటు వీఐపీలకు కూడా ప్రత్యేకంగా పాసులు జారీ చేయనున్నారు. ప్రధాన వేదికను భారీ ఎల్ఈడీలతో తీర్చిదిద్దాలని భావిస్తున్నారు. సాంస్కృతిక వేదికను కూడా ఏర్పాటు చేయనున్నారు. తెలుగు సంస్కృతి ఉట్టిపడేలా కూచిపూడి, ఇతర సంప్రదాయ నృత్యాలను ఈ వేదికపై ప్రదర్శించాలని ప్రణాళికలు రచిస్తున్నారు. అమరావతి చరిత్ర గురించి ప్రధాని నరేంద్రమోదీకి చాటిచెప్పేలా ఎగ్జిబిషన్ నిర్వహించనున్నారు. ఈ ఎగ్జిబిషన్‌లో అమరావతి బౌద్ధ స్థూపాలు, ఆరామాలు, ఇతర శిల్పాలు వంటివి ప్రదర్శించనున్నారు. రాజధానిలో నిర్మించే ఐకానిక్ భవనాలకు సంబంధించిన త్రీడీ ప్రింట్స్‌ను ప్రదర్శించాలని నిర్ణయించారు. 40 అంతస్థులతో కూడుకున్న సచివాలయ టవర్లు, అసెంబ్లీ, హైకోర్టు భవనాలతో పాటు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఐఏఎస్, ఎన్‌జీవో, గవర్నమెంట్ టైప్-1, 2 - ఆహుతులకు రుచికరమైన తెలుగు వంటకాలను అందించేందుకు వీలుగా ఏర్పాట్లు చేస్తున్నారు. గ్యాలరీల్లో కూర్చున్న చోటకే ప్యాకింగ్‌ల ద్వారా అందించేలా ఏర్పాట్లు చేయాలని నిర్ణయించారు. సంప్రదాయ శాకాహార వంటలు, పిండివంటలకే పెద్దపీట వేస్తారు. అతిథుల కోసం నాలుగు హెలీప్యాడ్‌లను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. వీటిలో రెండు మాత్రం మోదీ, భద్రతా సిబ్బందికి కేటాయించనున్నారు.

# దేశానికే ఆదర్శంగా వంద పడకల ఆసుపత్రి

● వంద పడకల ఆసుపత్రిని ఏడాదిలోగా పూర్తిచేస్తాం ● మంగళగిరి ప్రజల మూడు దశాబ్దాల కల, ఆ కలను నెరవేర్చే అవకాశం దక్కింది ● చినకాకాని వద్ద వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మంత్రి లోకేష్ ● 40 ఏళ్ల క్రితం 30 పడకల ఆసుపత్రికి అన్న ఎన్టీఆర్ శంకుస్థాపన ● 40 ఏళ్ల తర్వాత మంగళగిరి వంద పడకల ఆసుపత్రికి శంకుస్థాపన చేసిన మంత్రి లోకేష్



మంగళగిరిః భారతదేశానికే ఆదర్శంగా మంగళగిరి వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రిని తీర్చిదిద్దుతామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా మంగళగిరి సమీపం చినకాకాని వద్ద వంద పడకల ఆసుపత్రి నిర్మాణానికి విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ శంకుస్థాపన చేశారు. ముందుగా శంకుస్థాపన ప్రాంగణానికి చేరుకున్న మంత్రి నారా లోకేష్ కు కూటమి నేతలు, అధికారులు ఘనస్వాగతం పలికారు. వంద పడకల ఆసుపత్రి సాధన కమిటీ ఆధ్వర్యంలో ప్లకార్డులు చేతబూని మంత్రి లోకేష్ కు స్వాగతం పలికారు. అనంతరం మంగళ వాయిద్యాలు, వేద మంత్రోచ్ఛారణల మధ్య కూటమి నేతలతో కలిసి మంత్రి నారా లోకేష్ భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన భవన నమూనా చిత్రాలను పరిశీలించి నేతలకు వివరించారు. కూటమి నేతలతో కలిసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. 1984లో స్వర్గీయ అన్న నందమూరి తారకరామారావు గారు వైవీసీ(యార్లగడ్డ వెంకన్న చౌదరి) క్యాన్సర్ ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన సందర్భంగా ఏర్పాటుచేసిన శిలాఫలకం వద్ద మంత్రి నారా లోకేష్ సెల్ఫీ దిగారు.

**మంగళగిరి ప్రజల మూడు దశాబ్దాల కల**

ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. మంగళగిరి ప్రజల మూడు దశాబ్దాల కల. ఆ కలను నెరవేర్చే అవకాశం మనకు వచ్చింది. అందరి సహకారంతో నిర్మిస్తాం. 1984లో మంగళగిరి పట్టణంలో 30 పడకల ఆసుపత్రి, ఈ ప్రాంగణంలో క్యాన్సర్ చికిత్స కోసం ఆనాడు విశ్వవిఖ్యాత నటసార్వభౌమ స్వర్గీయ నందమూరి తారక రామారావు గారు శంకుస్థాపన చేయడం జరిగింది. నాలుగు దశాబ్దాల క్రితం ఆయన శంకుస్థాపన చేయడం జరిగింది. మంగళగిరి ఆసుపత్రిని కూడా నిర్మించారు. లక్షలాది మందికి వైద్యం అందించడం జరిగింది. మంగళగిరి 30 పడకల ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా చేయాలని ఇక్కడి ప్రజలను నన్ను కోరడం జరిగింది. ఆసుపత్రి కోసం పోరాడి సాధించుకున్న కమిటీ సభ్యులు కూడా నన్ను కలిశారు. ఇప్పుడున్న స్థలంలో కాకుండా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు సువిశాల ప్రాంగణం ఉండాలనే ఆలోచనతో ఈ ప్రాంతాన్ని ఎంపిక చేయడం జరిగింది.



**కార్పొరేట్ ఆసుపత్రులకు ధీటుగా మంగళగిరి వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రిని తీర్చిదిద్దుతాం**

వంద పడకల ఆసుపత్రి నిర్మాణంపై అనేకసార్లు సమీక్షించి ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా అధ్యయనం చేసిన తర్వాతే భవన నమూనాలు ఖరారు చేయడం జరిగింది. ప్రైవేటు ఆసుపత్రులకు ధీటుగా ఈ వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రిని తీర్చిదిద్దుతాం. జోనింగ్, స్టాఫింగ్, మెరుగైన సౌకర్యాలు అందిస్తాం. అమరావతి పనులు కూడా ప్రారంభం అయ్యాయి. ఈ ఆసుపత్రికి రద్దీ కూడా బాగా ఉంటుంది. ఆర్థో, డయాలసిస్ సెంటర్ వంటి వాటిని అందుబాటులోకి తీసుకువస్తాం. తలసేమియా, డీ అడిక్షన్ సెంటర్ ను కూడా ఏర్పాటుచేస్తాం. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు గారు ప్రతి నియోజకవర్గంలో వంద పడకల ఆసుపత్రిని నిర్మించాలని నిర్ణయించారు. అందులో భాగంగా రెండో కేబినెట్ మీటింగ్ లోనే మంగళగిరికి వంద పడకల ఆసుపత్రిని కేటాయించడం జరిగింది.

**అన్ని ప్రాంతాలు సమగ్రంగా అభివృద్ధి చెందాలనేదే కూటమి ప్రభుత్వ లక్ష్యం**

ఒక నిర్ణయం జీవితాన్ని మార్చివేస్తుంది. నా జీవితంలో తీసుకున్న నిర్ణయం మంగళగిరిలో పోటీచేయడం. 2019లో 5,300 ఓట్ల తేడాతో ఓడిపోయాను. ఆ రోజు నుంచి కసితో పనిచేసి ప్రజలకు దగ్గరయ్యాను. 53వేల ఓట్ల మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరాను. మీరు ఎంత మెజార్టీ ఇస్తే అంత బలమొస్తుందని ఆనాడు చెప్పడం జరిగింది. ఏపీ చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా 91వేల ఓట్ల భారీ మెజార్టీతో నన్ను గెలిపించి శాసనసభకు పంపించారు. కేబినెట్ లో ఎప్పుడు మంగళగిరి ప్రస్తావన వచ్చినా చర్చే ఉండదు. ఏది అడిగినా శాంక్షన్ చేయాలని మంత్రులు నాకు మద్దతుగా నిలుస్తారు. ఇందుకు వారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. మంగళగిరి లక్ష్మీ నరసింహస్వామి దేవాలయాన్ని అభివృద్ధి చేస్తాం. త్వరలోనే పనులు ప్రారంభిస్తాం. ఎన్నికల ముందు మంగళగిరి ప్రజలకు ఇచ్చిన హామీలను పద్ధతి ప్రకారం నెరవేరుస్తున్నాం. మంగళగిరి ప్రజల కోసం అహర్నిశలు పనిచేస్తాం. అన్ని ప్రాంతాలు సమగ్రంగా అభివృద్ధి చెందాలనేదే కూటమి ప్రభుత్వ లక్ష్యం. అందులో భాగంగానే మంగళగిరిని అభివృద్ధి చేస్తాం.

**మంగళగిరి నియోజకవర్గానికే నా మొదటి ప్రాధాన్యత**

ముఖ్యమంత్రి చంద్రబాబు గారు రేపు కూడా మంగళగిరేనా అని అన్నారు. రాష్ట్రమంతా తిరగాలని అన్నారు. 2019 ఎన్నికల్లో నా పరువు పోయింది, ఓడిపోయాను. చాలా మంది నన్ను ఎగతాళి చేశారు. మిమ్మల్ని కూడా కించపరిచే విధంగా మాట్లాడారు. వారి నుంచి శబ్దం రాకుండా చేసింది మంగళగిరి ప్రజలని చెప్పాను. అందుకే నాకు ప్రయార్టీ ఉందని చెప్పాను. ప్రజలు నాపై బాధ్యత పెట్టారు. భరోసాతో మీరు ఉన్నారు. రచ్చబండలో ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తున్నాం. ఇందులో భాగంగానే ఆసుపత్రి నిర్మాణం, మంగళగిరి లక్ష్మీ నరసింహస్వామి దేవాలయం అభివృద్ధి. భూగర్భ గ్యాస్, భూగర్భ వాటర్ పైప్ లైన్, భూగర్భ గ్యాస్, పవర్ అందిస్తాం. దశాబ్దాలుగా ప్రభుత్వ స్థలాల్లో నివాసం ఉంటున్న వారికి శాశ్వత పట్టాలు అందిస్తున్నాం. ఇళ్లు లేని వారికి నిర్మించి ఇస్తాం. ఇవన్నీ యుద్ధప్రాతిపదికన చేస్తున్నాం.

**మంగళగిరి అన్ని రంగాల్లో నెం. 1గా ఉండాలి**

మంగళగిరి అన్ని రంగాల్లో నెం. 1గా ఉండాలి. ప్రజలపై కూడా బాధ్యత ఉంది. ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు సహకరించాలి. మంగళగిరిని చెత్తరహిత నగరంగా నిలపాలి. మంగళగిరిలో వెయ్యి టన్నుల చెత్త బయటపడింది. స్వచ్ఛతలో కూడా మంగళగిరి నెం. 1గా ఉండాలంటే ప్రజల సహకారం కావాలి. పారిశుద్ధ్య కార్మికులు కూడా బాగా పనిచేస్తున్నారు. ఏడాది సమయ ఇస్తున్నా. తర్వాత నేనే కర్ర పట్టుకుని తిరుగుతా. ఎవరి ఇంటి ముందైనా చెత్త ఉంటే వారితో పాటు నేను కూడా చెత్త ఎత్తుతా. స్వచ్ఛత, ఆరోగ్యంలో నెం. 1గా ఉండాలంటే ప్రజల సహకారం చాలా అవసరం. మంగళగిరి ప్రజలకు డయాబెటిస్, హైపర్ టెన్షన్, కొలెస్ట్రాల్ చాలా ఎక్కువగా ఉంది. ఎన్టీఆర్ సంజీవని క్లినిక్ ల ద్వారా ఈ విషయం తెలిసింది. ప్రతిరోజూ వాకింగ్ చేయాలని చెప్పా. పార్క్ లు కావాలని అడిగారు. ఇటీవల ఎస్ఎల్ఎన్ పార్క్ ను ప్రారంభించాం. మంగళగిరిలో 30 పార్క్ లు, చెరువులు అభివృద్ధి చేస్తాం. కల్యాణ మండపాలు నిర్మిస్తాం.

**భారతదేశానికే ఆదర్శంగా మంగళగిరి వంద పడకల ఆసుపత్రి నిర్మాణం**

ఈ రోజు నుంచి వంద పడకల ఆసుపత్రిని ఏడాదిలో పూర్తిచేసే బాధ్యత ఏపీఎంఎస్ఐడీసీ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావుపైన ఉంది. లేనిపక్షంలో పక్కనే ఉన్న పవనన్నకు ఫిర్యాదుచేస్తా. కమిటీ సభ్యులకు కూడా బాధ్యత ఉంది. పోరాడి తెచ్చుకున్నారు. మీ పర్యవేక్షణలో నిర్మాణం జరగాలి. నాణ్యతలో ఎక్కడా రాజీపడకుండా నిర్మిస్తాం. భారతదేశానికే ఆదర్శంగా వంద పడకల ఆసుపత్రిని తీర్చిదిద్దుతాం. మంగళగిరి ప్రజల మూడు దశాబ్దాల కల. ఆ కలను నెరవేర్చే అవకాశం మనకు వచ్చింది. అందరి సహకారంతో నిర్మిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్, ఏపీఎంఎస్ఐడీసీ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, పద్మశాలీ వెల్ఫేర్ అండ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ నందం అబద్ధయ్య, టీటీడీ బోర్డు మెంబర్ తమ్మిశెట్టి జానకీ దేవి, తెనాలి సబ్ కలెక్టర్ వి.సంజనా సింహా, ఎంటీఎంసీ కమిషనర్ అలీం బాషా, హాస్పిటల్ డెవలప్ మెంట్ కమిటీ సభ్యులు డాక్టర్ మాజేటి వంశీకృష్ణ, డాక్టర్ కేవీఎస్ సాయిప్రసాద్, డాక్టర్ మాగంటి ప్రసాద్, డాక్టర్ రాజు నాయుడు, డాక్టర్ శ్రావణ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# కుదటపడిన మార్క్ శంకర్ ఆరోగ్యం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపి ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, ఆయన భార్య అన్నా లెజ్నోవా సోమవారం తిరుమలకు వెళ్లనున్నారు. శ్రీవారిని దర్శించుకోనున్నారు. అగ్నిప్రమాదం నుంచి తన కుమారుడు క్షేమంగా బయటపడిన నేపథ్యంలో శ్రీవేంకటేశ్వర స్వామివారిని దర్శించుకోవాలని నిర్ణయించుకున్నారామె. సోమవారం తెల్లవారు జామున శ్రీవారిని దర్శించుకుంటారు. స్వామివారి సేవలో పాల్గొంటారు. ఆదివారం సాయంత్రం బయలుదేరి తిరుమలకు వెళ్లనున్నారు. పవన్ దంపతులు తిరుమల లో బస చేస్తారు. సోమవారం ఉదయం తిరుమల శ్రీనివాసుని దర్శించుకుంటారు. ఈ సందర్భంగా అన్నా లెజ్నోవా తన కుమారుడు మార్క్ పేరు మీద ఒక రోజు అన్న ప్రసాద వితరణకు అయ్యే ఖర్చు రూ 44 లక్షలను విరాళంగా ఇవ్వనున్నారు. కాగా, . ఆరోగ్యం కుదుటపడిన నేపథ్యంలో ఇక తనయుడితో కలిసి పవన్ కల్యాణ్ స్వదేశానికి గత రాత్ర చేరుకున్నారు. దీనికి సంబంధించిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయింది. కుమారుడిని ఎత్తుకుని కనిపించారు పవన్. ఆయన పక్కనే అన్నా లెజ్నోవా ఉన్నారు. విమానాశ్రయంలో కొందరు పార్టీ నాయకులు వారికి స్వాగతం పలికారు. పవన్ కల్యాణ్ చిన్న కుమారుడు మార్క్ శంకర్ పవనోవిచ్.. సింగపూర్ పాఠశాలలో సంభవించిన అగ్నిప్రమాదంలో గాయపడిన విషయం తెలిసిందే. రివర్ వ్యాలీ రోడ్‌లో మూడంతస్తుల భవనం షోప్‌హౌస్‌లో గల టమాటో కుకింగ్ స్కూల్‌లో మంటలు చెలరేగిన ఘటనలో మార్క్ శంకర్‌తో పాటు 16 మంది చిన్న పిల్లలు గాయపడ్డారు. కుకింగ్ లెసన్స్ బోధించడం, దానికి అనుగుణంగా క్యాంప్ నిర్వహిస్తోన్న సమయంలో ఈ ఘటన చోటు చేసుకుంది. సమాచారం అందిన వెంటనే సింగపూర్ సివిల్ డిఫెన్స్ ఫోర్సెస్ హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్నాయి. యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టాయి. మూడు అగ్నిమాపక శకటాలు మంటలను ఆర్పివేశాయి. ఈ ఘటనలో గాయపడ్డ వారిని సమీప ఆసుపత్రికి తరలించారు. అత్యవసర చికిత్స అందించారు. మార్క్ శంకర్ చేతులు, కాళ్లకు కాలిన గాయాలయ్యాయి. ఊపిరితిత్తుల్లో పొగ వెళ్లడం వల్ల ఐసీయూలో చికిత్స అందించాల్సి వచ్చింది. ఈ సమాచారం తెలిసిన వెంటనే పవన్ కల్యాణ్, మెగాస్టార్ చిరంజీవి, సురేఖ.. హుటాహుటిన సింగపూర్‌కు బయలుదేరి వెళ్లారు. డిశ్చార్జ్ అయ్యేంత వరకూ అక్కడే ఉన్నారు. ఆ తరువాత శంకర్ ఆరోగ్యం గురించి చిరంజీవి ఎప్పటికప్పుడు అప్‌డేట్ ఇచ్చారు. బాబు ఆరోగ్యం బాగుందని, ప్రస్తుతం కోలుకుంటోన్నాడని చిరంజీవి వెల్లడించారు.

# త్వరలోనే కొత్త ఫిల్మ్ పాలసీ

● ఆంధ్రప్రదేశ్‌లో చలన చిత్ర పరిశ్రమ అభివృద్ధి చెందేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు ● వెస్ట్రన్ లవ్ సినిమాకి క్లాప్ కొట్టిన మంత్రి ● సినిమా బృందానికి అభినందనలు ● యువతకు మంచి సందేశాన్నిచ్చే ఈ చిత్రం ఘన విజయం సాధించాలని ఆకాంక్ష ● రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి దుర్గేష్

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు ఆంధ్రప్రదేశ్లో చలనచిత్ర పరిశ్రమ అభివృద్ధి చెందేందుకు అవసరమైన అన్ని ప్రోత్సాహకాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నారని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. ఆదివారం విజయవాడ బెంజ్ సర్కిల్ సమీపంలోని శ్రీ శేష సాయి కళ్యాణ వేదికలో వారాహి ఆర్ట్స్ అండ్ శక్తి క్రియేషన్స్ రూపొందించిన వెస్ట్రన్ లవ్ అనే సినిమా పూజ ముహూర్త మహోత్సవానికి తొలి క్లాప్ కొట్టారు. అనంతరం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ సినిమా షూటింగ్ లకు ఆంధ్రప్రదేశ్ అనువైన ప్రాంతమని పేర్కొన్నారు. ఏపీలో చలనచిత్ర పరిశ్రమ అభివృద్ధి జరగాలన్నారు. రాష్ట్రంలో స్టూడియోలు ఉన్నప్పటికీ వినియోగంలో లేవని తెలిపారు. రాష్ట్రంలో భారీగా షూటింగ్ లు జరుగుతున్నప్పటికీ మౌలిక సదుపాయాల కొరత ఉందన్నారు. హైదరాబాద్ తరహా స్టూడియోలు, రికార్డింగ్ థియేటర్లు, రీ రికార్డింగ్ థియేటర్లు తదితర మౌలిక సదుపాయాలు రాష్ట్రంలో కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. చలనచిత్ర పరిశ్రమ రాష్ట్రం అభివృద్ధి చెందితే స్థానికంగా యువతకు, సిబ్బంది కి ఉపాధి లభిస్తుంది అన్నారు. ఏపీ లో సినిమా పరిశ్రమ అభివృద్ధి చెందడానికి అవసరమైన అంశాలపై చర్చించి నిర్మాతలతో కలిసి కొత్త సినిమా పాలసీని రూపొందిస్తామన్నారు. ఇప్పటికే సంబంధిత పాలసీ కి సంబంధించి రూపకల్పన చేస్తున్నామని త్వరలోనే పాలసీని ప్రకటిస్తామన్నారు. వెస్ట్రన్ లవ్ సినిమా నిర్మాణానికి అవసరమైన సిబ్బందిని బయట ప్రాంతాల నుంచి కాకుండా స్థానికంగా ఉన్న సాంకేతిక నిపుణులు, ఇతర సిబ్బందితో నిర్మించనున్నామని చిత్ర



దర్శకులు ఎం ఆర్ కాకర్ల, నిర్మాతలు రావి సౌజన్య,ఎం ఆర్ కాకర్ల లు తెలిపారని మంత్రి అన్నారు. ఈ సందర్భంగా చిత్ర బృందాన్ని మంత్రి కందుల దుర్గేష్ అభినందించారు. సినిమా కథ విన్నానని, వెస్ట్రన్ లవ్ సినిమా యువతకు మంచి సందేశాన్ని ఇచ్చే చిత్రం అన్నారు. హీరో, హీరోయిన్ గా నటించిన రావి రామ్ చరణ్, మాహిలు చూడడానికి అందంగా ఉన్నారని తెలిపారు.. సినిమా తప్పనిసరిగా విజయం సాధించాలని మంత్రి దుర్గేష్ ఆకాంక్షించారు.

# దుర్గ గుడి అధికారుల తీరుపై ఈవో ఆగ్రహం

● తెలుగు రాష్ట్రాల్లో ప్రాచుర్యం పొందిన దేవాలయం ● సామాన్యునికి అందని దుర్గమ్మ దర్శనం ● దీర్ఘకాలంగా తిష్టవేసిన అధికారులు ● ఈవో మాటను ఖాతరు చేయని వైనం

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : తెలుగు రాష్ట్రాలలోనే అత్యంత ప్రాచుర్యం పొందిన దేవాలయం, నిత్యం వేల సంఖ్యలో వచ్చే భక్తులు, కోట్ల రూపాయల ఆదాయం, మౌలిక సదుపాయాల కోసం కోట్ల రూపాయల ఖర్చు అయినా సామాన్య భక్తుడికి అమ్మ దర్శనం మాత్రం గగనమే. రోజురోజుకీ పెరుగుతున్న భక్తుల రద్దీకి అనుగుణంగా చర్యలు చేపట్టాల్సిన అధికారులు మీన మీసాలు లెక్కిస్తుంటే ఈవోగా బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి దేవాదాయ శాఖ కమిషనర్ కార్యనిర్వహణ అధికారి కే రామచంద్ర మోహన్ స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినప్పటికీ అధికారులు మాత్రం ఆచరణలో పెట్టడం లేదు. వీరి పనితీరుపై ఎప్పటికప్పుడు ఈవో రామచంద్ర మోహన్ హెచ్చరికలు జారీ చేస్తున్నప్పటికీ క్షేత్రస్థాయిలో మాత్రం మార్పు రావడం లేదనడానికి నిదర్శనమే ఇంద్రకీలాద్రిపై ఈవో ప్రత్యక్షంగా చూసిన కొన్ని సంఘటనలు. అధికారుల పని తీరుపై అసహనం..అమ్మవారిని దర్శించుకున్నందుకు భక్తులు వచ్చే రద్దీ సమయాల్లో కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలంటూ ఈవో రామచంద్ర మోహన్ అధికారులకి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా శుక్రవారం ఆదివారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటున్నందున కొంతమంది అధికారులకు ప్రత్యేక విధులను సైతం కేటాయించారు. క్యూలైన్లతో పాటు ప్రధానాలయం వంటి ప్రదేశాలలో సిబ్బందిని అదనంగా నియమించి భక్తులకు త్వరగా అమ్మవారి దర్శనం అయ్యేలా ఆదేశాలు ఇచ్చారు. అలాగే అమ్మవారి దర్శనానికి వచ్చే విఐపి లకు ప్రత్యేక సమయాన్ని కూడా కేటాయించారు. రద్దీ ఎక్కువగా ఉన్న సమయంలో 500 టికెట్లను నిలుపుదల చేయడంతో పాటు అంతరాలయ దర్శనాన్ని నిలుపుదల చేసి భక్తులకు శీఘ్రంగా అమ్మవారి దర్శనం కల్పించేలా స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. అయితే ఆదివారం ఇంద్రకీలాద్రి పైకి వచ్చిన ఈవో రామచంద్ర మోహన్ కు ప్రధాన ఆలయంతో పాటు పరిసర ప్రాంతాలలో కనిపించిన కొన్ని సంఘటనలతో అధికారులపై ఆయన అసహనం వ్యక్తం చేశారు. ముఖ్యంగా ప్రధాన ఆలయం ఎదురుగా భక్తుల రద్దీ ఎక్కువగా ఉండడం వారిని త్వర త్వరగా బయటకు పంపించేలా సరైన సెక్యూరిటీ సిబ్బంది అక్కడ లేకపోవడం పర్యవేక్షించే అధికారులు కూడా లేకపోవడంతో ఆయన అవాక్కయ్యారు. ఇదే సమయంలో ఆయన దర్శనానికి వెళ్తున్న సందర్భంలో భక్తుల రద్దీ కూడా ఎక్కువగా ఉండడం ప్రతి ఉన్నప్పటికీ అంతరాలయ దర్శనం కల్పించడంతో అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అమ్మవారి ప్రధాన ఆలయం ఎదురుగా ఏర్పాటు చేసిన హుండీని గతంలో తీసివేయాలని రెండు మూడుసార్లు ఈఓ చెప్పినప్పటికీ అధికారులు తీసివెయ్యకపోవడం పట్ల ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే ఈవో ఉన్న సందర్భంలో కొంతమంది సిబ్బంది అమ్మవారి దర్శనానికి ఎదురుగా వెళ్లడం కూడా చూసి సిబ్బందిని హెచ్చరించారు. క్యూ లైన్ లలో భక్తులు ఎక్కువ సేపు ఎదురు చూడటం పర్యవేక్షించాల్సిన ఏఈఓ కూడా అందుబాటులో లేకపోవడం ఆయనకు తీవ్ర ఆగ్రహాన్ని తెచ్చిపెట్టింది. ప్రధాన ఆలయ ఏఈఓ వచ్చేంతవరకు ఎదురుచూస్తున్నా ఏఈఓ చంద్రశేఖర్ పై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. భక్తుల రద్దీ సమయాలకు సంబంధించి తాను స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినప్పటికీ ఖాదర్ చేయకపోవడం



ఏంటని ప్రశ్నించారు. సాధారణ భక్తులకు మీరు ఏం చేస్తున్నారని, ప్రతి ఎక్కువై భక్తులు బయట క్యూ లైన్ లలో ఎదురుచూస్తున్న సంగతి మీకు తెలుసా అని ప్రశ్నించారు. జూలై నెలలో భక్తుల రద్దీన్ నియంత్రించేందుకు సరిపడినంత సిబ్బంది లేకపోవడం, ప్రతి సమయంలో అదనపు సిబ్బందిని నియమించినప్పటికీ వారు అందుబాటులోకి లేకపోవడం ఆయనకు మరింత అగ్రహాన్ని తెచ్చిపెట్టింది. ఇప్పటికైనా పని తీరు మార్చుకోకపోతే మందిత అధికారులపై కఠిన చర్యలు తప్పవంటూ హెచ్చరించిన ఆయన తగినంత మంది సెక్యూరిటీ సిబ్బంది లేని కారణంగా, సంబంధిత ఏ ఈ ఓ తో పాటు ప్రధానాలయ ఏఈఓ కు చార్జ్ మెమో ఇవ్వాల్సిందిగా సంబంధిత అధికారులకు ఆదేశించినట్లుగా తెలుస్తోంది. స్వయంగా ఈవో రామచంద్ర మోహన్ ఇంద్రకీలాద్రిపై పర్యటించి తలెత్తుతున్న లోపాలను సరి చేసేందుకు ఆదేశాలుస్తున్నప్పటికీ సంబంధిత సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించడం కమిషనర్ రామచంద్ర మోహన్ ఆగ్రహానికి కారణంగా తెలుస్తోంది.

# తిరుమలలోని అపచారంపై టీటీడీ సీరియస్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : తిరుమలలో జరిగిన అపచారం టీటీడీ సీరియస్ అయింది. ఇద్దరు వ్యక్తులు తెల్లరంగు మెత్తటి గుడ్డతో తయారు చేసిన డిస్పోజబుల్ చెప్పులు ధరించి దర్శనానికి ప్రవేశించిన ఘటనపై తిరుమల తిరుపతి దేవస్థానం చర్యలు చేపట్టింది. తమ విధులను సమర్థవంతంగా నిర్వర్తించడంలో విఫలమైన సిబ్బందిని విధుల్లో నుంచి తొలగించింది. టిటిడి ఈవో కె. శ్యామల రావు ఆదేశాల మేరకు పుట్పాత్ హాల్, డౌన్ స్కానింగ్ పాయింట్ వద్ద విధులు నిర్వహిస్తున్న టీటీడీ సిబ్బంది, సెక్యూరిటీ గార్డులను సస్పెండ్ చేశారు. అలాగే తమ విధుల్లో నిర్లక్ష్యం వహించినందుకు సంబంధిత ఎస్పీఎఫ్ సిబ్బందిని సస్పెండ్ చేయాలని ఎస్పీఎఫ్ డైరెక్టర్ జనరల్ కు ప్రతిపాదన పంపారు. మొత్తం 7 గురి ఉద్యోగులపై చర్యలు ప్రారంభం అయ్యాయి.

# మంత్రుల పేషీలపై నిఘా

## ఓఎస్డీ, పీఎస్, పీఏలపై అవినీతి ఆరోపణలు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : మంత్రుల పేషీలపై ప్రభుత్వం ప్రత్యేక నిఘాను పెట్టింది. కొంత మంది మంత్రులకు తెలియకుండానే వారి పేషీల్లోని సిబ్బంది అవినీతి, అక్రమాలకు పాల్పడటమే కాకుండా పెద్ద ఎత్తున ఇతర శాఖల్లో పరవీలు చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికే కొంత మందిపై ప్రభుత్వ ఇంటిలిజెన్స్ విభాగం విచారణ జరిపి ప్రభుత్వానికి నివేదిక ఇచ్చింది. ఈ మేరకు మంత్రి కొల్లు రవీంద్ర ఓఎస్డీపై వేటు చేసింది. గతంలో తన ప్రైవేట్ అసిస్టెంట్ ను హోంమంత్రి అనిత తొలించారు. మరికొందరు ఓఎస్డీలపైనా తీవ్రమైన అవినీతి ఆరోపణలు ఉన్నాయి. త్వరలోనే వేటుకు సీఎం చంద్రబాబు సిద్తంధం అవుతున్లోనారు. గతంలోనే మంత్రులను సీఎం చంద్రబాబు హెచ్చరించిన విషయం విధితమే.

# వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించిన లోకేష్



మంగళగిరిః మంగళగిరి పట్టణం టిడ్కో కాలనీలో దివీస్ లేబొరేటరీస్ సంస్థ సహకారంతో ఏర్పాటు చేసిన ఆర్వో మినరల్ వాటర్ ప్లాంట్‌ను విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ప్రారంభించారు. ముందుగా టిడ్కో కాలనీకి చేరుకున్న మంత్రి లోకేష్ కు స్థానిక ప్రజానీకం, కూటమి నేతలు ఘనస్వాగతం పలికారు. మహిళలు హారతి ఇచ్చి మంత్రి లోకేష్ కు స్వాగతం పలికారు. అనంతరం రిబ్బన్ కట్ చేసి వెయ్యి లీటర్ల సామర్థ్యం గల ఆర్వో మినరల్ వాటర్ ప్లాంట్‌ను మంత్రి లాంఛనంగా ప్రారంభించారు. ప్లాంట్ మొత్తం కలియ తిరిగి దివీస్ ప్రతినిధులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వాటర్ క్యాన్ ను మంచినీటితో నింపి మహిళలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో దివీస్ సంస్థ సీఎస్ఆర్ హెడ్ జి.నగేష్, కూటమి నేతలు పాల్గొన్నారు.

**మంగళగిరి నియోజకవర్గ వ్యాప్తంగా రూ.3 కోట్ల వ్యయంతో 19 ఆర్వో ప్లాంట్ల ఏర్పాటు**

మంగళగిరి నియోజకవర్గ వ్యాప్తంగా దివీస్ లేబొరేటరీస్ సంస్థ రూ.3 కోట్ల వ్యయంతో వెయ్యి లీటర్ల సామర్థ్యం గల 19 ఆర్వో మినరల్ వాటర్ ప్లాంట్లను ఏర్పాటుచేయడం జరిగింది. మంగళగిరి పానకాల లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం వద్ద 4, మంగళగిరి టిడ్కో కాలనీలో 2, పెనుమాక టిడ్కో గృహసముదాయం వద్ద 2, నిడమర్రు టిడ్కో గృహసముదాయం వద్ద 1, నవులూరు టిడ్కో గృహసముదాయం వద్ద 1, ఇప్పటం గ్రామంలో 1, కాజ వద్ద 2, చిర్రావూరు గ్రామంలో 1, చినకాకానిలో 1, ఆత్మకూరు హౌసింగ్ లేఅవుట్ లో 1, కాటమరాజు కొండూరులో 2, ప్రాతూరు గ్రామంలో 1 మినరల్ వాటర్ ప్లాంట్ ను ఏర్పాటుచేయడం జరిగింది.

# ఏపీలో సీనియర్ ఐఏఎస్‌ల బదిలీలు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీ ప్రభుత్వం ముగ్గురు ఐఏఎస్ అధికారులను బదిలీ చేసింది. రెవెన్యూ, భూ పరిపాలన శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఆర్పీ సిసోడియాను హ్యాండ్లూమ్, టెక్స్‌టైల్ స్పెషల్ చీఫ్ సెక్రటరీగా బదిలీ చేసింది. రెవెన్యూ స్పెషల్ చీఫ్ సెక్రటరీగా జయలక్ష్మికి అదనపు బాధ్యతలు అప్పగించారు. ప్రస్తుతం ఆమె సీసీఎల్ఏ స్పెషల్ చీఫ్ సెక్రటరీగా ఉన్నారు. హెచ్ ఆర్ డి సంస్థ డైరెక్టర్‌గా కాటమనేని భాస్కర్‌కు అదనపు బాధ్యతలు అప్పగించారు. ప్రస్తుతం ఐటీ సెక్రటరీగా కాటమనేని భాస్కర్. ఉన్నారు.

# అన్ని రంగాలపై ట్రంప్ సుంకాల ప్రభావం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ట్రంప్ సుంకాలు వాణిజ్య యుద్ధానికి దారితీస్తాయని.. లేకుంటే ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక విపత్తు లేదా మాంద్యం వస్తుందని తెలుగుదేశం పొలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు తెలిపారు. చాలా మంది ముఖ్యంగా ప్రభుత్వ వర్గాల నుంచి ట్రంప్ సుంకం భారతదేశాన్ని ప్రభావితం చేయదని భావిస్తున్నారని చెప్పారు. భారతదేశం వృద్ధి ప్రారంభమైనప్పుడు ప్రోత్సాహకరంగా లేదా కుంటుపడదని.. దాని రాష్ట్రాల విరాళాలు నిస్సందేహంగా ప్రభావితం కావచ్చని ఎందుకంటే వారి ఆర్థిక వృద్ధి పడిపోతుందని యనమల రామకృష్ణుడు తెలిపారు. అమెరికా టారిఫ్‌ల ప్రభావం మరింత నిరుద్యోగం, అధిక ద్రవ్యోల్బణాన్ని సృష్టించే అవకాశం ఉందని యనమల రామకృష్ణుడు అన్నారు. ఈ రెండూ సాధారణ ప్రజలకు ఆదాయం లేదా తక్కువ ఆదాయం, వారి జీవన పోరాటం మరింత క్లిష్టమైనదని.. వారి జేబుల్లో పొదుపు ఉండదని చెప్పారు. అందువల్ల ప్రభుత్వాలు, ప్రజలపై ఆర్థిక ఒత్తిడి అనివార్యమైనప్పుడు వాటిని పోషించడానికి ప్రభుత్వ వ్యయం పెరుగుతుందని.. ఎందుకంటే తక్కువ వృద్ధి, తక్కువ ఆదాయాలు ప్రజల అంచనాలు పెరుగుతాయని యనమల రామకృష్ణుడు అన్నారు. ప్రభుత్వంపై అప్పుల భారం, వ్యక్తిగత రుణాలు ఈనాటి ఆర్థిక పరిస్థితిని మరింత కుంగదీస్తున్నాయని యనమల రామకృష్ణుడు చెప్పారు. షేర్ మార్కెట్ల ఆకస్మిక పతనం ప్రజల పెట్టుబడులను తినేస్తుందని అన్నారు. ట్రంప్ టారిఫ్ ట్రంపెట్స్ ప్రపంచవ్యాప్తంగా ప్రభావం చూపిస్తోందని చెప్పారు. దీని ప్రభావం భారత రాష్ట్రాల (ఏపీతో సహా) ఆర్థికాభివృద్ధి ప్రమాదం ఎంతో దూరంలో ఉండకపోవచ్చని అన్నారు. ప్రభుత్వాలు సరైన మార్గంలో పరిస్థితిని పరిష్కరించడానికి తమ ప్రయత్నాన్ని వర్తింపజేస్తే, ఇది స్వచ్ఛ్ భారత్ మొదలైన దర్శనాల మొత్తం అమలుకు సహాయపడుతుందని.. లేకుంటే గందరగోళాన్ని పెంచుతుందని యనమల రామకృష్ణుడు వెల్లడించారు.

# వైసీపీలో పలు పదవుల భర్తీ

## పీఏసీ కో ఆర్డినేటర్‌గా సజ్జల రామకృష్ణారెడ్డి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : వైసీపీలో పలు పదవులు భర్తీ అయ్యాయి. పలు నియామకాలను ఆ పార్టీ అధినేత జగన్ చేపట్టారు. పొలిటికల్ అడ్వైజరీ కమిటీని పునర్ వ్యవస్థీకరించారు. పీఏసీ మెంబర్లను ప్రకటించింది వైసీష్ ఆటు సమన్వయకర్తలుగా పలువురిని నియమిస్తూ నిర్ణయం తీసుకున్నారు జగన్ పార్టీ అధ్యక్షుడు జగన్ ఆదేశాల మేరకు పార్టీ పొలిటికల్ అడ్వైజరీ కమిటీని పూర్తి స్థాయిలో పునర్ వ్యవస్థీకరించడం జరిగిందని, పలువురు నాయకులను పీఏసీ మెంబర్లుగా నియమించడమైనదని పత్రికా ప్రకటనలో తెలిపింది వైసీపీ కేంద్ర కార్యాలయం. అమలాపురం పార్లమెంటు నియోజకవర్గ సమన్వయకర్తగా పినిపే విశ్వరూప్, అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్తగా దీనిపే శ్రీకాంత్ నియమితులయ్యారు. కోనసీమ జిల్లా పార్టీ అధ్యక్షుడిగా చిర్ల జగ్గిరెడ్డి. పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా షేక్ అస్టిష్, క్రమశిక్షణా కమిటీ సభ్యుడిగా తోవుదుర్తి ప్రకాశ్ రెడ్డి నియమితులయ్యారు. వైసీపీలో పొలిటికల్ అడ్వైజరీ కమిటీని పూర్తి స్థాయిలో పునర్ వ్యవస్థీకరించారు. 33 మంది నేతలను పీఏసీ మెంబర్లుగా పార్టీ నియమించింది. పీఏసీ కో ఆర్డినేటర్ గా సజ్జల రామకృష్ణారెడ్డి నియమితులయ్యారు.




## భూమన..నోటి దురద తగ్గించుకో

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ల సూర్య బ్యూరో : తిరుమల తిరుపతి దేవస్థానం మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి ఇప్పటికైనా నోటి దురుసుతనం తగ్గించుకోవాలని.. లేకుంటే తాట తీస్తామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తీవ్రంగా హెచ్చరించారు. ఈ మేరకు ఆదివారం మినిస్టర్ క్యాంపు కార్యాలయం నుంచి ప్రకటన విడుదల చేశారు. తిరుమల దేవస్థానం మాజీ చైర్మన్ భూమన చౌకబారు రాజకీయాలు చేస్తూ తిరుమల పవిత్రతను దెబ్బతీస్తున్నారని, ఇకనైనా పద్ధతి మార్చుకోవాలి అంటూ మంత్రి సుభాష్ హెచ్చరించారు. సహజంగా మరణించిన గోవుల మృతి పై చిల్లర రాజకీయాలు చేసి తితిదే పవిత్రతను అపహస్యం చేయొద్దని హెచ్చరించారు. తిరుమల తిరుపతి దేవస్థానం పవిత్రతను కాపాడేందుకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. తితిదే చైర్మన్ గా నువ్వు చేసిన అక్రమాలు, భక్తులకు, ప్రజలకు తెలుసని ఇప్పటికైనా నోరు అదుపులో పెట్టుకోవాలని, లేకుంటే తగిన వైద్యం చేయాల్సి వస్తుంది అని అన్నారు. భూమన చైర్మన్ గా పని చేసిన కాలంలో ప్లాస్మా టీవీల కుంభకోణం, తాళిబొట్ల కుంభకోణం, శ్రీవారి డాలర్ల మాయం, కరోనా సమయంలో శ్రీవారి లడ్డూలు దారి మళ్లించడం, కల్తీ నెయ్యితో శ్రీవారి ప్రసాదం పవిత్రత మంట కలిపావ్ అంటూ దుయ్యబట్టారు. నీ పనికిమాలిన రాజకీయాల కోసం దేవుడిని కూడా వాడుకుంటున్నావ్.. వీటన్నిటికీ సమాధానం చెప్పే రోజు వస్తుంది సిద్ధంగా ఉండు అంటూ హెచ్చరించారు. కుట్రపూరితంగా వ్యవహరిస్తూ తితిదే పై విష ప్రచారం చేస్తున్నావ్ ఇదంతా వెనుక ఉండి ఎవరు చేయిస్తున్నారో ప్రజలకు తెలుసు అన్నారు. రాజకీయ లబ్ది పొందేందుకు కుళ్ళి రాజకీయాలు చేయొద్దని, శ్రీవారు చూస్తూ ఊరుకోరని, గుర్తుపెట్టుకో కాలం ప్రతి ఒక్కరికి తగిన గుణపాఠం చెబుతుంది అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరుమలలో ఏడుకొండలు కాదు, ఐదు కొండలు అంటూ తప్పుడు ప్రచారం చేశావ్.. ఎక్కడో చనిపోయిన గోవులను తిరుమల గోవులుగా చిత్రీకరిస్తూ ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారు.. ఇది సరికాదు అని మంత్రి సుభాష్ మండిపడ్డారు. తిరుమల గోశాలలో ఉన్న గోవులను 266 మంది సిబ్బంది జియో ట్యాగ్ ద్వారా పర్యవేక్షిస్తూ సంఘక్షిస్తున్నారన్నారు.

# మహానాడు కాలనీ రిటైనింగ్ వాల్ పనులకు 300 కోట్లు



**● జూన్ నుంచి భూగర్భ డ్రైనేజి, గ్యాస్, విద్యుత్ ప్రాజెక్టు పనులు ప్రారంభిస్తాం ● రాష్ట్రమంతటా విన్పించేలా మంగళగిరి అభివృద్ధికి ప్రణాళికలు ● మన ఇల్లు మన లోకేష్ కార్యక్రమంలో మంత్రి నారా లోకేష్**

**● లోకేష్ చూపిన చొరవ రాష్ట్రంలో పేదలందరికీ ఉపయోగపడుతోంది: అనగాని**

మంగళగిరి: మహనాడు ప్రాంతంలో వరద ముంపు నివారణకు 300 కోట్లతో రిటైనింగ్ వాల్ మంజూరైందని, పనులకు త్వరలో శంకుస్థాపన చేస్తామని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మంగళగిరి రూరల్ యర్రబాలెం డాన్ బాస్కో స్కూలు ఆవరణలో మన ఇల్లు మన లోకేష్ 5వరోజు మహనాడు కాలనీ వాసులకు పట్టాల పంపిణీ కార్యక్రమంలో మంత్రి లోకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... మంగళగిరి ప్రజల దశాబ్దాల కల వంద పడకల ఆసుపత్రికి చేసి శంకుస్థాపన చేసి ఇక్కడకు వచ్చా. కేబినెట్ మీటింగ్ లో నేను ప్రతిపాదించినవుడు రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో వందపడకల ఆసుపత్రులు నిర్మించాలని చంద్రబాబుగారు చెప్పారు. ఈరోజు మంగళగిరిలో చేసి ప్రతిపని...రేపు రాష్ట్రమంతటా అమలవుతోంది. భూగర్భ డ్రైనేజి, గ్యాస్, విద్యుత్ కోసం ప్రత్యేక ప్రాజెక్టు మంజూరైంది. జూన్ మాసం నుంచి ఈ ప్రాజెక్టు పనులు ప్రారంభిస్తాం.

**రెండువారాల్లో పట్టాలకు రిజిస్ట్రేషన్ :** 2019లో మంగళగిరిలో పోటీచేయాలని నిర్ణయించి, 21రోజుల ముందు ఇక్కడకు వచ్చా. అవగాహన చేసుకునేలోవు ఎన్నికలు పూర్తయ్యాయి, 5300 ఓట్ల తేడాతో ఓడిపోయా, ఓటమి నాలో కసి పెంచింది. మంగళగిరి ప్రజల మనసు గెలవాలని నిర్ణయించుకున్నా. అయిదేళ్లపాటు అహర్నిశలు కష్టపడి సేవలందించా. ఎన్టీఆర్ సంజీవని, ఉచిత మంచినీటి ట్యాంకర్లు, కుట్టుశిక్షణ, మిషన్ల పంపిణీ, మంగళగిరి ప్రీమియర్ లీగ్, పెండ్లికి బట్టలు, కోవిడ్ వస్తే ఆక్సిజన్ సిలెండర్లు, అమెరికా డాక్టర్ల కన్సల్టేషన్ తదితర 26 సంక్షేమ కార్యక్రమాలు సొంత నిధులతో అమలుచేశా. మంగళగిరిలో రచ్చబండ నిర్వహించినవుడు నివసిస్తున్న ప్రాంతంలో ఇళ్లపట్టాలు ఇవ్వాలని కోరారు. ఏడాది పూర్తయ్యే లోవు 3వేల కుటుంబాలకు కూటమి ప్రభుత్వం పట్టాలు అందజేస్తోంది. కార్యక్రమం ప్రారంభించేటవుడు కూటమి నాయకులు మీవద్దకు వచ్చి కొలతలు తీసుకున్నారు. ఎవరి వద్దా కప్పు కాఫీ తాగలేదు. రాష్ట్రమంతా ఇలా చేయవచ్చా అని ఆలోచించేలా చేశాం. వెయ్యికోట్ల ఆస్తి ఇచ్చాం, రెండువారాల్లో పట్టాలకు రిజిస్ట్రేషన్ చేస్తాం, రెండేళ్లలో అమ్ముకునే హక్కు కల్పిస్తాం. పిల్లలు ఆడుకునేందుకు పార్కులు, చెరువులు అభివృద్ధి చేస్తున్నాం. లక్ష్మీనరసింహ స్వామి ఆలయ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ రూపొందించాం. ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చేందుకు పద్ధతి ప్రకారం ముందుకు వెళ్తున్నాం.

**మీరు ఇచ్చిన మెజారిటీ వల్లే అభివృద్ధి పనులు :** 2019లో నేను ఓడిపోయినవుడు ప్రతిపక్షనేతలు చంద్రబాబుగారిని అవమానించారు, ఈరోజు మంగళగిరి ప్రజలు ఇచ్చిన మెజారిటీతో అక్కడ నుంచి సౌండ్ లేదు. మీరు నా పరువు కాపాడారు, మంగళగిరి ప్రజలు నాకు ఎంత మెజారిటీ ఇస్తే అంత బలమని ఆనాడు చెప్పా. ఈరోజు పోరాడి పనులు చేయించడానికి మీరు ఇచ్చిన మెజారిటీనే కారణం. మంగళగిర ప్రజలకు సేవ చేయడం బాధ్యతగా స్వీకరించా, మంగళగిరిని నెం.1గా చేయడానికి అహర్నిశలు కష్టపడతున్నా. స్వచ్చత కార్యక్రమంలో వెయ్యిటన్నులు వచ్చింది. ఇటువంటి కార్యక్రమాలకు ప్రజల సహకారం కావాలి.

**మంగళగిరి అభివృద్ధికి ప్రణాళికలు :** త్వరలో రాజధాని పనులు మొదలవుతున్నాయి. మంగళగిరి నియోజకవర్గానికి ఉజ్వల భవిష్యత్తు ఉంది. మంగళగిరి అభివృద్ధికి ప్రణాళికలు రూపొందిస్తున్నాం. నియోజకవర్గ పరిధిలో పరిశ్రమలు తెచ్చి ఉద్యోగాలు కల్పిస్తా. రాష్ట్రంలో ఎక్కడికి వెళ్లినా మంగళగిరి పేరు వినపడాలి. ఇందుకోసం శాయశక్తులా కష్టపడతా. కష్టకాలంలో పార్టీకి అండగా నిలబడిన వ్యక్తి మంత్రి అనగాని ప్రసాద్. మా అమ్మని అసెంబ్లీలో అవమానించినవుడు, రాజధాని బిల్లు ప్రవేశపెట్టినవుడు అనగాని అండగా నిలిచారు. ఆయన సహకారం, ప్రోత్సాహం వల్లే ఇంతత్వరగా పట్టాలు పంపిణీ చేయగలిగా. ఇందుకోసం ఇచ్చిన జిఓ కేవలం మంగళగిరి ప్రజలకేగాక ఎపి ప్రజలకు ఉపయోగపడింది.

**ఆయనచూపిన చొరవ మరువలేం. :** జిఓ నెం.30రావడానికి కారణం లోకేష్. డిసెంబర్ 24న రెగ్యులరైజేషన్ ప్రతిపాదన తెచ్చారు. ఎటువంటి ఫీజులు లేకుండా పేదలకు పట్టాలు ఇవ్వాలని అన్నారు. మంగళగిరికే గాక రాష్ట్రానికి మార్గదర్శకులయ్యారు. జిఓ కోసం ఆయన వెంటపడ్డారు, ఇది ఆయన చిత్తశుద్ధికి నిదర్శనం. ప్రతి పేదవాడి కల సొంతిల్లు. నిబంధనలు సవరించి రెండు సంవత్సరాలకే విక్రయ హక్కు ఇచ్చేలా సవరణ కోరారు.

# పర్యాటక కేంద్రంలో తెలుగు తమ్ముళ్ల కుమ్ములాట



**● జిల్లా ఇంఛార్జి మంత్రి ఎదుట తెలుగు తమ్ముళ్ల బాహాబాహీ,, ● పర్యటన మధ్యలోనే వెళ్లిపోయిన మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి**

**● తంబళ్లపల్లిలో తారాస్థాయికి చేరిన వర్గపోరు**

అన్నమయ్య జిల్లా బ్యూరో,మేజర్ న్యూస్ : ఎక్కడైనా ప్రత్యర్థి పార్టీ నాయకత్వం నాయకులు,కార్యకర్తలు గొడవ పడడం సర్వసాధారణం.అయితే తంబళ్లపల్లి నియోజకవర్గంలో పరిస్థితి ఇందుకు భిన్నంగా ఉంది.అక్కడ తెలుగుదేశం పార్టీలోనే మాజీ ఎమ్మెల్యే జి.శంకర్ వర్గం,జయచంద్రా రెడ్డి వర్గం తరచూ గొడవలు పడడం పార్టీకి తలనొప్పిగా మారింది.అన్నమయ్య జిల్లా ఇంఛార్జి మినిస్టర్ బీసీ జనార్దన్ రెడ్డి ఆదివారం తంబళ్లపల్లి నియోజకవర్గంలో పర్యటించారు.ప్రముఖ పర్యాటక కేంద్రమైన హార్సిలీహిల్స్ నందు పార్టీ కార్యకర్తలు,నాయకులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశానికి జోన్ ఫోర్ సిడి యాప్ ఇంచార్జ్ దీపక్ రెడ్డి,అన్నమయ్య జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చమర్తి జగన్మోహన్ రాజు విచ్చేశారు.ఈ సమావేశానికి పెద్ద ఎత్తున తెదేపా నాయకులు,కార్యకర్తలు చేరుకున్నారు.కార్యకర్తలతో మండలాల వారీగా మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సమావేశం నిర్వహిస్తుండగానే బయట మాజీ ఎమ్మెల్యే జి.శంకర్ వర్గీయులు జయచంద్రారెడ్డి వర్గీయులు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ బాహాబాహీకి దిగడంతో ఉద్రిక్తత చోటుచేసుకుంది.ఒకరినొకరు కొట్టుకునే పరిస్థితి ఏర్పడింది.అనంతరం పూర్తిస్థాయి సమావేశం నిర్వహించకుండానే జిల్లా ఇన్చార్జి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి,సీడ్ యాప్ చైర్మన్ దీపక్ రెడ్డి,జిల్లా అధ్యక్షుడు జగన్మోహన్ రాజులు వెనుదిరిగిపోయారు.మంత్రి సమావేశం నుంచి అర్ధంతరంగా వెళ్లిపోవడంతో కోపోద్రికులైన తెదేపా శ్రేణులు ఓవైపు శంకర్ వర్గం,మరోవైపు జయచంద్రారెడ్డి వర్గం దాడులకు తెగబడడంతో ఒక్కసారిగా ఉద్రిక్త వాతావరణం నెలకొంది.హుటాహుటిన పోలీసులు రంగ ప్రవేశం చేసి ఇరు వర్గాలను చెదరగొట్టడంతో పరిస్థితి సద్దుమణిగింది.త్వరలోనే మండలాల వారీగా ప్రతి కార్యకర్తకు సమాచారం ఇచ్చి సమావేశం ఏర్పాటు చేస్తామని జిల్లా ఇన్చార్జి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి తెలిపారు.అయితే ఇన్చార్జి మంత్రి ఎదుటే తెలుగు తమ్ముళ్లు తన్నులాడుకోవడం నియోజకవర్గంలో పార్టీ ప్రతిష్ట మంట కలిసే పరిస్థితి ఏర్పడిందని సీనియర్ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు.

**మీడియాపై దురుసు ప్రవర్తన**

జిల్లా ఇన్చార్జి మంత్రి పర్యటన నిమిత్తం కాలేజీకి వెళ్లిన మీడియా వారిపై జయచంద్రారెడ్డికి వర్గానికి చెందిన ప్రతాప్ రెడ్డి దురుసుగా ప్రవర్తించారు.బి.కొత్తకోట పట్టణంలో ఇరువర్గాలను చిత్రీకరిస్తున్న మీడియా వారిపై దురుసుగా ప్రవర్తించడంపై పలువురు పాత్రికేయులు ఆగ్రహం వ్యక్తం చేశారు.మీడియా వారిపై అసభ్యకరమైన పదజాలంతో దూషించి ప్రతాపరెడ్డి మరియు జయచంద్రారెడ్డి వర్గీయులు దాడికి తెగబడడం ప్రజాస్వామ్యానికి మాయని మచ్చ.

కోవర్ట్ టిడిపి ఇంచార్జ్ మాకొద్దు – పెద్ద ఎత్తున నినాదాలు తెలుగు తమ్ముళ్లు

తంబళ్లపల్లె నియోకవర్గంలో ఇంచార్జి మంత్రి ఆద్వర్యంలో జరిగిన కార్యకర్తల సమావేశం పెద్దిరెడ్డి బినామీ కోవర్ట్ జయచంద్ర రెడ్డి ఇంచార్జిగా మాకు వద్దేవద్దని,అతని వల్ల టీడీపీ కార్యకర్తలలో పార్టీకి తీరని నష్టం జరుగుతోందని ఇన్చార్జి మంత్రికి విన్నవించుకునేందుక తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు భారీగా తరలివచ్చారు.పెద్దిరెడ్డి బినామీ షాడో అయిన జయచంద్ర రెడ్డిని తొలగించండి,తంబళ్లపల్లె నియోజకవర్గంలో టీడీపీనీ,కార్యకర్తలను కాపాడండంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు.ఈ పరిస్థితులు గమనించిన జిల్లా ఇన్చార్జి మంత్రి మదనపల్లి పర్యటనను సైతం వాయిదా వేసుకున్నారు.ఇప్పటికైనా టిడిపి అధిష్టానం,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,మంత్రి నారా లోకేష్ బాబులు తంబళ్లపల్లి నియోజకవర్గంపై దృష్టి సారించకపోతే పార్టీ మనుగడ కోల్పోయే ప్రమాదం ఉందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# అనకాపల్లి జిల్లా కైలాస పట్నం బాణాసంచా కేంద్రంలో భారీ పేలుడు



**● 8 మంది మృతి, పలువురి పరిస్థితి విషయం ● మృతుల సంఖ్య పెరిగే అవకాశం**

**● ఘటనా స్థలానికి హోం మంత్రి అనిత ● క్షత గాత్రులకు పరామర్శ ● మృతుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా 15 లక్షలు**

**● ఘటనపై పూర్తి స్థాయి విచారణకు ముఖ్యమంత్రి, విద్యా శాఖ మంత్రి ఆదేశాలు**

నర్సీపట్నం, ఏప్రిల్ 13, మేజర్ న్యూస్: అనకాపల్లి జిల్లా కోటవురట్ల మండలం కైలాసపట్నం శివారులోని విజయలక్ష్మి ఫైర్ వర్క్స్ మందు గుండు తయారీ కేంద్రంలో ఆదివారం భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 8 మంది మృతి చెందగా, మరికొందరికి గాయాలయ్యాయి. గాయపడిన వారిని స్థానికులు ఆసుపత్రులకు తరలించారు. అధికారులు నాయకులు పోలీసులు, స్థానికులు అందజేసిన వివరాలిలా ఉన్నాయి. కోటవురట్ల మండలం కైలాసపట్నం శివార్లలో విజయలక్ష్మి ఫైర్ వర్క్స్ పేరిట ఓ పరిశ్రమ నడుస్తోంది. ఆ మందు గుండు తయారీ కేంద్రంలో పేలుడు సంభవించి మొత్తం తయారీ కేంద్రం అగ్నికి ఆహుతైంది. ఈ పేలుళ్ల ధాటికి భూమి సైతం కంపించిపోయింది. సమీపంలోని పొలాల్లో ఉన్నవారు కూడా గ్రామంలో ఏదో అయిందనకుంటూ పరుగులు తీశారు. ఈ మందు గుండు తయారీ కేంద్రంలో సుమారు 15మంది పని చేస్తున్నట్టు తెలిసింది ఎనిమిది మంది మృతి చెందగా. ఈ సంఘటనలో మరికొందరు తీవ్ర గాయాలపాలవ్వగా వారిలో నలుగురి పరిస్థితి విషమంగా ఉందని తెలిసింది. ఆదివారం మధ్యాహ్నానికి కూడా పేలుళ్లు కొనసాగుతుండడంతో ఆ ప్రాంతానికి వెళ్లేందుకే ఎవరూ సాహించడం లేదు.

మరికొంతమందిని అంబులెన్స్ లో సమీప ఆస్పత్రులకు తరలించారు. అయితే సకాలంలో ఫైరింజిన్ కూడా చేరుకోలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.. క్షతగాత్రుల సంబంధీకుల రోదనలతో ఆ ప్రాంతం మిన్నంటింది. తయారీ కేంద్రంలో ఆదివారం పేలుడు సంభవించింది. ఈ ప్రమాదంలో మరణించిన వారి సంఖ్య ఎనిమిదికి చేరింది. 1. సంగం రాజు...(40) కైలాస పట్నం, 2. దాడి.రామలక్ష్మి(40)... రాజంపేట 3. పురం. పాప.(40).. కైలాసపట్నం
4. గుంపెర వేణుబాబు..(35) 5. సేనాపతి బాబురావు (65) 6. అప్పికొండ పల్లయ్య(60) 7. దేవర నిర్మల (35) 8. మహేష్.... భీమిలి ప్రేలుడు ఘటనలో పలువురు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు వెంటనే స్పందించి అగ్నిమాపక



సిబ్బందితోపాటు పోలీసులకు సమాచారం అందించారు. అగ్నిమాపక సిబ్బంది ఘటన స్థలానికి చేరుకుని మంటలార్పుతోన్నారు. పోలీసులు క్షతగాత్రులను స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. ఈ ప్రమాద ఘటన స్థలాన్ని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, హోంమంత్రి అనిత, ఎంపీ సీఎం రమేష్, ఎస్పీ సందర్శించారు. క్షతగాత్రుల కుటుంబాలతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. అలాగే సహాయక చర్యలను ఆయన దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. ఆ క్రమంలో పీహెచ్సీలో చికిత్స పొందుతోన్న క్షతగాత్రులను మెరుగైన వైద్య చికిత్స కోసం విశాఖపట్నం కేజీహెచ్ ఆసుపత్రికి తరలించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. మరోవైపు ఈ ఘటనపై సీఎం చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. హోం మంత్రి అనితతోపాటు జిల్లా కలెక్టర్, ఎస్పీతో ఆయన ఫోన్లో మాట్లాడి ఈ ఘటనపై ఆరా తీశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య చికిత్స అందించాలని వారిని ఆదేశించారు. ఈ ఘటనలో ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారని సీఎం చంద్రబాబుకు హోం మంత్రి అనిత వివరించారు. వారిలో ఇద్దరి పరిస్థితి ఆందోళనకరంగా ఉందని చెప్పారు. ఇంకోవైపు.. విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ స్పందించారు. ఈ ఘటన జరగడం దురదృష్టకరమన్నారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

మృతుల కుటుంబాలకు 15 లక్షల వరకు ఎక్స్రేషియా ప్రభుత్వం ప్రకటించినట్లు తెలిపారు. మృతుల కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఈ ఘటనపై సమాచారం అందడంతో హోం మంత్రి అనిత హుటాహుటన ఘటన స్థలానికి చేరుకున్నారు. క్షతగాత్రులకు సహాయక చర్యలను పర్యవేక్షించారు. అలాగే అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ సైతం ఈ దుర్ఘటనపై స్పందించారు. ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

# కోడి కత్తి శ్రీనుకు ఏబీ మద్దతు

## కుటుంబ సభ్యులను ఏబీ వెంకటేశ్వరరావు పరామర్శ



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : కోడి కత్తి శ్రీను చేసిన పొరపాటుతో మూడు రేట్లకు మించిన శిక్ష అతడు అనుభవించాడని రిటైర్డ్ డీజీపీ ఏబీ వెంకటేశ్వరరావు వెల్లడించారు. ఈ కేసులో బెయిల్పై అతడు ఉపాధి కోసం ఏ పనికి వెళ్లలేని పరిస్థితి నెలకొందని ఆయన పేర్కొన్నారు. దీంతో ఆ కుర్రాడి భవిష్యత్తు నాశనం అయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అయినా జాలి లేకుండా ఈ కేసులో ఇంకా కేసులు వేస్తున్నారంటూ వైఎస్ జగన్పై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలోని ముమ్మిడివరంలో కోడి కత్తి శ్రీనుతోపాటు అతడి కుటుంబ సభ్యులను ఏబీ వెంకటేశ్వరరావు పరామర్శించారు. ఈ సందర్భంగా కోడి కత్తి శ్రీనును ఆయన పలు విషయాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏబీ వెంకటేశ్వరరావు విలేకర్లతో మాట్లాడుతూ.. వైఎస్ జగన్ బాధితులకు న్యాయం చేయడానికి తన పోరాటం మొదలైందన్నారు. అందులోభాగంగా తొలి ప్రయత్నంగా కోడి కత్తి శ్రీనుకు న్యాయం చేయడానికి తన వంతు కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు. ఈ కోడి కత్తి కేసులో ఎన్నో అబద్ధాలు రాశారని ఆయన మండిపడ్డారు. ఛార్జ్ షీట్ వేసి ఆరేళ్ళు అయిందని గుర్తు చేశారు.

ఇంకా ఈ కేసు విచారణ పూర్తి కాలేదన్నారు. విచారణలో భాగంగా కేసులపై కేసులు వేసి ఈ కేసు ముందుకు సాగకుండా అడ్డుకొంటున్నాడంటూ వైఎస్ జగన్పై ఏబీ వెంకటేశ్వరరావు నిప్పులు చెరిగారు. ఈ కేసును విజయవాడ నుంచి విశాఖపట్నానికి బదిలీ చేశారన్నారు. ఇప్పటికీ స్టే కారణంగా ఈ కేసులో వాదనలు లేవని పేర్కొన్నారు. స్టే వలన ఇప్పటికీ కోడి కత్తి అసలు కేసు విచారణ మొదలవలేదన్నారు. ఈ కేసులో నేరం రుజువు కావాలి.. లేకుంటే ఈ కేసు కొట్టేయాలని ఆయన అభిప్రాయపడ్డారు.

2019 అసెంబ్లీ ఎన్నికలకు కొద్ది నెలల ముందు వైసీపీ అధినేత వైఎస్ జగన్ పాదయాత్ర చేపట్టారు. అయితే అక్రమాస్తుల కేసులో విచారణ కోసం ఆయన హైదరాబాద్లోని కోర్టుకు హాజరు కావాల్సి ఉంది. అందుకోసం హైదరాబాద్ వెళ్లేందుకు ఆయన విశాఖపట్నం ఎయిర్ పోర్టుకు చేరుకున్నారు. అదే సమయంలో ఎయిర్పోర్ట్లోని క్యాంటిన్లో పని చేస్తున్న శ్రీను.. విమానం కోసం ఎదురు చూస్తున్న వైఎస్ జగన్తో సెల్ఫీ దిగాలని కోరాడు. అందుకు వైఎస్ జగన్ ఓకే అనడంతో.. సెల్ఫీ దిగే క్రమంలో కోడికత్తితో వైఎస్ జగన్కు చిన్న గాయం చేశాడు. దీంతో తనపై హత్యాయత్నం జరిగిందంటూ వైఎస్ జగన్ నానా యాగీ చేశాడు.

అంతేకాకుండా.. అక్కడే ఉన్న పోలీసులు.. వైఎస్ జగన్కు ప్రాథమిక చికిత్స కోసం విశాఖపట్నంలోని ఆసుపత్రికి తరలించేందుకు ప్రయత్నించారు. అయితే వారి ప్రయత్నాలను వైఎస్ జగన్ అడ్డుకొన్నారు. తనకు ఏపీ ప్రభుత్వంపై నమ్మకం లేదంటూ.. విమానంలో హైదరాబాద్ వచ్చి.. అక్కడ ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్నారు.

ఈ ఘటన తెలుగు రాష్ట్రాల్లో సంచలనంగా మారింది. ఇక వైఎస్ వివేకానందరెడ్డి హత్య సమయంలో సైతం తనపైనే కాదు.. తన చిన్నాన్నపైన సైతం నాటి చంద్రబాబు ప్రభుత్వం కక్ష పూరితంగా వ్యవహరించి అంతమోదించాలని ప్రయత్నిస్తుందంటూ తీవ్ర ఆరోపణలు గుప్పించారు.

అలాగే కోడి కత్తి దాడి కేసు విచారణ ఎన్ఐఏ చేపట్టంది. విచారణలో భాగంగా కోడికత్తి శ్రీనును జైలుకు తరలించారు. అతడికి బెయిల్ సైతం రాలేదు.మరోవైపు వైఎస్ జగన్.. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి.. ఈ కేసు విచారణకు హాజరు కాలేదు. దీంతో కొన్ని ఏళ్ల పాటు కోడికత్తి శ్రీను జైల్లో మగ్గిపోయారు.

ఇంకోవైపు.. తాము వృద్ధులమయ్యామని తమకు అసరాగా ఉండేందుకు జైల్లో ఉన్న తమ కుమారుడు కోడికత్తి శ్రీనును బెయిల్పై విడిపించాలంటూ అతడి తల్లిదండ్రులు స్వయంగా తాడేపల్లిలోని సీఎం క్యాంప్ కార్యాలయానికి వెళ్లారు. కానీ వారికి నాటి సీఎం వైఎస్ జగన్ అపాయింట్మెంట్ ఇవ్వక పోవడం గమనార్హం. ఇక ఈ కేసులో కోడి కత్తి శ్రీను తరఫున వారి లాయర్ సలీం పోరాడి.. అతడిని బెయిల్పై విడుదల చేసిన సంగతి తెలిసిందే.

## అశ్వవాహనంపై శ్రీ కోదండరామస్వామి



ఒంటిమిట్ట, మేజర్ న్యూస్ : ఒంటిమిట్ట శ్రీ కోదండ రామస్వామి బ్రహ్మోత్సవాల్లో ఆదివారం రాత్రి 7 గంటలకు అశ్వవాహనంపై స్వామివారు దర్శన మిచ్చారు. వాహనసేవ ముందు భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూర హారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు.

స్వామి అశ్వవాహనం అధిష్టించి భక్తులకు కల్కి స్వరూపాన్ని ప్రకటిస్తున్నారు. తన నామ సంకీర్తనతో కలిదోషాలకు దూరంగా ఉండమని ప్రబోధిస్తున్నారు.

వాహన సేవలో డిప్యూటీ ఈవో శ్రీ నటేష్ బాబు, సూపరింటెండెంట్ శ్రీ హనుమంతయ్య, టెంపుల్ ఇన్స్పెక్టర్ శ్రీ నవీన్, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



### బాణసంచా కేంద్రం ప్రమాదంలో 8మంది మృతిపై

## సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి

**ఘటనపై జిల్లా కలెక్టర్, ఎస్పీ, హోంమంత్రి అనితతో ఫోన్‌లో మాట్లాడిన సీఎం**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : అనకాపల్లి జిల్లా, కోటవురట్లలో బాణసంచా తయారీ కేంద్రంలో అగ్నిప్రమాదం చోటుచేసుకుని ఆరుగురు కార్మికులు మృతి చెందడంపై సీఎం చంద్రబాబు నాయుడు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఘటనపై జిల్లా కలెక్టర్, ఎస్పీ, హోంమంత్రి అనితతో సీఎం ఫోన్లో మాట్లాడారు. ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. అగ్నిప్రమాద సమయంలో కర్మాగారంలో ఎంతమంది కార్మికులు ఉన్నారని, వారి పరిస్థితి ప్రస్తుతం ఎలా ఉందని సీఎం ఆరా తీశారు. బాధిత కుటుంబాలను ఆదుకుంటామని, ధైర్యంగా ఉండాలని అన్నారు. ఘటనపై విచారణ చేసి తనకు నివేదించాలని ఆదేశించారు. గాయపడిన వారిలో ఇద్దరి పరిస్థితి ఆందోళనకరంగా ఉందని అధికారులు సీఎంకు వివరించారు. అత్యవసరమైన అన్ని రకాల వైద్య సేవలు బాధితులకు అందేలా చూడాలని, బాధితుల ఆరోగ్య పరస్థితిని తనకు ఎప్పటికప్పుడు నివేదించాలని సీఎం చంద్రబాబు సూచించారు.

## ఆన్‌లైన్ ఎగ్జామ్‌లో మరో కుట్ర కోణం

**న్యాయం చేయమని ఎగ్జామ్ సెంటర్ ముందు విద్యార్థులు ఆందోళన**



(సూర్య ప్రధాన ప్రతినిధి, విశాఖపట్నం) : విశాఖపట్నం పెందుర్తి చినముసిడివాడ జియాన్ ఎగ్జామ్స్ సెంటర్లో మాస్ కాపీ జరిగిందని విద్యార్థులు ఆందోళన బీహెచ్ఈఎల్ సూపర్వైజర్ పోస్టుకు ఎగ్జామ్స్ సెంటర్లో ఆన్లైన్ పరీక్షలు కి హాజరైన విద్యార్థులు అయితే కొంతమంది విద్యార్థులు హాల్ టికెట్ వెనుక భాగాన ఆన్సర్లు ప్రింట్ చేసి నిర్వాహకులు ఇవ్వడంతో దీన్ని పసిగట్టిన విద్యార్థులు తమకు న్యాయం చేయాలని ముఖ్యంగా మెకానికల్ ఇంజనీరింగ్ చదువుకునే మాకు ఉద్యోగాలు చాలా తక్కువగా ఉంటాయి రాకరాక ఒక నోటిఫికేషన్ వస్తే అందులోని సుమారుగా దేశ మొత్తం మీద 30000 మంది పరీక్షలు రాస్తున్నారు ఇలా ఎగ్జామ్ నిర్వాహకులే ఆన్సర్ లు అందిస్తే మా భవిష్యత్తు ఏంటి ఇలా జరిగితే మాకు మళ్ళీ ఉద్యోగుల ఎప్పుడు వస్తాయి మా భవిష్యత్తు ఏంటి అని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏప్రిల్ 14వ తేదీన భారతరత్న డా. భీమ్రావు అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ నివాళులు అర్పించారు. భారత రాజ్యాంగాన్ని రూపొందించడంలో అంబేద్కర్ గారు కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు. ప్రపంచంలోనే గొప్ప రాజ్యాంగాన్ని రచించి ప్రజల అవసరాలు, హక్కులను తెలిపిన మహానుభావుడిగా అభివర్ణించారు. భారతదేశంలో అణగారిన కులాల సమానత్వం, సామాజిక న్యాయం కోసం తన జీవితాంతం పోరాడిన గొప్ప వ్యక్తి ప్రకటనలో పేర్కొన్నారు. అంటరానితనంపై ఎక్కుపెట్టిన ఆయుధం, దురహంకారంపై గొంతెత్తిన స్వరం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని వివరించారు. న్యాయశాఖ మంత్రిగా సామాజిక, ఆర్థిక సమస్యలను పరిష్కరించడానికి వివిధ చట్టాలు, సంస్కరణలు రూపొందించడంలో అంబేద్కర్ పాత్ర మరువలేనిది అన్నారు. న్యాయవాదిగా, ఆర్థికవేత్తగా, సామాజిక సంస్కర్తగా నవభారత వికాసానికి బాటలు వేసిన దార్శనికుడు, సర్వసమానత్వానికి కృషిచేసిన కారణజన్ముడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన పోరాటాలు అనన్య సామాన్యమని తెలిపారు.భారతదేశ సమాజానికి అంబేద్కర్ చేసిన సేవలను గౌరవించి ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్దాం అని ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ ప్రజానీకానికి సూచించారు.

'సూర్య' సాహిత్య సాంస్కృతిక వేదిక

# అక్షరం

4 సోమవారం 14 ఏప్రియల్ 2025

suryaeditpage@gmail.com

## మహనీయుడు అంబేద్కర్



చొక్కా చింపి బడి బయట కూర్చోబెట్టారు
భరించాడు
తాగడానికి నీళ్ళివ్వలేదు
సహించాడు
అంటరాని వాడని ఆరడుగుల దూరం పెట్టారు
ఓర్చుకున్నాడు
తన వారిని ఊరౌతలకి వెలివేశారు
బాధపడ్డాడుజి
వీటన్నింటినీ ఎదిరించడానికి
చదువొక్కటే మార్గమనుకున్నాడు
చదివాడు – చదివాడు
పుస్తకాలకే అలుపొచ్చేలా చదివాడు
జ్ఞానాన్ని సముపార్జించాడు
ప్రపంచ మేధావులలో ఒక్కడిగా నిలిచాడు
హరిజన హక్కుల సాధన కోసం
నిరంతరం పోరాడాడు
అణగారిన వర్గాలకు
కొండంత అండగా నిలబడ్డాడు

ఎవరినైతే అంటరాని వాడని
ఈ సమాజం వెలివేసిందో
చివరికి ఆయనే రాజ్యాంగాన్ని రచించి
దేశానికి దిశ నిర్దేశం చేశాడు
నేడు ప్రభుత్వాలు పోటీపడుతూ
విగ్రహాలైతే పెడుతున్నాయి కానీ
ఆయన ఆశయాలనే నీరుగార్చుతున్నాయి
ఆయనే మహర్ కులంలో పుట్టిన
మహనీయుడు మహా మేధావి
భీంరావ్ అంబేద్కర్

**– కోనేటి నరేష్, 8499847863**

## "కథ పాతదే కథకుడే కొత్తవాడు"



కథ పాతదే
కథ నిండా తెలియని దుఃఖం.
ఊపిరాడని చీకటి
చీకటి వెనుక లేలేత వెలుతురు
దారంతా శూన్యం
శ్వాసల్ని బిగబట్టి నడుస్తాను.

ఒకచోట మొదలౌతాను
చివరెక్కడో తెలియదు.
దూరలేను. విడివడనూ లేను
సగమై వేలాడే ఫల్గుణ మాసపు క్షీణచంద్రుడు
రాలిన ఆకుల మీంచి విసురుగా వీచే పొడిగాలి
ఎవరిది ఏ రంగో తెలియదు.
పాడేవాళ్ళ వినే వాళ్ళు పక్కపక్కనే నిలుచున్నారు
మధ్య నిశ్శబ్దపు గాలి తెర.
మరో పదం వెతుక్కుంటాను
నిజం లాంటి వాక్యం రాయాలి కదా!
క్షణిక సంభ్రమం
లోలోపల వెలితి.
కథ పాతదే కథకుడే కొత్తవాడు

**–లేదాళ్ళ రాజేశ్వరరావు, 9441873602**

## బీచ్

దూరం నుంచి చూసిన వారికి
తీరం మురిసి పోతున్నట్టు ఉంది !
అందరూ
ఒకరికొకరుగా
చేయి చేయి పట్టుకొని
జంటలు జంటలుగా విహరిస్తున్నారు !
సముద్ర ఘోష
వినబడదం లేదు !
మొత్తుకుంటున్న కెరటాలూ
కనిపించడం లేదు !
ఇసుక పై రాతలు
ఒకరు చెరిపేయగలరేమో... !
ఇద్దరూ కాదని
ఎవరు చెబుతారు !



అప్పుడు
మనం నడిచిన చోటే !
ఇప్పుడు
నాలో నేను
ఒంటరిగా మాట్లాడుకుంటున్నాను !
వినిపిస్తుందా ప్రియా...!!

**– తిప్పాన హరి రెడ్డి, 9493832412**

## ఎదలోని అలల సుడులు



ఎదలో సుడులు తిరుగుతున్న
మస్తిష్కపు అలలు
ఒడ్డున చేరుటకు ఆరాటపడే హృదయాలు
జీవన సాగరంలో
ఆటుపోట్ల అలజడులు
సాగిపోతున్న గమ్యంలో
తెలియని రహదారులు
హృదయ తంత్రులు మీటుతున్నాయి
కన్నీటి కెరటాలు

ఆక్రందన చేస్తున్నాయి అశ్రువుటేరులు
ఆక్రోశిస్తున్నాయి
తుఫానుకు దెబ్బతిన్న మనోతీరాలు
తీరంలో పెనవేసున్న అడుగుల బంధాలు
రాకాసి అలలకు చెదిరిపోయిన
ప్రణయ పద ముద్రలు
నిలువునా ముంచేస్తున్నాయి కడలి కోపాలు
ఒడ్డుకు చేరే దారేది..!
సెలయేటి పాటేది..!
నిర్మలమైన జీవన తీరమేది..!?
అని బాధపడితే ఫలమేది దక్కదు ?
వేదన చెందకు
ఆ ఆవేదనే నీకు తెస్తుంది
మున్ముందు ముదంబు.!

**నాగముని. యం**
**9490856185**

## సాహితీ మిత్రులకు ఆహ్వానం

హైదరాబాద్ రవీంద్ర భారతి మినీ మీటింగ్ హాల్ లో ఏప్రిల్ 20 ఆదివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు జరిగే సాహిత్య కార్యక్రమాలకు సాదర ఆహ్వానం. బహుశా వేణుగోపాల్ కు మలిశెట్టి సీతారాం సాహిత్య పురస్కారం ప్రదానం, ఎమ్మెస్సార్ కథల పోటీలో బహుమతి పొందిన కథలతో 'కథా ప్రపంచం' కథా సంకలనం 2024, జొన్నవిత్తుల శ్రీరామచంద్రమూర్తి నవల 'సాక్షాత్కారం', పలమనేరు బాలాజి కవితా సంపుటి 'లోపలేదో కదులుతున్నట్టు' మూడు పుస్తకాల ఆవిష్కరణ ఉంటుంది. వివరాలకు మలిశెట్టి శ్యాం ప్రసాద్, 9985013234 ను సంప్రదించండి

## ది గ్రేటెస్ట్ ఇండియన్..!!

అంటరానితన్ని
వెంటబడి తరిమిన గొంతు
కుల నిర్మూలనా కురుక్షేత్రంలో
పిడికిలి బిగించి పోరాడిన శక్తి..!!
ఆర్థిక శాస్త్రాన్ని
అవపోసన పట్టిన శాస్త్రవేత్త
రాజకీయాలకుజి
సరికొత్త పునాదులు వేసిన
ఓ గొప్ప సంఘ సంస్కర్త..!!
అవును అతడొక వ్యక్తి కాదు
పేదరికంలో మగ్గిపోతున్న
లక్షల మంది వైపు నిలబడిన సైన్యం
బడుగు జీవుల పాలిట నిలువెత్తు
ధైర్యం...!!
మొట్టమొదటి న్యాయశాఖ మంత్రి
భారత రాజ్యాంగ రూపశిల్పి
కోట్ల మంది ప్రజల ఆశాజ్యోతి
కుల కట్టుబాట్లను
కూకటి వేళ్లతో పెకలించిన జై భీమ్..!!
మతం కంటే మానవత్వం గొప్పదని
సమానత్వమే తన భావజాలమని
చిరస్మరణీయ జీవిత విధానాన్ని
ప్రపంచానికి చాటిచెప్పిన
మహనీయుడు...!!
బానిస సంకెళ్లను
తన రాతలతో తెగనరికిన మేధావి
భావితరాల భారతావనిలో
మనిషితనాన్ని వెదజల్లిన
ది గ్రేటెస్ట్ ఇండియన్ జై భీమ్...!!

**యు.ఎల్.ఎన్.సింహా, 7702280542**





# ఖగోళ విషయ విస్తారం



**వనం జ్వాలా నరసింహారావు**
**80081 37012**

**కం॥ చదివెడిది భాగవతమిది,**
**చదివించును కృష్ణు, డమృతఝరి పోతనయున్**
**చదివినను ముక్తి కలుగును,**
**చదివెద నిర్విఘ్నరీతి 'జ్వాలా' మతినై**

బ్రహ్మాండమధ్యంలో ఉన్న సూర్యుడు ముల్లోకాలను తన తేజస్సుతో నింపి తపింప చేస్తూ, కాప్తిమంతం చేస్తున్నాడు. సూర్యుడికి ఏడాది సాగే నడకలో ఉత్తరాయణం దక్షిణాయనం, విషువం అనే మూడు గమనాలున్నాయి. ఉత్తరాయణంలో మీదికి వెళ్తాడు. దక్షిణాయనంలో కిందకు వెళ్తాడు. ఉత్తరాయణంలో మెల్లగా నడుస్తాడు కాబట్టి పగళ్లు ఎక్కువ, రాత్రుళ్లు తక్కువ. దక్షిణాయనంలో వేగంగా నడుస్తాడు కాబట్టి పగళ్లు తక్కువ, రాత్రుళ్లు ఎక్కువ. విషువంలో సమానం. రాత్రింబగళ్లు ఎక్కువ–తక్కువలు ఉండవు. సూర్యుడు మేషరాశిలోను, తులారాశిలోను ప్రవేశించినప్పుడు పగలు, రాత్రి సమానంగా ఉంటాయి. మేషంలోకి వచ్చినప్పటి మర్నాటి నుండి రోజు–రోజుకు పగలెక్కువ, రాత్రి తక్కువ అవుతుంటుంది. సూర్యుడు వృషభం, మిథునం, కర్కాటకం, సింహం, కన్య రాశుల్లో ప్రవేశించేటప్పుడు నెలకు ఒక్కొక్క ఘడియ పగటిపూట పెరుగుదల, రాత్రిపూట తరుగుదల ఉంటాయి. అలాగే, సూర్యుడు వృశ్చికం, ధనుస్సు, మకరం, కుంభం, మీనం రాశుల్లోకి ప్రవేశించినప్పుడు నెలకు ఒక్కొక్క ఘడియ పగటిపూటలో తరుగుదల, రాత్రిపూటలో పెరుగుదల ఉంటాయి.

ఇలా దినాలు, ఉత్తరాయణం, దక్షిణాయనం, పెరగడం, తరగడం ఏర్పడుతున్నాయి. సూర్యుడు తన రథం మీద మానసోత్తర పర్వతం చుట్టూ తిరగడానికి ఒక పగలు, ఒక రాత్రి పూర్తవుతాయి. ఆ పర్వతం చుట్టు కొలత తొమ్మిది కోట్ల ఏభై ఒక్క లక్షల యోజనాలు. మానసోత్తర పర్వతానికి తూర్పు దిక్కున ఇంద్రుడి పట్టణం ఉన్నది. దాని పేరు దేవధాని. దక్షిణ దిక్కున యముడి పట్టణం ఉన్నది. దాని పేరు సంయమని. పడమటి వైపు వరుణుడి పట్టణం నిమ్లోచని ఉన్నది. ఉత్తరం వైపున చంద్రుడి పట్టణం విభావరి ఉన్నది. జ్యోతిశ్చక్రం భ్రమించడం వల్ల భూమిలో సూర్యుడు కనిపించడం ఉదయం, ఆకాశంలో కనిపించడం మధ్యాహ్నం, భూమిలోకి చొచ్చినట్లు కనిపించడం అస్తమయం, దూరంగా ఉండడం రాత్రి. ఈ ఉదయాస్తమ యాదులు జీవుల ప్రవృత్తి, నివృత్తులకు హేతువులై ఉంటాయి.

సూర్యుడు ఇంద్రపురం నుండి యమపురానికి వెళ్లేటప్పుడు పదిహేను గడియలలో రెండు కోట్ల ముప్పై ఏడు లక్షల డెబ్బై అయుదు వేల (2,37,75,000) యోజనాల దూరం దాటి వెళ్తాడు. యమపురి నుండి వరుణపురి, అట్నుంచి సోమపురి ఇలా పోతుంటాడు. ఇలా చంద్ర గ్రహ నక్షత్రాదులతో కూడి తిరుగుతూ వున్న సూర్యుడి రథచక్రానికి పన్నెండు అంచులు, ఆరు కమ్ములు, మూడు నాభులు ఉంటాయి. ఆ చక్రానికి సంవత్సరం అని పేరు. సూర్యుడి రథానికి ఒకటే చక్రం. ఈ ఏకచక్ర రథం ఒక్క ముహూర్త కాలంలో ముప్పై నాలుగు లక్షల ఎనిమిది వెల యోజనాల మేర సంచరిస్తుంది.

సూర్యుడి రథానికి ఉన్న ఇరుసు మేరు శిఖరం మొదలు మానసోత్తర పర్వతం వరకు వ్యాపించి ఉంటుంది. దీని పొడవు ఒక కోటి ఏభై ఏడు లక్షల ఏభై వెల యోజనాలు. ఈ ఇరుసుకు గానుగ చక్రంలాగా, చక్రం అమర్చబడి, మానసోత్తర పర్వతం మీద సూర్యరథం తిరుగుతుంటుంది. ఇరుసు ఒకటి ఉత్తర ధ్రువం వైపు, ఇంకొకటి దక్షిణ ధ్రువం కింది దాకా ఉంటుంది. ఈ ఇరిసులు రెండింటి మీద ఈ చక్రం ధ్రువాల లో బిగించబడి ఉంటుంది. భూ పరిభ్రమణం వల్ల ఉత్తర–దక్షిణ ధ్రువాలలో గాలి సుడిగుండాలు ఏర్పడుతాయి. అవే తాళ్లుగా ఆ తాళ్లతో ఇరుసులు ధ్రువాలకు బిగించబడి ఉంటాయి. ఆ రథంలో సారథి కూర్చోడానికి అనువైన చోటు ముప్పైఆరు లక్షల యోజనాల పొడవు, తొమ్మిది లక్షల యోజనాల వెడల్పు కలిగినది. ఆ రథానికి కాడి కూడా ముప్పైఆరు లక్షల యోజనాల విస్తృతి కలిగి ఉంటుంది.

సూర్య రథానికి గాయత్రి మొదలైన ఏడు ఛందస్సులు (గాయత్రి, ఉష్ణిక్, త్రిష్టుప్, అనుష్టుప్, జగతి, పంక్తి, బృహతి) గుర్రాలై ఉంటాయి. సూర్యుడికి ముందు అరుణుడు రథసారథిగా ఉంటాడు. వాలఖిల్యుడు మొదలైన 60 వేలమంది ఋషిశ్రేష్ఠులు సూర్యుడి ముందర సౌరసూక్తాన్ని స్తుతిస్తూ ఉంటారు. ఈ ఋషులు బొటన వేలు పైభాగం ఎంత ఉంటుందో అంతే శరీరం కలవారై ఉంటారు. ఇంకా ఎందరో మునులు, గంధర్వులు, కిన్నరులు, కింపురుషులు, నాగులు, అప్సరసలు, పతంగులు మొదలైన వారంతా నెలనెలా వరుస క్రమంలో సూర్యుడిని సేవిస్తూ ఉంటారు. ఇంతమంది ఇలా సేవిస్తూ ఉంటే, సూర్యుడు తొంభై కోట్ల ఏభై ఒక్క లక్షల యోజనాల పరిమాణం ఉన్న భూమండలాన్ని అంతటినీ ఒక్క పగలు, రాత్రిలో సంచరించి వస్తూ ఉంటాడు. అంటే ఒక్క క్షణానికి రెండువేల యోజనాలు సంచరిస్తాడు.

మేరువుకు, ధ్రువానికి సూర్యుడు ప్రదక్షిణ చేయడం, రాశి చక్రం మీద సంచరించడం ఎలా కుదురుతుందన్న సందేహం కలగవచ్చు. అంటే, ఉత్తర ధ్రువం ఉండేది ఉత్తర దిశలో కదా, రాశి చక్రం ఉండేది భూమధ్య రేఖ మీద కదా, అలాంటప్పుడు, ఉత్తర ధ్రువానికి ప్రదక్షిణం, రాశి చక్రం మీద సంచరించడం ఏక కాలంలో ఎలా అన్నది అసలు సందేహం. అయితే ఇక్కడ తెలుసుకోవాల్సింది ఒక్కటి ఉంది. అదే, సకలం భగవత్సృష్టి విలాసం అనే విషయం. ఇలాంటి సందేహాలను పూర్తిగా తీర్చగలగడం ఒక్క సర్వేశ్వరుడికే చేతనవుతుంది.

నక్షత్రాలతో, రాశులతో కూడిన కాలచక్రం ధ్రువానికి మేరువుకు ప్రదక్షిణం చేసేటప్పుడు, ఆ కాలచక్రం వెంట సంచరించే సూర్యాది గ్రహాలకు నక్షత్రాలతోను, రాశులతోను, ఉనికి ఉండడంతో చక్రగతి వల్ల, వాటంతట వాటికి ఉన్న గతుల వల్ల, రెండు గతులు ఉంటూ ఉంటాయి. ఆదిపురుషుడైన భగవానుడే, ఆ నారాయణుడే, లోకాలకు యోగ క్షేమాలను కూర్చడానికై సూర్యుడి రూపంలో మనకు దర్శనం ఇస్తున్నాడు. సూర్యుడు మూడు వేదాల స్వరూపం. నారాయణుడే సూర్య డిగా ప్రకాశిస్తున్నాడు. ఆ పరమపురుషుడే తనను పన్నెండు విధాలుగా విభజించుకుని వసంతం మొదలైన ఆరు ఋతువులను ఆయా కాలాలలో జరిగే విశేషాల్ని బట్టి ఏర్పాటు చేశాడు. ఆ పరమ పురుషుడు జ్యోతిశ్చక్రం లోపల ప్రవర్తిస్తూ తనదైన తేజస్సుతో సకల జ్యోతిర్గణాలను దీపింప చేస్తున్నాడు. మేషాది పన్నెండు రాశులలోను ఒక్కో మాసం వంతున ఒక సంవత్సరం సంచరిస్తాడు. ఆయన గమనంలోని విశేషమైన కాలాన్ని అయనాలుగా, ఋతువులుగా, మాసాలుగా, పక్షాలుగా, తిథులుగా వ్యవహరిస్తారు. రాశులలో ఆరవ అంశం ఆయన సంచరించినప్పుడు దానిని ఋతువు (అంటే సంవత్సరంలో ఆరవ వంతు, రెండు మాసాల కాలం) అని అంటారు. కాలచక్రంలో సూర్యుడు సగభాగం, అంటే, ఆరు రాశులలో సంచరించే కాలాన్ని అయనం అంటారు.

పూర్తిగా సూర్యుడు పన్నెండు రాశులలో సంచరించిన కాలం ఒక సంవత్సరం. ఈ సమగ్ర సంచారంలో శీఘ్రగతి, మందగతి, సమగతి అని మూడు గతి విశేషాలున్నాయి. ఈ గతి విశేషాలవల్ల తేడా కనిపించే సంవత్సరాన్ని సంవత్సరం, పరిసంవత్సరం, ఇళాసంవత్సరం, అనువత్సరం, ఇద్వత్సరం అని అయి దు విధాలుగా చెపుతారు. చంద్రుడు సూర్యకిరణాల కంటే లక్ష యోజనాలకు పైగా శీఘ్రంగా సంచరిస్తాడు. పక్షం, రాశి, నక్షత్రం, వీటి శేషాన్ని గ్రహిస్తూ ముందుకు సంచరిస్తూ చంద్రుడు పెరుగుతూ, తరుగుతూ ఉంటాడు. తద్వారా పగలు, రాత్రి కలగ చేస్తున్నాడు. చంద్రుడు ఒక నక్షత్రంలో 30 ఘడియలు ఉంటాడు. పదహారు కళలతో ఉంటాడు. చంద్రుడిని 'సర్వ సముడు' అంటారు. చంద్రుడికి పైన లక్ష యోజనాల ఎత్తులో తారకలు గుమిగూడి మేరు శైలానికి ప్రదక్షిణంగా తిరిగి వస్తూ ఉంటాయి. అభిజిత్తు అనే నక్షత్రం కూడా ఈ తారా చక్రంలో ఉంది తిరుగుతూ ఉంటుంది. అశ్విని నుండి రేవతి వరకు 27 నక్షత్రాలే అనుకుంటాం. ఉత్తరాషాఢ, శ్రవణా నక్షత్రాల మధ్యలో అభిజిత్తు అనే నక్షత్రం ఒకటి ఉంది. దీనితో కలిసి నక్షత్రాలు 28. తారలన్నింటికి రెండు లక్షల యోజనాల పైన శుక్రుడు ఉంటాడు. శుక్రుడు, సూర్యుడు ఉండే రాశికి ముందు రాశిలోకాని, వెనుక రాశిలోకాని, అతడితో సమంగా కాని సంచరిస్తూ ఉంటాడు. జనులకు అనుకూలుడై వర్షాన్ని ఇచ్చేవాడు శుక్రుడు. వర్షానికి ఆటంకం ఏర్పరిచే శక్తుల్ని తొలగించి శుభాలను ఇస్తాడు. అటుపైన రెండు లక్షల యోజనాల పైన బుధుడు చరిస్తున్నాడు. బుధుడు ఎప్పుడూ సూర్యుడికి దగ్గరగానే ఉంటాడు కాబట్టి కనపడడు. సూర్యుడితో దూరం ఎక్కువై ఎప్పుడైనా బుధుడు మన కంటికి కనిపిస్తే అతడి సాటిలేని మహిమ వల్ల ప్రజలకు పెనుగాలులు, క్షామం, దోపిడీలు మొదలైన భయాలు కలుగుతాయి. బుధుడు చంద్రుడి కొడుకు.

బుధుడికి పైన రెండు లక్షల యోజనాల దూరంలో భూమికి పుత్రుడైన అంగారకుడు చరిస్తున్నాడు. యితడు ఒక్కొక్క రాశి దాటడానికి మూడు పక్షాల సమయం పడుతుంది. ఇలా పన్నెండు రాశులను దాటుతాడు. ఒక్కోసారి వెనక్కు వచ్చి మళ్లీ ముందుకు వెళ్తూ ఉంటాడు. వక్రగాతిలోనూ, శుభగ్రహయోగం లేనప్పుడూ అంగారకుడు (కుజుడు) ప్రజలకు పీడల్ని

## శ్రీ మహాభాగవత కథ-31

కలిగిస్తాడు. కుజుడికి రెండు లక్షల యోజనాల పైన బృహస్పతి చరిస్తాడు. ఇతడు ప్రతి రాశిలోను ఒక్కో సంవత్సరం ఉంటాడు. యితడు దేవతల గురువు. వక్రగాతిలో లేనప్పుడు బ్రాహ్మణులకు అనుకూలుడై ఉంటాడు. సూర్యుడి కొడుకు శని. యితడు బృహస్పతికి రెండు లక్షల యోజనాల పైన చరిస్తూ ఉంటాడు. ఒక్కో రాశిలో 30 నెలలు సంచారం చేస్తాడు. లోకాలకు పీడా కలిగిస్తాడు. శనికి పైన 11 లక్షల యోజనాల దూరంలో సప్తర్షి మండలం ఉన్నది. వీరు బ్రాహ్మణులకు సకల లోకాలకు మేలు చేస్తారు. సప్తర్షి మండలానికి పైన 13 లక్షల యోజనాల దూరంలో శింశుమార చక్రం ఉంది. ఇది అన్నింటికంటే పైన ఉంటుంది.

విష్ణువు పదం శింశుమార చక్రం. భక్తుడైన ధ్రువుడు ఇంద్రుడు, అగ్ని, కశ్యప ప్రజాపతి మొదలైన ప్రముఖులతో నిత్యమూ ప్రదక్షిణం చేస్తూ ఉంటాడు. అన్ని జ్యోతిర్గ్రహ నక్షత్ర మండలాలకు నిశ్చలమైన ఆధారంగా భగవానుడు ధ్రువుడిని స్థిరంగా నిలిపాడు. నక్షత్రాలు, సూర్యాది గ్రహాలూ, మేధి స్తంబంలా ఉన్న ధ్రువుడికి దగ్గరగా కొన్ని, దూరంగా కొన్ని, బాగా వెలుపలగా కొన్ని, ఉండేట్లు వాయువు ప్రేరణ వల్ల కల్పాంతం వరకు పరిభ్రమిస్తూ ఉంటాయి. అంతరిక్షంలో గ్రహాలన్నీ ప్రకృతి పురుష సంయోగం వల్ల ఏర్పడిన ఒక విచిత్రమైన కర్మగతి నడిపిస్తూ ఉంటే నేలమీద పడకుండా సంచరిస్తున్నాయి.

శింశుమార చక్రం' సకల దేవతలతో నిండి వున్న వాసుదేవుడి దివ్యదేహం. వలయాకార సర్పంలాగా ఉన్న ఈ శింశుమార చక్రం తోక చివరన ముందు భాగం లో ప్రజాపతి, అగ్ని, ఇంద్రుడు, ధర్ముడు ఉంటారు. తోకకు మూలంలో ధాత, విధాత ఉంటారు. కటి ప్రదేశంలో సప్తర్షులు ఉంటారు. కుడువైపున సుడిగా తిరిగి ఈ శింశుమారం ఉంటుంది. అలా దక్షిణావర్తంగా వలయాకారంగా ఉన్న శరీరం కల శింశుమారానికి దక్షిణం వైపు ఉత్తరాయణ నక్షత్రాలు అంటే అభిజిత్తు నుండి పునర్వసు వరకు (14) ఉంటాయి. ఎడమ వైపు దక్షిణాయన నక్షత్రాలు పుష్యమి నుండి ఉత్తరాషాఢ వరకు ఉంటాయి. వీపు వైపున దేవా, మైన, అజవీథి (మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ నక్షత్రాల సమూహం), కడుపున ఆకాశగంగ, ఉత్తర భాగంలో పునర్వసు, పుష్యమి నక్షత్రాలు (కుడు–ఎడమ తుంట్ల లాగా) ఉంటాయి. ఔనర్వాసు నక్షత్రం ఉత్తరా యణానికి చివరది. పుష్యమి దక్షిణాయానానికి మొదటి నక్షత్రం.

ఆర్ద్ర, ఆశ్లేషలు కుడి–ఎడమ పాదాల వెనక భాగంలో ఉంటాయి. కుడి పాదంలో ఆర్ద్ర, ఎడమ పాదంలో ఆశ్లేష ఉంటాయి. ముక్కుకు కుడివైపు కన్నంలో అభి జిత్తు, ఎడమవైపు కన్నంలో ఉత్తరాషాఢ ఉంటాయి. కుడి కంటిలో శ్రవణం, ఎడమ కంటిలో పూర్వాషాఢ ఉంటాయి. కుడి–ఎడమ చెవుల్లో ధనిష్ఠా, మూలలు ఉంటాయి. మఖ నుండి అనూరాధ వరకు ఉన్న ఎనిమిది దక్షిణాయన సంబంధమైన నక్షత్రాలు ఎడమ పక్కనున్న ఎముకల్లోను, కుడి పక్కనున్న ఎముకలలో మృగశీర్ష నుండి ప్రతిలోమ క్రమంలో పూర్వాభాద్ర వరకు గల ఉత్తరాయణ సంబంధమియన్ ఎనిమిది నక్షత్రాలు ఉంటాయి.

కుడి భుజంలో జ్యేష్ఠ, ఎడమ భుజంలో శతభిషం ఉంటాయి. ఉత్తరపు దౌడలో అగస్త్యుడు, దక్షిణపు దౌడలో యముడు ఉంటారు. ముఖంలో అంగారకుడు, గుహ్యంలో శని, మెడ వెనుక భాగంలో గురుడు, రొమ్ములో రవి, నాభిలో శుక్రుడు, మనస్సులో చంద్రుడు, వక్షోజాలలో అశ్వినీ దేవతలు, ప్రాణాపానాలలో బుధుడు, గళంలో రాహువు, శరీరంలోని అన్ని భాగాలలోను కేతువు, రోమాలలో అన్ని తారకలు, హృదయంలో నారాయణుడు ఉంటారు. ఇది సర్వ దేవతా మయుడైన పుండరీకాక్షుడి దివ్య దేహం. ఈ శింశుమార చక్రం ఎంతో పవిత్రమైనది. ఈ జ్యోతిస్స్వరూపంలో వెలుగొందే శింశుమార విగ్రహాన్ని "వందనం, వందనం" అని నుతించాలి.

సూర్యుడికి కింద వైపున పదివేల యోజనాల దూరంలో రాహు గ్రహం అపసవ్య మార్గంలో ఉంటుంది. రాహువు రాక్షసాధముడు, అమరత్వానికి అర్హుడు కాడు. సూర్యమండలం వ్యాసం పదివేల యోజనాల విస్తృతి కలది. చంద్ర మండలం వ్యాసం పన్నెండువేల యోజనాలు. పర్వకాలాలలో రాహువు సూర్య మండలాన్ని కాని, చంద్ర మండలాన్ని కాని పూర్తిగా కప్పుతాడు. దాన్ని చూసి భూమ్మీద వుండే జనులు గ్రహణం పట్టిందని అంటారు. విష్ణువు సుదర్శన చక్రం వస్తుందేమో అన్న భయంతో ఐదారు గడియల లోపు రాహువు గ్రహణాన్ని విడిచి వెళ్తాడు. రాహువుకు పదివేల యోజనాల కింద పిశాచాలు, రాక్షసులు సేవిస్తుంటే, యక్షులు, భూతప్రేతాలు చరిస్తూ ఉంటారు. యక్ష, భూత, ప్రేతాలు చరించే అంతరిక్షానికి కింద మేఘ మండలం ఉన్నది. ఇది గాలికి చరిస్తూ ఉంటుంది. మేఘ మండలానికి కింద భూమండలం ఉన్నది.

**(బమ్మెర పోతన శ్రీమహాభాగవతం,**
**రామకృష్ణ మఠంప్రచురణ ఆధారంగా)**

# మనుషుల జీవన నేపథ్యమే 'అనురాగ సంగమం!' -శృంగవరపు రచన

**తేజస్వి**
**హైదరాబాద్**

ఏ రచయిత అయినా తన గత జీవిత లేక వర్తమాన జీవిత భావనలను తన సాహిత్యంలో సృజించడం సాధారణంగా జరిగే అంశం.ముఖ్యంగా నవలా సాహిత్యంలో జీవిత పరిధిని గుర్తించడానికి వీలుంటుంది. రచయిత ఆ నవల రాసిన కాలాన్ని, అలాగే ఆ కథ నడిచే కాలాన్ని గమనిస్తే అది ఏ కాలానికి చెందినదో స్పష్టమైపోతుంది. ప్రమీల గారి 'అనురాగ సంగమం' నవల రచయిత్రి గతకాలపు భావనలను, నేపథ్యాలను పాఠకు లకు పల్లెటూరి వాతావరణంలో,అలాగే ఇంకా పూర్తిగా పట్టణంగా మారని ప్రాం తంలో మనుషుల జీవితాల గురించిబీ ఇంకో వైపు పట్టణ సంస్కృతిలోనూ ఈ నవలలో మూడు విభిన్న వాతావరణాలతో పరిచయం చేశారు.

ఈ నవలలో అమ్మాయిగా పుట్టినప్పటి నుండి స్త్రీగా మారే వరకు కుటు ంబం నుండి సమాజం వరకు ఆ కాలంలో ఎలా ఆమెను కుటుంబ పనులు–వివాహం విషయంలో పెద్ద పిల్లగాబీ నిర్ణయ భాగస్వామ్యంలో అర్హత లేని అమ్మాయిగా ఎలా చూసేవారో ఈ నవలలో కథకురాలి పాత్రలో ఉన్న శారద ద్వారా స్పష్టం చేశారు. ఇక్కడ ఏ అణచివేతలు బయటకు కనబడవు. ఆడపిల్లలంటే తల్లిదండ్రులకు ప్రేమేబీఆ అపురూపం వారి మనసుల్లో ఉంటుంది కానీ ఆ ప్రేమకు హద్దులు గీసేవి కూడా ఆ సమకాలీన సమాజంలో ఉన్నటువంటి 'అన్ స్పోకెన్ ట్రేడిషన్స్.' ఈ పరిస్థితి వల్ల సహజంగా పిల్లలను ప్రేమించి, వారి అభిరుచులను అర్థం చేసుకునే మనస్తత్వం ఉన్న తల్లిదండ్రులు కూడా ఎలా తమ పిల్లల జీవితాలు ఆ సాంప్రదాయపు అంచుల్లో నడిచిపోవాలని ఎలా తాపత్రపడతారో ఈ పాత్ర ద్వారా రచయిత్రి చెప్పే ప్రయత్నం చేశారు. కానీ ఇటువంటి సందర్భంలో ఆ కుటుంబంలో విద్యావంతులైన తోబుట్టువులు ఉంటే ఈ వాతావరణంలో మార్పు కూడా వస్తుందని శారద పాత్ర అన్నయ్య వాసు ద్వారా చెప్పారు. ఇది ఈ నవలలో ఒక నేపథ్యం.

శారద పాత్ర ద్వారా రచయిత్రి అప్పట్లో అమ్మాయిల అమ్మలు ఎలా తమ ఆడపిల్లలు ఎలా కాబోయే భర్త తనను కాదనకుండా ఉండేలా జీవితం గడపాలన్న తాపత్రయాన్ని ఎలా అనేక సందర్భాల్లో చూపించేవారో అన్నది చక్కగా రాశారు కొన్ని చోట్ల. శారద ఉండేది కూడా పల్లెటూరే అయినా, ఆ పల్లెటూరికి, తర్వాత తను పాఠకులకు పరిచయం చేయబోయే పల్లెటూరికి ఉండే వ్యత్యాసాన్ని రచయిత్రి ఈ వాక్యాలతో స్పష్టం చేస్తారు. 'మా ఊరు వ్యవసాయ రంగంలో అభివృద్ధి చెందిన ఊరు. ఆధునిక పద్ధతుల్లో మెలకువలు తెలుసుకున్న విద్యను అభ్యసించిన యువకుల ప్రోత్సాహంతో రైతులంతా ప్రయోగాలు చేసి పంటను అభివృద్ధి చేసుకున్నవారే! 'ఆడపిల్లలకు చదువులెందుకు? ఎంత




చదివినా కట్నం ఇచ్చి పంపించవలసిందేగా!' అనుకునే రోజులు కాకపోయినా, స్త్రీ విద్య ప్రోత్సాహం మాత్రం లేదు', అని శారద ద్వారా రచయిత్రి సాంకేతికంగా మార్పును ఆహ్వానించే మనఃస్థితి వారిలో ఉన్నా, స్త్రీ ప్రగతి విషయంలో మాత్రం వారు ఎదగలేదు అని స్పష్టం చేస్తారు. అంటే లోతుగా ఆలోచిస్తే సమాజంలో సాంప్రదాయాలు ప్రగతి స్థాయిని ఎలా ప్రభావితం చేస్తాయి అనే అంశం మనల్ని ఈ సందర్భంలో ఆలోచించేలా చేస్తుంది.

ఇంకో నేపథ్యం 'అమ్మోరిపల్లె' చుట్టూ నిర్మించారు రచయిత్రి. 'అందరికి పల్లెటూర్లు అంటే ఇష్టం ఉంటుంది' అనే భావన ఒక ప్రకటనలా బలపడిపోయి ఉంది. నిజానికి 1960–1990 మధ్య ఎక్కువగా పల్లెటూర్లలో పుట్టి పెరిగిన వాతావరణం ఎక్కువ ఉంది. సాధారణంగా బాల్యంలో ఏ బాధ్యతలు లేకపోవడం,ఆ వాతావరణంలో ఇప్పుడు ఉన్న చదువు ఒత్తిడి కూడా లేకపోవడంబీ ఇలాంటి వాటి వల్ల ఆ దశ ఆ కాలంలో ఉన్నవారికి చాలా అద్భుతంగా అనిపిస్తూ ఉంటుంది. అలాగే గ్రామీణ ప్రాంతంలో అక్షరాస్యత శాతం కూడా తక్కువ కనుక చదువు విషయంలో పట్టణాల్లో లా ఒత్తిడి చేసే వాతావరణం కూడా ఎక్కువగా కనిపించదు.అలాగే భవిష్యత్తులో ఎలా బ్రతుకుతామో అన్న భయం ఆ చిన్న మనసుల్లో కలగకుండా తమ లానే తమ పిల్లలు కూడా ఏదో కాయకష్టం చేసుకుని అయినా బ్రతికేస్తారు అనే ధీమా ఆ నేపథ్యంలో బలంగా కనబడుతూ ఉంది.

ఈ కారణాల వల్ల ఎక్కువగా పల్లెటూరి జ్ఞాపకాలు బాల్యంలో ఎంతోమందికి మధుర స్మృతులుగా ఉండవచ్చు. నాగరికతకు పూర్తి దూరంగా, ఉన్న పల్లెటూరిలోకి పట్నం నుంచి వచ్చిన సూర్యం జీవిత ప్రస్థానంతో ఈ నేపథ్యంలో ఇంకో కథ మొదలవుతుంది. నిజానికి లోతుగా ఆలోచిస్తే మనిషి ఎప్పుడు కంఫర్ట్ జోన్ ను ఏర్పరుచుకునే ప్రక్రియలో భాగంగా తన చుట్టూ తన కోసం ఉండేవారిని కోరుకుంటాడు. ఈ పల్లెటూరి వాతావరణంలో అలా ఒకరి కోసం ఒకరు ఉండే సమిష్టి బంధం ఉంది. కానీ అడవి జంతువుల ప్రమాదమో లేక ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడో వాటిని ఎదుర్కునే మెకానిజం వారి దగ్గర లేదు. ఈ పల్లెటూరిలో ఉండేవారు 'లివింగ్ ఇన్ ద మూమెంట్' జీవులు! అలా ఉండటంలో తప్పు లేదు కానీ అక్కడ జీవితం ముగిసిపోయే పరిస్థితి వస్తే ఎలా ఇంకొక చోట బ్రతకాలి అన్న ఆలోచన వారికి రాదు. 'తమ జీవితం అక్కడే మొదలైంది కనుక అక్కడే ముగిసిపోతుంది'అన్న లైఫ్ ఫిలాసఫీతో వారు జీవిస్తూ ఉంటారు. ఇలా జీవించే వ్యక్తుల మధ్య సూర్యం పట్టణం నుండి వచ్చి, విద్య–నాగరిక జీవన విధానం పట్ల ఒక అవగాహన ఉండి, ఎలా అక్కడ కొంత సంతోషాన్ని వెతుక్కున్నా, పూర్తిగా ఇమడలేక, ఆ 'కంఫర్ట్ జోన్' నుండి అతని కుటుంబాన్ని పట్టణానికి వచ్చిన స్థితిగతులను కూడా 'ప్రగతికి దూరంగా ఉండటం ప్రకృతికి దగ్గరవ్వడం కొన్నిసార్లు కావచ్చు,కానీ మనుగడ కోసం మనిషి నాగరికతను అవలంబించడంలో తప్పు లేదు'అని నిరూపిస్తూ రచయిత్రి ఈ రెండు జీవన విధానాల మధ్య ఉన్న గ్యాప్ ను ఈ 'సూర్యం' పాత్ర ద్వారా పూడ్చే ప్రయత్నం చేశారు.

ఇంకొక పల్లెటూరిలో పెరిగిన వాతావరణం అశోక్ ది.ఇక్కడ కామం దులు,పని వారి మధ్య వ్యత్యాసాలు, వ్యక్తిని వ్యక్తిగా గౌరవించలేని పల్లెటూరి ఆచారాలు, భూస్వాముల చేతుల్లో నలిగిపోయే పేద జనుల మధ్య పెరిగిన వ్యక్తి అశోక్ .అంటే రచయిత్రి అప్పట్లో జీవనంలో మాధుర్యంతో పాటు ఆ అమాయకత్వం వల్ల బానిసలుగా మారిపోయే ప్రవృత్తి ఉండటాన్ని కూడా ఈ పాత్ర ద్వారా చెప్పి, పల్లెటూరి వాతావరణంలోని రెండు కోణాలను స్పష్టం చేశారు. నాగరికత ఎంత పెరిగినా సరే స్త్రీకి గౌరవం అన్నది వివాహం వల్ల వస్తుందిబీఆ వివాహం అన్నది స్త్రీ సౌందర్యం,ఏ అంగవైకల్యం లేకుండా ఉంటేనే సాధ్యమవుతుంది, అంగవైకల్యం ఉన్న స్త్రీలకు ఎంత సామర్థ్యం ఉన్న ఎన్ని చోట్ల వివక్షకు గురవుతారో చెప్పే పాత్ర శ్రేయది. ఇక వాసు పాత్ర ఈ పట్టణ,పల్లెటూరి జీవితా ల్లో ఉన్న పాత్రలకు నేస్తంగా ఉంటూ, కథ చివరకు వచ్చేసరికి ఒక ముగింపు వాక్యంగా నిలబడటం.

మనిషి ఎప్పుడూ జీవించడానికి పోరాటం చేస్తూనే ఉండాలి. మధురమైన జీవితం ఎల్లకాలం ఉండదు,భద్రత కూడా అనేకసార్లు ఉండకపోవచ్చు. మనకు వ్యక్తిగా ఎన్ని అభిప్రాయాలున్నా,ఏ నేపథ్యం నుండి వచ్చినా సరే, '%ంబతీ–జఱఱఖుశ్రీ శీట్ ష్ట్రవ టఙవర్%' గా ఉండగలిగితేనే మనం ముందుకు వెళ్తాము అని ఈ నవలలోని ముఖ్య పాత్రల జీవితాలు గట్టిగా చెబుతాయి.రచయిత్రి పల్లెటూ రి జీవితాలను ఇందులో చిత్రీకరించినా, అవి బయటకు మధుర ఊహల్లో తేలిపోయే పాత్రలు కావు, ఘర్షణ పడుతూ, తమ అస్థిత్వం కోసం,మనుగడ కోసం పోరాడే మనస్తత్వం ఉన్నవి కనుకే ఇది కొంత 'నోస్టాల్జియా' తాలూకు నవల అయినా ఇంకొంత అప్పుడు,ఇప్పుడు,ఎప్పుడూ మనిషి ఎప్పుడూ ఎలాంటి పరిస్థితిలో అయినా ముందుకు సాగడానికి ఉండాల్సిన సంసిద్ధత, కావాల్సింది దక్కించుకునే పట్టుదల గురించి కూడా పరోక్షంగా చెప్పే నవల.

అమెరికాలో దాదాపుగా అయిదు దశాబ్దాలుగా అమెరికాలో ఉంటున్నా, ఇక్కడి మట్టి –సంస్కృతి మర్చిపోకుండా ఆ మధురానుభూతులను, అప్పటి పరిస్థితులను స్పష్టం చేసేలా నవల రాసిన ప్రమీల గారికి అభినందనలు.

## పుస్తకాల తోటలో (34)

**డా: అమ్మిన @ 77298 83223**

ఆధునిక తెలుగు బాల సాహిత్యం పరిణామం చెందుతున్న క్రమంలో భాగంగా.... పిల్లల సాహిత్యం పిల్లల చేత వ్రాయబడుతుంది, సిద్దిపేట ప్రాంతంలో ప్రారంభమైన ఈ శుభ పరిణామం రాష్ట్రం అంతటా వ్యాపించింది, అందులో భాగంగానే జిల్లాలోని సికింద్లాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 35 మంది విద్యార్థులు రాసిన కథలను పాఠశాల తెలుగు అధ్యాపకురాలు ఎన్. మాధవీలత సంపాదకత్వంలో "సికింద్లాపూర్ సిరిమువ్వలు" పేరున సంకలనంగా ప్రచురించారు,

7నుంచి 10వ తరగతి వరకు చదివే ఈ చిన్నారుల్లోని సృజనాత్మక శక్తిని ఒడిసి పట్టిన మాధవీలత చక్కని కథలు వ్రాయించారు, కథా వస్తువులన్నీ సామాజిక అంశాలే కావడం అభినందనీయం, కథలు చెప్పడంలో పిల్లలంతా తమ తమ అపరిపక్వభాషను వాడారు, అయినా అర్థవంతంగా సాగాయి.

పల్లెకు పట్టణానికి గల భేతాన్ని చూపుతూ పొదుపులోని




గొప్పతనాన్ని చెబుతూ పల్లెటూర్లోని హాయిని ఆవిష్కరించిన కథ "పల్లె తల్లి" మొదలు చెడు స్నేహాల వల్ల కలిగే అనర్థాల గురించి చెప్పిన చక్కని కథ "శ్రద్ధ" వరకు ఈ కథా క్రమం సాగింది.

రామయ్య అనే గొర్రెల కాపరి తనకు గల జంతు ప్రేమ చాటిన మంచి కథ ఏడవ తరగతి విద్యార్థి ఆర్ .స్వామి వ్రాసిన "గొర్రె మీద ప్రేమ" కథ, పిల్లల పట్ల పెద్దలకు ప్రేమ ఉండాలి, కానీ దానివల్ల వారు చెడిపోయే అంత అతి ప్రేమ పనికిరాదు అని చక్కని సందేశం అందించిన కథ 9వ తరగతి పిల్లాడు హర్షవర్ధన్ రాసిన "అతి ప్రేమ"

సౌమ్య, గీత, అనే అక్క చెల్లెళ్లు చిన్నతనంలో చదువు విలువ తెలియక చేసిన అశ్రద్ధ వల్ల ఎలా నష్టపోయింది, చివరికి పశ్చాత్తాపంతో చదువు విలువ తెలుసుకొని కష్టపడి చదువుకున్న వైనం తెలిపిన కథ "చదువు",

మంచివారికి ఎప్పుడూ నష్టం జరగదు అనే మంచి నీతి చాటిన "తెలివైన రాజు" కథ, ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం ప్రతి మానవుడి సహజ గుణం కావాలని చాటిన "ఆదుకోవడం" కథ,

ఎదుటివారికి హాని తల పెడితే తిరిగి మనమే నష్టపోతాం అన్న మంచి నీతిని చెప్పిన పదవ తరగతి విద్యార్థి రాజిరెడ్డి వ్రాసిన "ఈర్ష్య" కథ, పుల్లయ్య అనే రైతును తన పొరుగు రైతు మల్లయ్య, పంటను తగలబెట్టి నష్టం చేయాలనుకుని తనే ఎలా నష్టపోయాడు తెలియాలి అంటే ఈ కథ చదవాలి,

పంటల ద్వారా రైతులకు ఎలాంటి జీవనోపాధి కలుగుతుందో చెబుతూ రైతు విలువను తెలిపిన కథ "టమాటా రైతు", పిల్లలకు దానగుణం తెలిపే "బిచ్చగాడు" కథ, కష్టంతో సంపాదించే ధనమే నిజమైనది

కానీ మోసం చేసి కూడబెట్టింది నిజమైన సంపద కాదు, అని తెలిపిన "మోసం చేసిన వ్యాపారి" కథ, ఇలా ఇందులోని ప్రతి కథ ఒక ఔన్నత్యం కలిగి ఉన్నాయి,

చిన్నారులు వైసురీత్యా అక్షర పఠిమ చిన్నదైన, సృజన రీత్యా మంచి భవిత గల వారు, ఈ విద్యార్థుల కృషి వారిని ప్రోత్సహించిన తెలుగు పండితురాలు సాకారం, అందరికీ ఆదర్శనీయం, ప్రతి విద్యార్థి తప్పక చదవాల్సిన కథల పుస్తకం ఇది.

సికింద్లాపూర్ సిరిమువ్వలు (కథలు) సంపాదకులు:– ఎన్. మాధవీలత, సెల్: 94417 44333. పుటలు:76, వెల:80/– రూ.

# బిజినెస్

## బిఓఐ 400 రోజుల ప్రత్యేక ఎఫ్‌డి ఉపసంహరణ

ముంబై : ప్రముఖ ప్రభుత్వ రంగ బ్యాంకు బ్యాంక్ ఆఫ్ ఇండియా, వడ్డీ రేటు గరిష్టంగా 7.30% ఉన్న 400 రోజుల పాటు తన ప్రత్యేక ఫిక్స్ డిపాజిట్ పథకాన్ని ఉపసంహరించుకోనున్నట్లు ప్రకటించింది. అలాగే, బ్యాంక్ 15 ఏప్రిల్ 2025 నుండి వివిధ మెచ్యూరిటీల కోసం తన స్వల్పకాలిక మధ్యకాలిక స్థిర డిపాజిట్లపై వడ్డీ రేటును తగ్గించింది. బ్యాంక్ రూ.3.00 కోట్ల కంటే తక్కువ మొత్తానికి ఫిక్స్ డిపాజిట్లపై తన రేటును తగ్గించింది మరియు ఇప్పుడు 1.791 రోజుల నుండి 1.95 రోజుల నుండి 5 రోజులలోపు మెచ్యూరిటీ ఉన్న డిపాజిట్లపై 4.25% ఆఫర్ చేస్తోంది. 1 సంవత్సరం కంటే. ఒక సంవత్సరం డిపాజిట్లపై 7.05% వడ్డీ రేటును పొందగా, 1 సంవత్సరం నుండి 2 సంవత్సరాల వరకు ఉన్న వాటికి 6.75% వడ్డీ రేటు లభిస్తుంది. 3 కోట్ల నుండి రూ. 10 కోట్ల కంటే తక్కువ మొత్తం బకెట్లో డిపాజిట్ చేస్తే, బ్యాంక్ 91 రోజుల నుండి 179 రోజుల మధ్య మెచ్యూర్ అయ్యే డిపాజిట్లకు 5.75%, 180 రోజుల నుండి 210 రోజుల వరకు 6.25% మరియు 211 రోజుల నుండి ఒక సంవత్సరం కంటే తక్కువ డిపాజిట్లకు 6.50% అందిస్తుంది. ఒక సంవత్సరం డిపాజిట్లపై 7.05% వడ్డీ రేటును పొందగా, 1 సంవత్సరం నుండి 2 సంవత్సరాల కంటే తక్కువ ఉన్నవారికి 6.70% వడ్డీ రేటు లభిస్తుంది. సవరించిన రేట్లు ఏప్రిల్ 15, 2025 నుండి అమలులోకి వస్తాయి. సూపర్ సీనియర్ సిటిజన్ల డిపాజిట్లపై 0.65% మరియు రూ. లోపు సీనియర్ సిటిజన్ల డిపాజిట్లపై 0.50% అదనపు వడ్డీ రేటు. 6 నెలలు మరియు అంతకంటే ఎక్కువ మెచ్యూరిటీ వ్యవధితో ఫిక్స్ డిపాజిట్ల కోసం 3 కోట్లే అందించబడుతుంది.

బैंक ऑफ़ इंडिया
Bank of India

## వెస్పా నుంచి కొత్త లగ్జరీ స్కూటర్



విజయవాడ: స్టైల్ మరియు ఫ్రీడమ్కి పర్యాయపదంగా ఉన్న లెజెండరీ స్కూటర్ బ్రాండ్ వెస్పా, హై-ఎండ్ లగ్జరీ స్కూటర్లను అందిస్తూనే లగ్జరీ మరియు లైఫ్ స్టైల్ అనుభవాలను అందించే సంస్థగా భారత్లో కొత్త కొత్త దిశను ప్రకటించింది. ఒక ఆకర్షణీయమైన ఆవిష్కరణ వేడుకలో, విజయవాడలో వెస్పా మరియు అప్రిలియా కోసం మోటోప్లెక్స్ అధీకృత మోటోప్లెక్స్ డీలర్ ఇన్నోవియా మోటార్స్ అద్భుతమైన 2025 వెస్పా పోర్ట్ఫోలియోను ప్రదర్శించింది.
దీనిని ఎక్స్%-% కరూర్ వైశ్యా బ్యాంక్ మేనేజర్ కె.శ్రీనివాస్ , స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బ్రాంచ్ మేనేజర్ బాబు రావు, శ్రీ వెంకట కనక దుర్గా ట్రావెల్సు ఎండి డ్ల పుల్లారావు తో కలిసి ఇన్నోవియా మోటార్స్ ఎండి భాను ప్రకాష్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పియాజియో వెహికల్స్ ప్రైవేట్ లిమిటెడ్ 2వీల్స్ డొమెస్టిక్ బిజినెస్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ అజయ్ రఘువంశీ మాట్లాడుతూ, వెస్పా ప్రారంభమైనప్పటి నుంచి కేవలం రవాణా విధానం మాత్రమే కాదు.. అనేక తరాలకు ఇది సాంస్కృతిక చిహ్నం, స్వీయ వ్యక్తీకరణకు ప్రతీక. నగరానికి మా అత్యంత అధునాతనమైన 2025 వెస్పా పోర్ట్ఫోలియోలో సరికొత్త సాంకేతికత, అత్యుత్తమ పనితీరు మరియు అమ్మకాలు మరియు సేవల తర్వాత సాటిలేని వాగ్దానాన్ని కలిగి ఉందన్నారు.

## ఓఆర్ఎస్ వ్యాపారంలోకి ఎఫ్ఎంసీజీలు

### రస్కిక్ గ్లూకో ఎనర్జీతో రిలయన్స్‌ఁ- లిక్విడ్ ఐవీతో హెచ్యూఎల్




డిల్లీ: దేశీయ ఓరల్ రీహైడ్రేషన్ సొల్యూషన్ (ఓఆర్ఎస్) విపణిలోకి ఎఫ్ఎంసీజీ (ఫాస్ట్ మూవింగ్ కన్జ్యూమర్ గూడ్స్) కంపెనీలు అడుగుపెట్టాయి. రూ.1,000 కోట్ల వ్యాపారం జరుగుతున్న ఈ విభాగంలోకి ఎఫ్ఎంసీజీ దిగ్గజ సంస్థలు రిలయన్స్ కన్జ్యూమర్ ప్రోడక్ట్స్ లిమిటెడ్ (ఆర్సీపీఎల్), హిందుస్థాన్ యునిలీవర్ లిమిటెడ్ (హెచ్యూఎల్) ప్రవేశించాయి. ముకేశ్ అంబానీ నేతృత్వ లోని రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (ఆర్ఐఎల్)గా కొనసాగుతున్న ఆర్సీపీఎల్ రస్కిక్ గ్లూకో ఎనర్జీ పేరుతో ఒకసారి వినియోగించే రీహైడ్రేషన్ పానీయాన్ని రూ.10 ప్యాక్తో పరిచయం చేసింది. అలాగే ఈ ఏడాది ప్రారంభంలో యునిలీవర్ కూడా లిక్విడ్ ఐవీ పేరుతో ఓఆర్ఎస్ను విపణిలోకి తీసుకొచ్చింది.
ఇప్పటికే ఈ రంగంలో ఉన్న ఆరోగ్య సంరక్షణ సంస్థలు కూడా ఓఆర్ఎస్ను వివిధ రకాల్లో అందిస్తున్నాయి. సిప్లా కంపెనీ ప్రోలైట్ పేరుతో టెట్రా ప్యాక్ ఓఆర్ఎస్ విభాగంలో డజనకు పైగా రకాలను వినియోగదార్ల అభిరుచికి తగ్గట్లు అందిస్తోంది. గత మూడేళ్లలో వ్యాపారాన్ని బాగా అభివృద్ధి చేసుకుంది. 2022 నుంచి విపణిలో వాటాను 600 బేసిస్ పాయింట్లు (6 శాతం) పెంచుకుంది. విపణిలో 14 శాతం వాటా ఈ కంపెనీదే. ఓఆర్ఎస్ విపణిలో దిగ్గజంగా కొనసాగుతున్న ఓఆర్ఎస్ఎల్ 61.3 శాతం వాటా కలిగి ఉంది. అయితే గత మూడేళ్లలో ఈ కంపెనీ వాటా 740 బేసిస్ పాయింట్లు (7.4 శాతం) తగ్గడం గమనార్హం.
'భారతీయ వినియోగదార్లు ఆరోగ్య సంరక్షణపై చాలా జాగ్రత్తగా ఉంటున్నారు. శరీరాన్ని హైడ్రేటెడ్గా ఉంచుకునేందుకు ఓఆర్ఎస్ను అధికంగా వాడుతున్నారు. హైడ్రేషన్ సూచీలో మిగతా పానీయాల కంటే ఓఆర్ఎస్కే ఉత్తమమైనదిగా పేరుంద'ని సిప్లా హెల్త్ లిమిటెడ్ ఎండీ, సీఈఓ శివమ్ పురి వెల్లడించారు.
వేసవిలో ఓఆర్ఎస్ (గ్లూకోజ్ ఆధారిత సాల్ట్ సొల్యూషన్)ను ఓరల్ రీహైడ్రేషన్ థెరపీలో వాడుతున్నారు. యునైటెడ్ నేషన్స్ చిల్డ్రన్స్ ఫండ్, ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ)లు కూడా డయేరియా వల్ల కలిగే డీహైడ్రేషన్ను నివారించేందుకు ఓఆర్ఎస్ వినియోగించాలని సూచిస్తున్నాయి. స్పోర్ట్స్ అండ్ ఫిట్నెస్ విభాగంలోనూ ఓఆర్ఎస్ కీలకంగా మారింది. ఇటీవల లైఫ్స్టైల్ విభాగంలో కూడా ఓఆర్ఎస్కు అధిక ప్రాధాన్యం లభిస్తోంది.
'ఆరోగ్యంగా, హైడ్రేటెడ్గా ఉండటం చాలా కీలకం. మీరు ఎలా కనిపిస్తున్నారు అనే దానిపై నేరుగా దీని ప్రభావం ఉంటుంది. లిక్విడ్ ఐవీ 18-45 ఏళ్ల వారిని లక్ష్యంగా చేసుకుని రూపొందించాం. ఎక్కువగా ప్రయాణాలు చేసేవారు, క్రియాశీలక జీవన విధానం అనుసరించేవారు, ఆటలు బాగా ఆడేవారికి ఇది ఎంతో అవసరమ'ని హెచ్యూఎల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (బ్యూటీ అండ్ వెల్బీయింగ్) హర్మాన్ ధిల్లాన్ వెల్లడించారు. 'చిన్నతనం నుంచి మన తల్లులు అందిస్తున్న మన సంప్రదాయ రీహైడ్రేషన్ సొల్యూషన్స్ తరహాలోనే రస్కిక్ గ్లూకో ఎనర్జీ ఉంటుంది. ఇది వేసవిలో శరీరాన్ని హైడ్రేషన్గా ఉంచడంలో దోహదపడుతుంది. భారతీయ వినియోగదార్ల అవసరాలకు తగ్గట్లు రెడీ-టు-డ్రింక్ ప్యాక్లో రస్కిక్ గ్లూకో ఎనర్జీ ఉంద'ని ఆర్సీపీఎల్ సీఓఓ కేతన్ మోదీ వెల్లడించారు.

## జెఎస్ డబ్ల్యూ పెయింట్స్ 'రంగోన్ కా ఖేల్ 2.0'




ముంబై - భారతదేశంలోని ప్రముఖ పర్యావరణ అనుకూల పెయింట్స్ కంపెనీ మరియు 24 బిలియన్ల %జీ%జెఎస్ డబ్ల్యూగ్రూప్లో భాగమైన జెఎస్ డబ్ల్యూపెయింట్స్ ఐపిఎల్ 2025 - రంగోన్ కా ఖేల్ 2.0 కోసం కొత్త ప్రచారాన్ని ప్రారంభించేందుకు సిద్ధంగా ఉంది. మునుపటి ప్రచారం యొక్క విజయాన్ని ఆధారంగా చేసుకుని, కొత్త ఎడిషన్ రంగు, సమాజ స్ఫూర్తి మరియు దిగ్గజ ముఖాల కలయికతో సినిమాటిక్ మరియు వేడుకల అనుభవాన్ని ఎలివేట్ చేసింది. పిల్లల గుంపు మధ్య జరిగే గల్లీ క్రికెట్ మ్యాచ్తో ఈ చిత్రం సుపరిచితమైన గమనికతో ప్రారంభమవుతుంది. క్రికెట్ దిగ్గజాలు సునీల్ గవాస్కర్, మిథాలీ రాజ్ అనూహ్య రాకతో మ్యాచ్ ఉత్కంఠ రేపుతోంది. తదుపరిది పరివర్తన యొక్క దృశ్యమాన దృశ్యం. 'రంగోన్ కా ఖేల్ హై' అనే గీతం హృదయ స్పందనతో రంగులతో పొరుగు ప్రాంతాలను తిరిగి పెయింట్ చేయడానికి పిల్లలు, పెద్దలు మరియు క్రికెట్ చిహ్నాల కలయికను ఈ చిత్రం సంగ్రహిస్తుంది. జెఎస్ డబ్ల్యూ పెయింట్స్ యొక్క విభిన్న శ్రేణి నుండి ప్రేరణ పొందిన ఈ గీతం ఆనందం, ఐక్యత మరియు గేమ్ను నిజంగా అద్భుతమైనదిగా చేసే భావోద్వేగాల స్ఫూర్తిని కలిగి ఉంటుంది. , జెఎస్ డబ్ల్యూ పెయింట్స్ జాయింట్ ఎండి- సిఈఓ సుందరేశన్ మాట్లాడుతూ, "క్రికెట్ ఈరోజు రంగులు మరియు భావోద్వేగాల ఉత్సాహభరితమైన పండుగ. 'రంగోన్ కా ఖేల్ 2.0'తో మేము ఈ సారాంశాన్ని సంగ్రహించడమే లక్ష్యంగా పెట్టుకున్నాము, మిలియన్ల మంది క్రికెట్ అభిమానులతో మా అనుబంధాన్ని బలోపేతం చేస్తామన్నారు.

## అమెజాన్ ఇండియాతో ఇండియా ఎస్ఎంఈ ఫోరం ఒప్పందం



భారత ప్రభుత్వ ఎంఎస్ఎంఈ మంత్రిత్వ శాఖ సహకారంతో, ఇండియా ఎస్ఎంఈ ఫోరం అమెజాన్ ఇండియాతో కలిసి విక్రేతలకు బిఐఎస్ ప్రమాణాలు మరియు సంబంధిత సమ్మతులపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక ప్రచారాన్ని ప్రారంభించింది. ఇటీవల వెలువడిన వార్తా నివేదికలు విక్రేతల్లో బిఐఎస్ ప్రమాణాలపై స్పష్టతలేమి మరియు అవగాహన లోపం ఉన్నట్లు పేర్కొన్న నేపథ్యంలో, ఈ ప్రచారం పూర్తి బాధ్యతను స్వీకరిస్తూ, భారతదేశ విక్రేత పర్యావరణ వ్యవస్థలో విద్యా మరియు అవగాహనను పెంపొందించేందుకు ప్రయత్నిస్తోంది. ఇండియా ఎస్ఎంఈఫోరం యొక్క బి2సి విభాగమైన ఫోరం ఫర్ ఇంటర్నెట్ రిటైలర్స్, సెల్లర్స్ & ట్రేడర్స్ ఆధ్వర్యంలో నడిపించే ఈ కార్యక్రమం, ఎంఎస్ఎంఈల సామర్థ్యాన్ని పెంపొందించడమే లక్ష్యంగా పెట్టుకుంది. ఇందులో వర్క్షాపులు, రంగాలవారీగా వెబ్నార్లు, విద్యాపరమైన చిత్రాలు, షార్ట్ వీడియోలు, ప్రాక్టికల్ కంటెంట్ మరియు హెల్ప్లైన్ ద్వారా ప్రత్యక్ష మద్దతు వంటి చర్యలు భాగంగా ఉంటాయి.
ఎంటర్ప్రైజ్ మాటర్స్ పేరిట నిర్వహిస్తున్న సెక్టోరల్ వెబినార్ సిరీస్ ఒక విశిష్ట వేదికగా నిలుస్తోంది, ఇది వ్యవస్థాపకులు మరియు విధాన రూపకర్తల మధ్య ఎంఎస్ఎంఈలు ఎదుర్కొంటున్న సవాళ్లు మరియు కీలక సమస్యలపై చర్చలకు దారితీస్తుంది. ఇండియా ఎస్ఎం ఈ ఫోరం అధ్యక్షుడు వినోద్ కుమార్ నేతృత్వంలో జరిగిన ఈ సదస్సులో, బిఐఎస్ సమ్మతి మరియు భద్రతా ప్రమాణాల ప్రాముఖ్యతపై పరిశ్రమ నిపుణులు, విక్రేతలు, తయారీదారులు ఏకవేదికపై కలసి చర్చించారు. ఈ సందర్భంగా, నియంత్రణలకు అనుగుణంగా ఉండేందుకు అనుసరించాల్సిన ఉత్తమ పద్ధతులు, తాజా నియంత్రణ నవీకరణలు, అలాగే కస్టమర్ ట్రస్ట్ మరియు భద్రతా పరంగా విక్రేతల పాత్రపై విశ్లేషణ జరిగింది. అంతేకాక, భారత్లో వేగంగా అభివృద్ధి చెందుతున్న డిజిటల్ వాణిజ్య పర్యావరణంలో విక్రేతలు మరియు నియంత్రణ సంస్థల మధ్య సమన్వయాన్ని మెరుగుపరచే మార్గాలను ఈ సెషన్లో పరిశీలించారు.
ఇండియా ఎస్ఎంఈ ఫోరం ప్రెసిడెంట్, వినోద్ కుమార్ మాట్లాడుతూ "చిన్న వ్యాపారాలు సరైన జ్ఞానం, సరైన సాధనాలు పారదర్శకతతో ముందు కుసాగి అభివృద్ధి చెందేలా చేయడమే మా ప్రధాన లక్ష్యం. అవసరమైన ఫార్మాలిటీలపై మా సభ్యులకు సరైన అవగాహన కల్పించేందుకు అమెజాన్ ఇండియాతో మా భాగస్వామ్యాన్ని హర్షంగా స్వాగతిస్తున్నాము. ఈ సెషన్లు విక్రేతలు, పరిశ్రమ నాయ కులు మరియు నియంత్రణ సంస్థల మధ్య పరస్పర అవగాహనను పెంపొందించేందుకు ఒక విలువైన వేదికగా నిలవనున్నాయి." అన్నారు.

## రెమిడియం లైఫ్ కేర్ విస్తరణ కోసం రూ.49.19 కోట్ల రైట్స్ ఇష్యూ




ఫార్మాస్యూటికల్ ఇంటర్మీడియెట్స్, స్పెషాలిటీ కెమికల్స్ తయారీ సంస్థ రెమెడియం లైఫ్ కేర్ లిమిటెడ్ (బీఎస్ ఈ: 539561) ప్రతిపాదిత రైట్స్ ఇష్యూకు బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ ఈ) నుంచి ఆమోదం లభించిందని ప్రకటించింది. ప్రస్తుత వాటాదారుల నుంచి వృద్ధి మూలధనాన్ని సమీకరించడానికి, దాని ఆర్థిక పునాదిని మరింత బలోపేతం చేయడానికి మరియు తయారీ విస్తరణ, ఉత్పత్తి అభివృద్ధి మరియు ప్రపంచ మార్కెట్ వ్యాప్తితో సహా దాని వ్యూహాత్మక కార్యక్రమాలకు మద్దతు ఇవ్వడానికి ఈ ఆమోదం మార్గం సుగమం చేస్తుంది.'బీఎస్ఈ నుంచి లభించిన ఈ ఆమోదం మా ప్రయాణంలో ఒక ముఖ్యమైన మైలురాయి. బాధ్యతాయుతంగా, సుస్థిరంగా మా కార్యకలాపాలను పెంచుకుంటూ వాటాదారుల విలువను పెంచడానికి మేము కట్టుబడి ఉన్నాము" అని రెమిడియం లైఫ్ కేర్ లిమిటెడ్ హోల్ టైమ్ డైరెక్టర్ ఆదర్శ్ ముంజాల్ అన్నారు.రెమెడియం లైఫ్ కేర్ కు అంతర్జాతీయ మార్కెట్లలో మంచి ఆదరణ లభిస్తున్న తరుణంలో రైట్స్ ఇష్యూ రావడం గమనార్హం. ఫిబ్రవరి 2025 లో, కంపెనీ యుకెకు చెందిన ప్రముఖ ఫార్మాస్యూటికల్ డిస్ట్రిబ్యూటర్తో రూ .182.7 కోట్ల విలువైన బహుళ సంవత్సరాల ఎగుమతి ఒప్పందాన్ని పొందింది. యాంటీ ఇన్ఫెక్టివ్స్, కార్డియోవాస్క్యులర్, సిఎన్ఎస్ మరియు ఆంకాలజీ-సపోర్టివ్ డ్రగ్స్ వంటి కీలక చికిత్సా విభాగాలలో పెరుగుతున్న ప్రపంచ డిమాండ్ను క్యాష్ చేసుకోవడానికి కంపెనీ బాగా సిద్ధంగా ఉంది.

## వర్ల్ పూల్ కన్వర్టిబుల్ రిఫ్రిజిరేటర్




వర్ల్ పూల్ కార్పొరేషన్ అనుబంధ సంస్థ, గృహోపకరణాలలో అగ్రగామి వర్ల్పూల్ ఆఫ్ ఇండియా, రిఫ్రిజిరేషన్ టెక్నాలజీలో గణనీయమైన టెక్నాలజీ అప్గ్రేడ్ను, అత్యుత్తమ ఆవిష్కరణ- భారతదేశపు వేగవంతమైన కన్వర్టిబుల్ రిఫ్రిజిరేటర్ను అందుబాటులోకి తీసుకువచ్చామని సగర్వంగా ప్రకటించింది. వర్ల్పూల్ ఇంటెలిఫ్రెష్ ప్రో శ్రేణి టాప్ మౌంట్ (ఫ్రాస్ట్-ఫ్రీ) రిఫ్రిజిరేటర్లు అదనపు ఆహారాన్ని స్టోర్ చేసుకునేందుకు తెలివైన మార్గాన్ని అందిస్తాయి-ఇది దాని ఫ్రీజర్ను కేవలం 10 నిమిషాల్లోనే ఫ్రిజ్గా మారుస్తుంది!
నేటి తరం వినియోగదారులు స్మార్ట్, సమయం ఆదా చేసే పరిష్కారాలను కోరుకుంటున్నారు. రిఫ్రిజిరేటర్ల ప్రపంచంలో, కన్వర్టిబిలిటీ అనేది తప్పనిసరిగా కలిగి ఉండవలసిన తాజా అవసరంగా మారింది. కానీ, వాస్తవ ప్రపంచంలో వేగం అనేది నిజంగా ముఖ్యమైనది. మీరు కిరాణా సామాగ్రిని స్టోర్ చేసుకుంటున్నా, పండగ వేడుకలకు సిద్ధమవుతున్నా, లేదా చివరి నిమిషంలో వచ్చే అతిథులు ఉండేందుకు వసతి కల్పిస్తున్నా, ఫ్రీజర్-టు-ఫ్రిజ్లి మార్పిడికి గంటల తరబడి వేచి ఉండటం ఇకపై ఒక ఎంపిక కాదు. వినియోగదారుల అభిప్రాయాల నుంచి ప్రేరణ పొందిన వర్ల్పూల్, టాప్-మౌంట్ ఫ్రాస్ట్-ఫ్రీ రిఫ్రిజిరేటర్ల ఇంటెలిఫ్రెష్ ప్రో శ్రేణిని మెరుగుపరిచింది. దీనితో ఫ్రీజర్ 10 నిమిషాల కన్నా తక్కువ సమయంలోనే ఫ్రిజ్గా మారుతుంది- తక్షణమే అదనపు స్టోరేజ్ స్థలాన్ని అందిస్తుంది!
భారతదేశంలో అత్యంత వేగవంతమైన కన్వర్టిబుల్ శ్రేణి అయిన ఇంటెలిఫ్రెష్ ప్రో టాప్ మౌంట్ రిఫ్రిజిరేటర్లకు టెక్నాలజీ అప్గ్రేడ్ గురించి వర్ల్పూల్ ఆఫ్ ఇండియా వైస్ ప్రెసిడెంట్-మార్కెటింగ్ నకుల్ తివారీ మాట్లాడుతూ, "ఇంటెల్లిఫ్రెష్ ప్రో శ్రేణి కన్వర్టిబుల్ టాప్ మౌంట్ (ఫ్రాస్ట్-ఫ్రీ) రిఫ్రిజిరేటర్లను ఫ్రీజర్ నుంచి ఫ్రిజ్కు తక్షణ మార్పిడిని అందించేందుకు మేము ఉత్సాహంగా ఉన్నాము! భారతదేశంలో అత్యంత వేగవంతమైన కన్వర్టిబుల్ రిఫ్రిజిరేటర్ ఇప్పుడు మరింత ఎక్కువ సౌలభ్యం, బహుముఖ ప్రజ్ఞను అందిస్తుంది. ఈ అప్గ్రేడ్ వర్ల్పూల్ ఆవిష్కరణను వినియోగదారు-కేంద్రీకృత పరిష్కారాలను అందించడంలో కొనసాగుతున్న నిబద్ధతను ప్రతిబింబిస్తుంది" అని వివరించారు.

## వైబ్రంట్ బిల్డ్ కాన్ 2025 ప్రారంభం




విశాఖపట్నం: వైబ్రంట్ బిల్డ్ కాన్ 2025 యొక్క గ్రాండ్ ప్రారంభోత్సవాన్ని జు న్యూఢిల్లీలోని ప్రతిష్టాత్మక యశోభూమి కన్వెన్షన్ సెంటర్లో కేంద్ర వాణిజ్య %డ% పరిశ్రమల మంత్రి పీయూష్ గోయల్, వైబ్రంట్ బిల్డాన్ బ్రాండ్ అంబాసిడర్ సునీల్ శెట్టితో కలిసి ప్రారంభించారు. "వన్ నేషన్, వన్ ఎక్స్పో" అనే థీమ్తో జరిగిన ఈ మెగా ఈవెంట్, అన్ని నిర్మాణ సామగ్రిని ఒకే పైకప్పు కిందకు తీసుకువచ్చే మొట్టమొదటి చొరవ మరియు 2025 ఏప్రిల్ 16 వరకు కొనసాగుతుంది.
నిర్మాణ మరియు నిర్మాణ సామగ్రి రంగంలో అద్భుతమైన పెరుగుదలను ప్రదర్శిస్తూ, సిరామిక్ %డ% బిల్డింగ్ మెటీరియల్స్ రంగం 2024లో భారతదేశ జీడీపీ కి 9 శాతం దోహదపడిందనీ అన్నారు. దేశవ్యాప్తంగా 51 మిలియన్ల ఉద్యోగాలను కల్పించిందన్నారు. క్యాప్ ఎక్సెల్ కింద భవన %డ% నిర్మాణ రంగం నుండి ఎగుమతులు 2023 24లో యూ ఎస్ 11.13 బిలియన్లకు చేరుకోవడం ఐదు సంవత్సరాలలో 7.27 శాతం స్థిరమైన సిఏజీఆర్ తో, భారతదేశం ప్రపంచ శక్తి కేంద్రంగా తన స్థానాన్ని సుస్థిరం చేసుకుంటోందన్నారు. భారతదేశంలో నిర్మాణ పరిశ్రమ 2024 2033 మధ్య 6 శాతం సి ఏ జి ఆర్ కంటే ఎక్కువ వృద్ధి చెందుతుందని అంచనా వేయబడిందన్నారు.

## ఘనంగా ఉమెన్ ఆఫ్ ఇంపాక్ట్ 2025



హైదరాబాద్ నగరానికి చెందిన ట్రింప్స్ ఆఫ్ టాలెంట్ సంస్థ ఉమెన్ ఆఫ్ ఇంపాక్ట్ 2025 అవార్డులను విజయవంతంగా నిర్వహించింది, ఇది ఏప్రిల్ 12వ తేదీ రాత్రి హైదరాబాద్లోని హైటెక్ సిటీలోని అవసా హోటల్లో జరిగిన వేడుక, విజయం, నాయకత్వం మరియు సామాజిక మార్పును పునర్నిర్వచిస్తున్న విభిన్న పరిశ్రమలలో మహిళా నాయకుల అసాధారణ విజయాలను గుర్తించింది.ఈ కార్యక్రమంలో వ్యాపారం, సాంకేతికత, కళలు మరియు సామాజిక ప్రభావం నుండి స్ఫూర్తిదాయకమైన వ్యక్తుల శ్రేణి ప్రదర్శించబడింది. కేవలం అవార్డుల ప్రదానోత్సవం కంటే, సాయంత్రం కథ చెప్పడం మరియు ప్రేరణతో నిండి ఉంది, భారతదేశం మరియు అంతకు మించి భవిష్యత్తును రూపొందించడంలో మహిళలు పోషించే డైనమిక్ పాత్రలను హైలైట్ చేసింది.
ఈ వేడుకకు అమ్మ ఫౌండేషన్కు ప్రాతినిధ్యం వహిస్తున్న ఒక విశిష్ట సామాజిక ప్రభావ నాయకురాలు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తెలంగాణ అంతటా అర్థవంతమైన మార్పును నడిపించడంలో ఆమె నిబద్ధత మరియు సమాజాలను సాధికారపరచడంలో మరియు మహిళల నేతృత్వంలోని చొరవల కోసం వాదించడంలో ఆమె అంకితభావం కోసం ఈ వ్యక్తి ఎంతో గౌరవించబడ్డాడు. ఈ కార్యక్రమంలో ప్రముఖ ఫ్యాషన్ డిజైనర్ మరియు వెల్నెస్ అంబాసిడర్ శ్రీమతి శిల్పా రెడ్డి కూడా పాల్గొన్నారు, ఆమె సరిహద్దులను ఛేదిస్తూ దేశవ్యాప్తంగా మహిళల ఉన్నత జీవిత ప్రయాణం కొనసాగుతోందని ఆశాభావం వ్యక్తం చేశారు.
అదనంగా, గౌరవ అతిథులుగా ప్రముఖ సినీ నటుడు బబ్లూ పృథ్వీరాజ్, ఇన్ఫోసిస్ ఫౌండేషన్ అధిపతి మనీషా సాబూ, అబైరో క్యాపిటల్ సలహాదారు మహంకాళి శ్రీనివాస్ రావు మరియుజిఈడియు గ్లోబల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ ఫిరోజ్ సైట్ ఉన్నారు. వివిధ రంగాలలో గణనీయమైన ప్రభావాలను చూపుతున్న మహిళలకు సమిష్టి మద్దతును వారి ఉనికి నొక్కి చెప్పింది.

## ఏసీ సెగ్మెంట్‌లో శాంసంగ్ వృద్ధి




గురుగ్రామ్, : భారతదేశపు అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ శాంసంగ్ తన ఎయిర్ కండీషనర్ల అమ్మకాలు జనవరి మరియు మార్చి, 2025 మధ్య 2 రెట్లు పెరిగాయని, పరిశ్రమ వృద్ధిని 20-25% అధిగమించిందని తెలిపింది. పరిశ్రమ-ప్రముఖ వృద్ధి దేశంలో మొదటి త్రైమాసికంలో శాంసంగ్ 10% మార్కెట్ వాటాను పొందడంలో సహాయపడింది.

## జీ తెలుగులో డ్రామా జూనియర్స్ సీజన్ 8




హైదరాబాద్: తెలుగు ప్రేక్షకులకు ఎప్పటికప్పుడు సరికొత్త కార్యక్రమాలని అందిస్తూ వినోదం పంచుతున్న ఛానల్ జీ తెలుగు. చిన్నారుల్లోని ప్రతిభను వెలికితీస్తూ ప్రేక్షకాదరణతో విజయవంతంగా 7 సీజన్లు పూర్తి చేసుకున్న జీ తెలుగు డ్రామా జూనియర్స్ కొత్త సీజన్ 8 ఏప్రిల్ 12న, ప్రారంభం ప్రతి శనివారం రాత్రి 9 గంటలకు, మీ జీ తెలుగులో!
సంవత్సరాల నుంచి ప్రేక్షకుల హృదయాలను గెలుచుకున్న డ్రామా జూనియర్స్ 8వ సీజన్తో మరోసారి ప్రేక్షకులకు వినోదం పంచేందుకు సిద్ధమైంది. తెలంగాణ మరియు ఆంధ్ర ప్రదేశ్లోని పిల్లల్లో దాగున్న నటనా ప్రతిభను వెలికి తీసే ఉద్దేశ్యంతో కొత్త సీజన్ని ప్రారంభిస్తోంది. ఈ షో ను ఎవర్గ్రీన్ ఎనర్జిటిక్ యాంకర్ సుధీర్ హోస్ట్ చేయనున్నారు. పిల్లల స్కిట్లకీ, సుధీర్ కామెడీ పంచులు, టైమింగ్ తోడైతే ప్రేక్షకులు కడుపుబ్బా నవ్వడం ఖాయం.
ప్రతిభ గల చిన్నారులను మరింత ప్రోత్సహించి వారిని ఆశీర్వదించేందుకు ప్రముఖ దర్శకుడు అనిల్ రావిపూడి, నటి రోజా న్యాయనిర్ణేతలుగా వ్యవహరించనున్నారు. వరుస హిట్ సినిమాలతో సక్సెస్ఫుల్ డైరెక్టర్ గా రాణిస్తున్న అనిల్ రావిపుడి జీ తెలుగు డ్రామా జూనియర్స్ 8 షో ద్వారా బుల్లితెరపై మొదటిసారిగా న్యాయనిర్ణేతగా వ్యవహరిస్తూ చిన్నారుల బంగారు భవిష్యత్తుకు సూచనలు, సలహాలు ఇవ్వనున్నారు. ఇక, డ్రామా జూనియర్స్ సీజన్ 8 గ్రాండ్ లాంచ్ ఎపిసోడ్ ముఖ్య అతిథులుగా ప్రముఖ నటులు జగపతి బాబు, ఆమని హాజరై చిన్నారుల్లో మరింత ఉత్సాహం నింపనున్నారు. వీళ్ళ నటనా ప్రతిభ కనబరిచే అద్భుతమైన ప్రదర్శనలు, సరదా సంభాషణలతో డ్రామా జూనియర్స్ సీజన్ 8 ఘనంగా ప్రారంభం కానుంది.ఇక, ఈ సీజన్లో పాల్గొనే చిన్నారులు రెండు జట్లు బాయ్స్ టీమ్, గర్ల్స్ టీమ్ గా తలపడనున్నారు. గర్ల్స్ టీమ్ కి యాంకర్ లాస్య, బాయ్స్ టీమ్ కి త్రినయని సీరియల్ తో జీ తెలుగు ప్రేక్షకులను అలరించిన నయని మెంటర్లుగా వ్యవహరిస్తున్నారు. మెంటర్ల సారథ్యంలో అలరించే స్కిట్స్ తో అంతులేని వినోదం పంచే ఈ కార్యక్రమాన్ని జీ తెలుగు వేదికగా ప్రతి శనివారం మీరూ తప్పకుండా చూడండి! చిన్నారుల ప్రతిభను వెలికితీసే డ్రామా జూనియర్స్ సీజన్ 8.. ప్రతి శనివారం రాత్రి 9 గంటలకు, మీ జీ తెలుగులో మాత్రమే!

## కోవెంట్రీ యూనివర్శిటీ గ్రూప్ తో గీతం ఒప్పందం




కావెంట్రీ యూనివర్శిటీ గ్రూప్ మరియు గాంధీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ భారతదేశం మరియు యుకె రెండింటిలోనూ విద్యాపరమైన సహకారాన్ని పెంపొందించడానికి, పరిశోధనలను మెరుగుపరచడానికి మరియు గ్లోబల్ లెర్నింగ్ అవకాశాలను సృష్టించడానికి సహకార ఒప్పందంపై సంతకం చేశాయి. ఈ సహకారం రెండు ప్రముఖ సంస్థల మధ్య సంబంధాలను బలోపేతం చేయడానికి మరియు ఆవిష్కరణ మరియు విజ్ఞాన మార్పిడికి కొత్త మార్గాలను అన్‌లాక్ చేయడానికి ఒక ప్రధాన దశను సూచిస్తుంది.ఈ ఒప్పందం డ్యూయల్ డిగ్రీ పీహెచ్‌డీ ప్రోగ్రామ్‌ను సృష్టిస్తుంది, ఇది డాక్టోరల్ స్కాలర్‌లను రెండు సంస్థలలో విస్తరించి ఉన్న ప్రపంచవ్యాప్తంగా అనువర్తిత పరిశోధన నెట్‌వర్క్‌లో అనుసంధానిస్తుంది. ఈ చొరవ ద్వారా, విద్యార్థులు గీతం మరియు కోవెంట్రీ యూనివర్శిటీ ఫ్యాకల్టీ సంయుక్త పర్యవేక్షణ నుండి ప్రయోజనం పొందుతారు, ప్రపంచ స్థాయి పరిశోధనా అవస్థాపన, పరిశ్రమల సహకారాలు మరియు రెండు దేశాలలో నిధుల అవకాశాలను పొందవచ్చు. .
గీతం ప్రో-వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కెఎన్ ఎస్ ఆచార్య, ఒప్పందం యొక్క వ్యూహాత్మక ప్రాముఖ్యతను నొక్కిచెప్పారు, "ప్రభావవంతమైన పరిశోధనలను నడిపించే అర్థవంతమైన ప్రపంచ భాగస్వామ్యాలను ఏర్పరచడానికి గీతం కట్టుబడి ఉంది. కోవెంట్రీ విశ్వవిద్యాలయంతో ఈ సహకారం కేవలం విద్యాపరమైన మార్పిడి మాత్రమే కాదు, ప్రపంచంలోని అత్యంత సవాళ్లను అభివృద్ధి చేయడంలో మన పరిశోధనల బలానికి ఒక బ్లూప్రింట్. పరిపూరకరమైన నైపుణ్యాన్ని పెంపొందించడం ద్వారా, మేము మా విద్వాంసులు మరియు అధ్యాపకులకు డైనమిక్, ఇంటర్ డిసిప్లినరీ ప్లాట్‌ఫారమ్‌తో ఆవిష్కరణ మరియు సామాజిక పరివర్తనను ప్రోత్సహిస్తా మన్నారు బెంగుళూరులో జరిగిన సంతకాల కార్యక్రమంలో రెండు సంస్థల నుండి ముఖ్య విద్యావేత్తలు పాల్గొన్నారు,

# షేక్ హసీనాపై మరోసారి అరెస్టు వారెంటు..!

ఢాకా : బంగ్లాదేశ్ మాజీ ప్రధానమంత్రి షేక్ హసీనాపై అక్కడి న్యాయస్థానం మరోసారి అరెస్టు వారెంట్ జారీ చేసింది. అధికారాన్ని దుర్వినియోగం చేసి అక్రమంగా భూమిని స్వాధీనం చేసుకున్నారంటూ హసీనాతో పాటు ఆమె సోదరి రెహనా, మరికొందరిపై ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలోనే ఆదివారం అరెస్టు వారెంట్ జారీ అయింది.హసీనాతో పాటు ఆమె సోదరి, బ్రిటీష్ ఎంపీ తులిప్ రిజ్వానా సిద్ధిక్, మరో 50 మంది అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారంటూ అవినీతి నిరోధక కమిషన్ ఆరోపిస్తూ బంగ్లాదేశ్ కోర్టులో పిటిషన్ ఛార్జిషీట్లు చేసింది. వీటిని పరిశీలించిన న్యాయస్థానం.. అరెస్టు వారెంట్ జారీ చేసినట్లు మీడియా కథనాలు పేర్కొన్నాయి. తదుపరి విచారణను కోర్టు ఏప్రిల్ 27కు వాయిదా వేసింది. ఇదిలా ఉండగా.. అక్రమంగా నివాస స్థలాన్ని స్వాధీనం చేసుకున్నారని ఆరోపిస్తూ షేక్ హసీనా, ఆమె కుమార్తె సైమా వాజెద్ పుతుల్, మరో 17 మందిపై బంగ్లాదేశ్ కోర్టు ఇటీవల అరెస్టు వారెంటును జారీ చేసింది. రాజధాని శివారులోని పుర్బాచల్ ప్రాంతంలో ప్రభుత్వ అధీనంలో ఉన్న భూమి లీజుకు సంబంధించిన అభియోగంపైనా ఏసీసీ తన దర్యాప్తు నివేదికను కోర్టుకు సమర్పించింది. మాజీ ప్రధానమంత్రి, ఆమె కుటుంబ సభ్యులకు ఢాకాలో గృహ సౌకర్యాలు ఉన్నా.. నివాస స్థలాన్ని స్వాధీనం చేసుకున్నారని ఏసీసీ ఆరోపించింది. అయితే.. నిందితులు పరారీలో ఉన్నందున ఢాకా మెట్రోపాలిటన్ సీనియర్ స్పెషల్ జడ్జి జాకీర్ హొస్సేన్ గాలిబ్ అరెస్టు వారెంట్ జారీ చేశారు. ఈ క్రమంలో మరోసారి న్యాయమూర్తి తాజా ఆదేశాలు ఇచ్చారు.



# భారత్‌లో ఉగ్రదాడులు జరిగే ఛాన్స్..

**ఇంటెలిజెన్స్ శాఖ హెచ్చరిక.. - కేంద్రం అలర్ట్..!**

న్యూఢిల్లీ : దేశ భద్రతపై మళ్లీ మేఘాలు కమ్ముకున్నాయి. పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాద శక్తులు భారత్‌లో దాడులకు తెగబడే అవకాశాలు ఉన్నాయని నిఘా సంస్థలు హెచ్చరికలు జారీ చేశాయి. ముఖ్యంగా రైల్వే వ్యవస్థ, రద్దీగా ఉండే స్టేషన్లు, నదీమార్గాల్లో ఉగ్రదాడులకు అవకాశం ఉందని అధికారులు వెల్లడించారు. భారత్‌కు ఇటీవల అప్పగించబడిన తహవూర్ హుస్సేన్ రాణా %-% ముంబై 26/11 ఉగ్రదాడులకు మాస్టర్‌మైండ్‌గా భావించబడే వ్యక్తి.. విచారణ కొనసాగుతున్న తరుణంలో ఈ హెచ్చరికలు వెలువడ్డాయి. ఈ నేపథ్యంలో దేశవ్యాప్తంగా అన్ని ప్రధాన రైల్వే స్టేషన్లు, నదీ మార్గాల్లో భద్రతను కట్టుదిట్టం చేయాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

ఇంటెలిజెన్స్ నివేదికల ప్రకారం, ఉగ్రవాదులు రైల్వే గమ్యస్థానాలపై డ్రోన్లు, స్పష్టమైన శక్తివంతమైన ఐఈడీలను ఉపయోగించవచ్చని అంచనా వేస్తున్నారు. రైల్వే శాఖకు ప్రత్యేకంగా హెచ్చరికలు పంపిన ఇంటెలిజెన్స్ బ్యూరో, రద్దీ గల ప్రాంతాల్లో సెక్యూరిటీ పెంచాలని సూచించింది.

అనుమానాస్పద వ్యక్తులు కనిపించినా, డ్రోన్లు గాలిలో కనిపించినా వెంటనే అధికారులు స్పందించాలని స్పష్టంగా పేర్కొన్నారు. కెనడా పౌరసత్వం కలిగిన పాకిస్తాన్ మూలాలున్న తహవూర్ రాణాను అమెరికా నుండి భారత్‌కు అప్పగించిన తరువాత అతడిపై విచారణ కొనసాగుతోంది. ఢిల్లీలోని ఎన్ఐఏ ప్రధాన కార్యాలయంలో 12 మంది అధికారుల బృందం అతన్ని ప్రశ్నిస్తోంది. 2008లో ముంబై దాడులపై అతడి ప్రమేయం, దాడులకు సహకరించిన నెట్వర్క్, పాకిస్తాన్ అధికార యంత్రాంగంతో సంబంధాలపై సుదీర్ఘంగా విచారణ జరుగుతోంది.

తాజా ఇంటెలిజెన్స్ సమాచారం ప్రకారం, భారత్‌లో భయానక వాతావరణం సృష్టించేందుకు పాక్ మద్దతుతో పలు ఉగ్రవాద ముఠాలు ప్రణాళికలు రచిస్తున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా తహవూర్ విచారణతో ఈ కుట్రలపై కీలక సమాచారం వెలుగు చూసే అవకాశం ఉందని నిఘా వర్గాలు భావిస్తున్నాయి.

2008 నవంబర్ 26న ముంబైపై జరిగిన ఉగ్ర దాడి భారత దేశ చరిత్రలో చెరగని ముద్ర వేసింది. పాక్‌కి చెందిన 10 మంది ఉగ్రవాదులు సముద్రమార్గంగా దేశంలోకి ప్రవేశించి, మూడు రోజుల పాటు మారణహోమం సృష్టించారు. తాజ్ హోటల్, ఓబెరాయ్, సీఎస్ఎంటీ లాంటి ప్రదేశాల్లో జరిగిన దాడుల్లో 166 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారు. వీరిలో భద్రతా సిబ్బంది, పోలీస్ ఉన్నతాధికారులు కూడా ఉన్నారు.



**భారత ఫార్మా కంపెనీ గోడౌన్‌పై**

# రష్యా మిస్సైల్ దాడి!



న్యూఢిల్లీ శనివారం తెల్లవారుజామున ఉక్రెయిన్‌లోని కైవ్‌లోని ఒక భారతీయ ఫార్మాస్యూటికల్ కంపెనీ గోడౌన్‌ని రష్యా క్షిపణి ఢీకొట్టిందని భారతదేశంలోని ఉక్రెయిన్ దేశ రాయబార కార్యాలయం ఆరోపించింది భారతదేశంతో 'ప్రత్యేక స్నేహం' ఉందని చెబుతూనే రష్యా ఉక్రెయిన్‌లోని భారతీయ వ్యాపారాలను ఉద్దేశపూర్వకంగా లక్ష్యంగా చేసుకుంటుందని ఆరోపించింది. ధ్వంసమైన గిడ్డంగి ఉక్రెయిన్‌లోని అతిపెద్ద ఫార్మా కంపెనీలలో ఒకటైన కుసుమ్ అనే ఫార్మాస్యూటికల్ కంపెనీకి చెందినది. నివేదికల ప్రకారం, కుసుమ్ హెల్త్‌కేర్ మానవతా ప్రయోజనాల కోసం ఉపయోగించే అవసరమైన వైద్య సామాగ్రిని నిల్వ చేసింది. ఈ కంపెనీ భారతీయ వ్యాపారవేత్త రాజీవ్ గుప్తా యాజమాన్యంలో ఉంది.

"ఈరోజు, ఉక్రెయిన్‌లోని భారతీయ ఔషధ సంస్థ కుసుమ్ గిడ్డంగిని రష్యా క్షిపణి ఢీకొట్టింది. భారతదేశంతో 'ప్రత్యేక స్నేహం' అని చెప్పుకుంటూనే, మాస్కో ఉద్దేశపూర్వకంగా భారతీయ వ్యాపారాలను లక్ష్యంగా చేసుకుంది. పిల్లలు, వృద్ధుల కోసం ఉద్దేశించిన మందులను నాశనం చేస్తోంది" అని ఉక్రెయిన్ రాయబార కార్యాలయం ఎక్స్‌లో తెలిపింది. మరి దీనిపై భారత ప్రభుత్వం ఏ విధంగా స్పందిస్తుందో చూడాలి.



# పాకిస్థాన్‌లో భారీగా బహిష్కరణలు

**8.60 లక్షల మంది అఫ్ఘాన్లు స్వదేశానికి! - 2023 సెప్టెంబరు నుంచి లెక్క ఇదని అంచనా**

న్యూఢిల్లీ: తమ దేశంలో అక్రమంగా నివసిస్తున్న అఫ్ఘానీయులపై పాకిస్థాన్ (%ఖుఎఅర్ఖుఅ%) బహిష్కరణ వేటు వేస్తోంది. 2023 సెప్టెంబరులో తొలిసారి ఈ ప్రక్రియ ప్రారంభించినప్పటినుంచి ఇప్పటివరకు దాదాపు 8.60 లక్షలకుపైగా అఫ్గాన్ శరణార్థులు (%ూటస్రష్ఖుఅ తీవటబస్రవవం%) పాక్ను వీడినట్లు తెలుస్తోంది. వీరిలో దాదాపు ఐదు లక్షల మంది ఖైబర్ పఖ్తుంఖ్వాలోని రెండు సరిహద్దు క్రాసింగ్ల ద్వారా స్వదేశానికి తరలివెళ్లినట్లు పాకిస్థాన్ మీడియా తెలిపింది.దేశంలో అక్రమంగా నివసిస్తున్న అఫ్గాన్ శరణార్థులను దశలవారీగా వారి స్వదేశానికి తిరిగి పంపించేయాలని పాకిస్థాన్ నిర్ణయించింది. ఇందులో భాగంగా 2023లో మొదటి దశ ప్రారంభించింది. సరైన ధ్రువపత్రాలు లేకుండా అక్రమంగా ఉంటున్నవారిని మాత్రమే తొలి దశలో తిరిగి పంపినట్లు పాక్ హోం మంత్రి తలాల్ చౌధరి ఇటీవల తెలిపారు. అంతర్జాతీయ వలసల సంస్థ (ఐఎంవో) వివరాలను ఉటంకిస్తూ స్థానిక మీడియా కథనాల ప్రకారం.. 2023 సెప్టెంబరు 15 నుంచి ఈ ఏడాది ఏప్రిల్ 5 వరకు 8,61,763 మంది స్వదేశానికి తిరిగివెళ్లిపోయారు.అఫ్గాన్ సిటిజన్ కార్డు ఉన్నవారంతా మార్చి 31 నాటికి తమ దేశం విడిచి వెళ్లాలని, లేదంటే బహిష్కరణ వేటు తప్పదని జనవరిలో పాకిస్థాన్ హెచ్చరించిన విషయం తెలిసిందే. తాజాగా వారిని బహిష్కరించే చర్యలను ఏప్రిల్ 1 నుంచి ప్రారంభించింది. దీనికింద ఇప్పటివరకు 16 వేలమందికిపైగా అఫ్గాన్ సిటిజన్ కార్డుదారులు పాకిస్థాన్ను వీడారు. వారిలో 9 వేలమందికిపైగా స్వచ్ఛందంగా వెళ్లిపోగా.. ఆరు వేలమందిపై పాక్ బహిష్కరణ వేటు వేసింది.

**భారత అమ్ములపొదిలో "లేజర్ వెపన్"**

**క్షణాల్లో డ్రోన్లు ఖతం.. వీడియో వైరల్ - ఈ సామర్థ్యం ఉన్న కొద్ది దేశాల సరసన భారత్..**



న్యూఢిల్లీః : భారత అమ్ములపొదిలో మరో కొత్త అస్త్రం చేరింది. లేజర్ డైరెక్టెడ్ వెపన్ , సులభంగా చెప్పాలంటే లేజర్ ఆయుధాన్ని విజయవంతంగా పరీక్షించింది. డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ తయారు చేసిన వ్యవస్థ ముఖ్యంగా "డ్రోన్"లను టార్గెట్ చేస్తుంది. డ్రోన్లను ట్రాక్ చేసి, లేజర్ బీమ్ని ఉపయోగించి టార్గెట్ని నాశనం చేస్తుంది.

ఉక్రెయిన్, ఆర్మేనియా యుద్ధాల్లో డ్రోన్ల ప్రాధాన్యం పెరగడంతో, వీటిని నాశనం చేసే ఆయుధాన్ని భారత్ విజయవంతంగా పరీక్షించింది. ఇది భారత సాయుధ దళాలకు గేమ్ చేంజర్గా మారబోతోంది. కర్నూలులో వెహికల్ మౌంటెడ్ లేజర్ డైరెక్టెడ్ వెపన్ యొక్క ల్యాండ్ వెర్షన్ని DRDO విజయవంతంగా పరీక్షించింది. దీని ద్వారా ఒక ఫిక్స్డ్ వింగ్ UAV అండ్ స్వార్మ్ డ్రోన్లను విజయవంతంగా నాశనం చేసిందని డీఆర్డీఓ ఒక ప్రకటనలో తెలిపింది.

ఇలాంటి లేజర్ ఆయుధాలు కలిగిన అతికొద్ది దేశాల సరసన భారత్ చేరింది. ఇలాంటి లేజర్ ఆయుధం ప్రపంచంలో అమెరికా, రష్యా, చైనాల వద్ద మాత్రమే ఉందని, ఇజ్రాయిల్ కూడా ఇలాంటి సామర్థ్యాలపై పనిచేస్తోందని, ఇలాంటి వ్యవస్థ కలిగిన నాలుగో దేశం లేదా ఐదో దేశం భారత్ అని %ణ=ఞా% చైర్మన్ సమీర్ వి కామత్ చెప్పారు. ఇది ప్రారంభం మాత్రమే అని, మేము అధిక శక్తి మైక్రోవేవ్లు, విద్యుదయస్కాంత పల్స్ వంటి ఇతర హై ఎనర్జీ వ్యవస్థలపై కూడా పనిచేస్తున్నామని వెల్లడించారు.

DEW వ్యవస్థ, సుదూర పరిధిలోని ఫిక్స్డ్ వింగ్ డ్రోన్లను కూల్చివేసింది. మల్టీ డ్రోన్లను అడ్డుకుంది. శత్రువు నిఘా సెన్సార్లు, యాంటెన్నాలను నాశనం చేసింది. మెరుపు వేగంతో దాడి చేయడం, ఖచ్చితత్వం కొన్ని సెకన్లలో లక్ష్యాన్ని నాశనం చేయడం దీని ప్రత్యేకత. రాడార్ ద్వారా లేదా దాని ఇన్బిల్ట్ ఎలక్ట్రో ఆప్టిక్ వ్యవస్థ ద్వారా డ్రోన్లను గుర్తించిన తర్వాత లేజర్ కాంతితో లక్ష్యాన్ని ఛేదిస్తుంది. శక్తివంతమైన కాంతి పుంజాన్ని ఉపయోగించి నాశనం చేయగలదు.

# 30 రోజుల్లో దేశాన్ని వీడండి

**అమెరికా హెచ్చరిక హోమ్ల్యాండ్ సెక్యూరిటీ విభాగం**



వాషింగ్టన్ : అమెరికాలో ఎక్కువకాలం నివసిస్తున్న విదేశీ జాతీయులు తప్పనిసరిగా ప్రభుత్వం వద్ద రిజిస్టర్ చేసుకోవాలని డిపార్ట్మెంట్ ఆఫ్ హోమ్ల్యాండ్ సెక్యూరిటీ హెచ్చరికలు జారీ చేసింది. "అమెరికాలో 30 రోజులకు మించి నివసిస్తున్న వారు కచ్చితంగా ఫెడరల్ గవర్నమెంట్ వద్ద రిజిస్టర్ చేయించుకోవాలి. ఈ నిబంధనను ఉల్లంఘిస్తే.. నేరం కింద పరిగణించి అపరాధ రుసుం, జైలు శిక్షలు విధిస్తారు.అందుకే ఇప్పుడే సొంతంగా వెళ్లిపోండి" అని ఎక్స్లో సందేశం ఉంచింది. "సొంతంగా అమెరికాను వీడటమే ఉత్తమమైన మార్గం. మీ సామాను సర్దుకొని విమానం ఎక్కండి. మీకు ఎటువంటి నేర నేపథ్యం లేకపోతే అమెరికాలో సంపాదించుకొన్న సొమ్మును దాచుకొని బయల్దేరండి" అని హోమ్ల్యాండ్ సెక్యూరిటీ వెల్లడించింది. ఇలాంటి వారు విమాన టికెట్ సొమ్మును భరించలేకపోతే.. రాయితీ ఇచ్చేందుకు అమెరికా ఏర్పాట్లు చేసింది.

ఈ నిబంధనలు పాటించకపోతే తక్షణమే దేశం నుంచి పంపిచేస్తామని పేర్కొంది. అంతేకాదు.. ఫైనల్ ఆర్డర్ అందుకొన్న వారు ఒక్క రోజు అధికంగా ఉంటే రోజుకు 998 డాలర్లు ఫైన్, సొంతంగా వెళ్లిపోకపోతే 1,000 నుంచి 5000 డాలర్ల ఫైన్ విధించనున్నారు. జైలు శిక్షను కూడా విధించే అవకాశం ఉందని. వారికి భవిష్యత్తులో చట్టపరమైన మార్గంలో కూడా అమెరికాలోకి ప్రవేశం లభించదని చెప్పింది.

ఈ నిర్ణయం నేరుగా హెచ్1బీ, విద్యార్థి పర్మిట్లపై ఉండేవారికి వర్తించదు. కానీ, సరైన అనుమతులు లేకుండా అమెరికాలో ఉండిపోయే వారిపై మాత్రం దీనిని కచ్చితంగా అమలు చేయనున్నారు. ఎవరైనా హెచ్1బీ వీసాపై వచ్చి ఉద్యోగం కోల్పోతే.. వారు నిర్ణీత సమయం దాటి అమెరికాలో ఉంటే మాత్రం చర్యలు ఎదుర్కోవాల్సి ఉంటుంది. విద్యార్థి, హెచ్1బీ వీసాదారులు అమెరికా చట్టాలు సూచించిన అన్ని నిబంధనలు కచ్చితంగా పాటించాల్సి ఉంటుంది.



# పేట్రేగుతున్న అల్లరి మూకలు

**పక్క జిల్లాకు ప్రాణభయంతో పారిపోయిన 400 కుటుంబాలు - నది దాటుకుంటూ వెళ్లి స్కూల్లో తలదాచుకున్న బాధితులు**

**బంగాల్లో వక్ఫ్ చట్టం ఆందోళనల్లో 150మంది అరెస్ట్ - హైకోర్టు ఆదేశాల మేరకు బీఎస్ఎఫ్ బలగాల మోహరింపు**

కోల్ కతా వక్ఫ్ సవరణ చట్టాన్ని నిరసిస్తూ బంగాల్లోని ముర్షిదాబాద్ జిల్లాలో జరిగిన హింసాత్మక ఘటనలకు సంబంధించి పోలీసులు ఇప్పటివరకు 150 మందిని అరెస్టు చేశారు. కొత్తగా ఎక్కడా హింసాత్మక సంఘటనలు జరగలేదని పోలీసులు తెలిపారు. ముర్షిదాబాద్ జిల్లాలోని సుతి, ధులియాన్, సంసేర్గంజ్, జంగీపూర్ ప్రాంతాల్లో పరిస్థితి ప్రశాంతంగా ఉందని చెప్పారు. ఆయా ప్రాంతాల్లో నిషేధాజ్ఞలు విధించిన పోలీసులు, హైకోర్టు ఆదేశాల మేరకు %దీూఖీ% బలగాలను కూడా మోహరించారు. ఉన్నతాధికారులు రాత్రంతా ఆయా ప్రాంతాల్లో పర్యటించి పరిస్థితిని సమీక్షించారు.

హింసకు పాల్పడిన నిందితుల కోసం గాలింపు చేపట్టిన పోలీసులు ఆదివారం తెల్లవారుజామున మరో 12 మందిని అరెస్టు చేశారు. వీరితో కలిపి ఇప్పటివరకు అరెస్ట్ చేసిన వారి సంఖ్య 150కి చేరినట్లు సీనియర్ అధికారి తెలిపారు. హింసాత్మక ప్రాంతాల్లో ఇంటర్నెట్ నిలిపివేసినట్లు చెప్పారు. హింసాత్మక ఘటనలపై దర్యాప్తు జరుగుతోందని మరిన్ని అరెస్టులు జరిగే అవకాశం ఉందని వివరించారు.

**400 కుటుంబాలు పక్క జిల్లాకు :** ముర్షిదాబాద్లో హింసాత్మక ఘటనల తర్వాత ఓ వర్గానికి చెందిన వారు భయంతో మరో ప్రాంతానికి తరలివెళుతున్న వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్గా మారాయి. దాదాపు 400 కుటుంబాలు ధులియాన్ నుంచి సమీపంలోని మాల్దా ప్రాంతానికి తరలివెళ్లారని బంగాల్ శాసనసభ విపక్షనేత సువేందు అధికారి ఎక్స్లో పోస్టు చేశారు. బాధితులంతా స్థానిక నదిని దాటుకోని మాల్దా జిల్లాలోని బైస్నాబ్నగర్ ఉన్న ఓ పాఠశాలలో తలదాచుకుంటున్నారని తెలిపారు.

**అమిత్ షాకు లేఖ :** ఓ వర్గంపై క్రమంగా తప్పకుండా దాడులు జరుగుతున్న నేపథ్యంలో బంగాల్, బంగ్లాదేశ్ సరిహద్దుల్లో ఉన్న జిల్లాలను సాయుధ బలగాల ప్రత్యేక అధికారాల చట్టం కింద కల్లోలిత ప్రాంతాలుగా ప్రకటించాలని బీజేపీ ఎంపీ జోతిర్మయి సింగ్, కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు లేఖ రాశారు. మాల్దా, ముర్షిదాబాద్, దక్షిణ 24 పరగణ, నదియా జిల్లాల్లో దాడులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. దాదాపు 86 కుటుంబాలకు చెందిన ఇళ్లు, దుకాణాలను ధ్వంసం చేయడంతో పాటు లూటీ చేశారని ఆరోపించారు. ముర్షిదాబాద్లో శాంతిని నెలకొల్పేందుకు అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయాలని తృణముల్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కాంగ్రెస్ ఎంపీ ఇషా ఖాన్ చౌదరీ ఖాన్ కోరారు. శాంతిని పునరుద్ధరించడానికి అన్ని వర్గాల నాయకులను, పార్టీలను ఏకతాటిపైకి తీసుకరావడం కీలమని అన్నారు.

## సుమీ నగరంపై రష్యా భీకర దాడి

**దాడిలో 21 మంది మృతి**

మాస్కో ఉక్రెయిన్పై రష్యా డ్రోన్లు, క్షిపణులతో విరుచుకుపడుతోంది. ఆదివారం సుమీ నగరంపై రష్యా బాలిస్టిక్ మిస్సైల్ దాడి చేసింది. ఈ దాడిలో కనీసం 21 మంది మరణించగా, 83 మంది గాయపడనట్లు ఉక్రెయిన్ అంతర్గత మంత్రి ఇహోర్ క్లైమెంకో తెలిపారు. ఈ ఏడాది ఉక్రెయిన్లో జరిగిన భయంకరమైన దాడుల్లో ఇది ఒకటి. ఈ దాడిని ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలోడిమిర్ జెలెన్ స్కీ ఖండించారు. రష్యాపై కఠిన చర్యలు తీసుకోవాలని అంతర్జాతీయ సమాజానికి పిలుపునిచ్చారు."కేవలం దుష్టులు మాత్రమే ఇలా ప్రవర్తించగలరు. సామాన్య ప్రజల ప్రాణాలు తీస్తున్నారు" అని ఆయన సోషల్ మీడియాలో రాశారు. దాడిలో నేలపై పడి ఉన్న శవాలు, దెబ్బతిన్న బస్సులు, కార్లను చూపించే ఫోటోలను పోస్ట్ చేశారు. దాడి జరిగినప్పుడు బాధితులు వీధిలో, వాహనాల్లో, భవనాల్లో ఉన్నట్లు అంతర్గత మంత్రి చెప్పారు. ముఖ్యమైన చర్చి పండగ రోజున ఉద్దేశపూర్వకంగా దాడి చేసినట్లు ఉక్రెయిన్ ఆరోపించింది. ఉక్రెయిన్ సెంటర్ ఫర్ కౌంటర్ డిసైన్ఫర్మేషన్ను నిర్వహిస్తున్న భద్రతా అధికారి ఆండ్రీ కోవెలెంకో, అమెరికా రాయబారి స్టీవ్ విట్కాఫ్ మాస్కోను సందర్శించిన తర్వాత ఈ దాడి జరిగింది. ఉక్రెయిన్ శాంతి కోసం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రత్యేక రాయబారి వెట్కాఫ్ సెయింట్ పీటర్స్బర్గ్లో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్తో సమావేశయ్యారు. ఆదివారం రష్యా దాడి తర్వాత జెలెన్స్కీ దీనిని ఉగ్రవాదంగా అభివర్ణించారు. రష్యాకు వ్యతిరేకంగా అమెరికా, యూరప్ కఠినంగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. రష్యా సరిగ్గా ఇలాంటి ఉగ్రవాదాన్ని కోరుకుంటోందని, యుద్ధాన్ని పెంచుతోందని, దురాక్రమణదారుడిపై ఒత్తిడి లేకుండా, శాంతి అసాధ్యమని జెలెన్స్కీ అన్నారు.

**స్కన్ థోర్ప్ స్టీల్ ప్లాంట్ ను కాపాడేందుకు**

# నడుం బిగించిన బ్రిటన్ సర్కార్

**యూకేలో కంపెనీని నియంత్రణను తమ ఆధీనంలోకి తీసుకోవాలని నిర్ణయం - ఇప్పటికే మూతపడే స్థితికి చేరిన స్టీల్ ప్లాంట్**

**చైనా సంస్థ నుంచి ప్రభుత్వం చేతికి వెళ్లనుంది - బిల్లుపై రాజు ఆమోదముద్ర వేయటమే తరువాయి**

వాషింగ్టన్ : ఓ స్టీల్ ప్లాంట్ను కాపాడేందుకు యూకే పార్లమెంట్ అసాధారణ సమావేశం నిర్వహించింది. ఆ దేశంలో చైనా సంస్థ జింగే ఆధీనంలో లింకన్షైర్లో ఉన్న స్కన్థోర్ప్ స్టీల్ ప్లాంట్ మూతపడే స్థితికి చేరింది. యూకేలో నిర్మాణ రంగంలో వాడే శ్రేణి ఉక్కును ఉత్పత్తి చేసే ఏకైక ప్లాంట్ ఇదే. ఇది ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటోంది. ఈ నేపథ్యంలో దీని నియంత్రణను ప్రభుత్వం తీసుకొని ఉత్పత్తిని కొనసాగించాలని స్టార్మర్ కార్యవర్గం నిర్ణయించింది. ఈ బిల్లు హౌస్ ఆఫ్ కామన్స్, లార్డ్స్లో ఎటువంటి వ్యతిరేకత లేకుండా ఆమోదం పొందింది.

ఈ అత్యవసర చట్టంతో ప్లాంట్ నియంత్రణ చైనా సంస్థ నుంచి ప్రభుత్వం చేతికి వెళ్లనుంది. ఈ బిల్లుపై రాజు ఆమోదముద్ర వేయాల్సి ఉంది. వాణిజ్య మంత్రి జోనాథన్ రేనాల్డ్స్ చైనా కంపెనీపై తీవ్ర విమర్శలు చేశారు. మంచి ఉద్దేశంతో చర్చలకు రాలేదన్నారు. ఈ కర్మాగారం పనిచేయడానికి అవసరమైన ముడిసరుకు కొనుగోలు కూడా ఆపేసిందని పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితిలో ప్రభుత్వం చూస్తూ కూర్చోదని వెల్లడించారు. ఎటువంటి ఆలోచన లేకుండా కర్మాగారాన్ని కొనసాగిస్తామని చెప్పారు. ఇక ప్రతిపక్షాలు ప్రభుత్వానికి మద్దతు ఇచ్చినా.. తీవ్ర విమర్శలు చేశాయి.

స్కన్థోర్ప్ స్టీల్ ప్లాంట్లో 2,700 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. యూకేలో వర్జిన్ స్టీల్ను తయారు చేసే ఏకైక కర్మాగారం ఇదే. దీనిని భవనాలు, రైల్వే నిర్మాణాల్లో అత్యధికంగా వినియోగిస్తారు. దీనికి రెండు భారీ బ్లాస్ట్ ఫర్నేస్లు ఉన్నాయి. ఇది మూతపడితే.. జీ7 దేశాల్లో ఇటువంటి ప్లాంట్ లేని ఏకైక దేశంగా బ్రిటన్ మిగిలిపోతుంది. వాస్తవానికి ఈ ఫ్యాక్టరీని 2016 టాటాస్టీల్ గ్రేబుల్ క్యాపిటల్ నామమాత్రపు ధరకు విక్రయించేసింది. కొత్త యజమానులు దీనికి బ్రిటీష్ స్టీల్ అనే పేరుపెట్టారు. దీనిని 2019లో చైనా సంస్థ జింగే కొనుగోలు చేసింది.



# 'జై శ్రీరాం' నినదించండి

**మరో వివాదంలో తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్ రవి..**

**విద్యార్థుల్ని "జై శ్రీరాం" నినాదం చెప్పాలని కోరడంపై వివాదం..**

**గవర్నర్ని విమర్శిస్తున్న ప్రభుత్వం, విద్యార్థి సంఘాలు..**

**బిల్లుల విషయంలో ఇటీవల గవర్నర్ తీరుపై సుప్రీంకోర్టు ఆగ్రహం..**



చెన్నైః మూడేళ్లకు పైగా 10 బిల్లును ఆమోదించకుండా ఉన్న తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్ రవిపై ఇటీవల సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. గవర్నర్ ఆమోదం లేకుండానే, దేశ చరిత్రలో తొలిసారిగా బిల్లులు ఆమోదం పొందాయి. ఇదిలా ఉంటే, మరోసారి గవర్నర్ రవి వివాదంలో ఇరుక్కున్నారు. విద్యార్థులను "జైశ్రీరాం" నినాదం చేయాలని కోరడం ఇప్పుడు తమిళనాడులో వివాదంగా మారింది. ఒక కార్యక్రమానికి హాజరైన ఆర్ఎన్ రవి విద్యార్థుల్ని "జైశ్రీరాం" అని నినాదం చేయాలని కోరారనే ఆరోపణలపై వివాదం చెలరేగింది. ఆయన చర్యని ప్రభుత్వంతో పాటు విద్యా సంస్థల నాయకులు ఖండిస్తున్నారు. ఒక విద్యాసంస్థ కూడా ఆయనను పదవి నుంచి తొలగించాలని కోరింది. స్టేట్ ప్లాట్ఫామ్ ఫర్ కామన్ స్కూల్ సిస్టమ్ - తమిళనాడు ఒక ప్రకటనలో.. "మిస్టర్ ఆర్ఎన్ రవి తన పదవీ ప్రమాణాన్ని ఉల్లంఘించారు. రాజ్యాంగాన్ని పాటించడంలో ఆయన దాని ఆదర్శాలను, సంస్థలను గౌరవిం చడంలో విఫల మయ్యారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 159ని ఉద్దేశపూర్వ కంగా ఉల్లంఘించిందుకు తమిళనాడు గవర్నర్ని వెంటనే తొలగించాలి" అని డిమాండ్ చేసింది.సీనియర్ కాంగ్రెస్ నేత శశికాంత్ సెంథిల్ కూడా రవిపై ఎక్స్లో విమర్శలు గుప్పించారు. "సుప్రీంకోర్టు విమర్శల తర్వాత అతను ఇప్పుడు వ్యవస్థల్ని చికాకు పెట్టడానికి విద్యార్థుల్ని జై శ్రీరాం నినదించేలా చేయడం వంటి విన్యాసాలు చేస్తున్నారు, ఆయన నిరాశలో ఉన్నారు. అయినప్పటికీ ఆయన తన ఎజెండాను ముందుకు తీసుకెళ్లడానికి మార్గాలు కనుగొంటారు." అని సెటైర్లు వేశారు. ఇది ప్రజాస్వామ్య సంస్థలను, రాజ్యాంగ సూత్రాలను బలహీనపరిచే అహంకారం, ధిక్కరణల ప్రమాదకరమైన మిశ్రమమని అన్నారు.



# అంబేద్కర్ ప్రసంగాలు..
# దేశ ప్రగతి సూచికలు

**ఆశయాలను ఆచరణలో పెడితే.. మానవుడే మహనీయుడు**

**బహుజన చైతన్యానికి ఊతమిచ్చిన మహానేత**

**ప్రపంచ దేశాలకు దిక్సూచిగా మన రాజ్యాంగం**

**ఇదే బీఆర్ అంబేద్కర్ నమ్మిన సిద్ధాంతం**

**భారత సమాజాన్ని నిరంతరం నడిపిస్తున్న మహాశక్తి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని.. ఆయన భావాలకు మరణం లేదని ఇప్పుడు ప్రతి నోటా వినిపిస్తున్న మాట. ఏప్రిల్ 14వ తేదీన డా. భీమ్రావు అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు నిర్వహించడానికి ఊరూ వాడా సిద్ధమవుతున్నాయి. ఈ సందర్భంగా అంబేద్కర్ జీవితం, చదువు, ఆయన ప్రధానంగా ఏ అంశాలపై పోరాడారనే విషయాలను తెలుసుకుందాం..**

భారత రత్న డా:బి. ఆర్ అంబేద్కర్ గారు తన జీవిత కాలంలో దాదాపు 539 ప్రసంగాలు చేసి బహుజన చైతన్యానికి ఊతమిచ్చాడు. అందులోని ప్రధాన ఘట్టాలలో ప్రధాన ప్రసంగాలు కొన్ని ఈ రోజు తెలుసుకుందాం. అంబేద్కర్ గారు తన తొలి ప్రసంగం మార్చి 9,1924 ముంబాయిలో అద్భుతమైన రెండు ప్రసంగాలు చేసి వాటిని తు. చా తప్పక పాటించి ఈ దేశం గర్వించే నేతగా వెలిగాడు.అందులో మొదటిది "అంగారిన వర్గాల కోసం నా జ్ఞానాన్ని వినియోగిస్తాను". రెండవది, "నా అంధ సమాజానికి నేను ఊతమిచ్చే కర్రగా ఉపయోగ పడతాను."అని చివరి శ్వాసవరకు కొనసాగించాడు.

నవంబర్ 25,1949 న అంబేద్కర్ గారు రాజ్యాంగ సభలో తన చివరి ప్రసంగంలో భారత రాజ్యాంగం యొక్క ప్రాముఖ్యతను మరియు దానిని అమలు చేసే వారి బాధ్యతను ఇలా వివరించారు "రాజ్యాంగం ఎంత మంచిదైనా, దానిని అమలు చేసేవారు సరిగా లేకపోతే అది విఫలమవుతుంది. అదే విధంగా, రాజ్యాంగం సాధారణంగా ఉన్నా, దానిని అమలు చేసేవారు సమర్థులైతే అది విజయవంతమవుతుంది."ఈ ప్రసంగంలో ఆయన రాజకీయ ప్రజాస్వామ్యం మాత్రమే సరిపోదని, సామాజిక ప్రజాస్వామ్యం కూడా అవసరమని నొక్కి చెప్పారు. "స్వాతంత్ర్యం, సమానత్వం, సోదరభావయిఈ మూడు సూత్రాలు ఒక దాని నుండి మరొకటి విడదీయడం వల్ల ప్రజాస్వామ్య లక్ష్యం ఓడిపోతుంది," అని ఆయన హెచ్చరించారు. ఈ సందేశం భారతీయ సమాజంలో ఇప్పటికీ సామాజిక అసమానతలను తొలగించే దిశగా పనిచేయాలనే ఆలోచనను ప్రేరేపిస్తుంది.

1936లో జరిగిన జాతీయ సంస్కరణ సమావేశంలో ఆయన చేసిన "కుల నిర్మూలన" ప్రసంగం ఆయన ఆలోచనలలో అత్యంత శక్తివంతమైనది. ఈ ప్రసంగంలో ఆయన కుల వ్యవస్థను తీవ్రంగా విమర్శించారు: "కులం అనేది సమాజాన్ని విభజించే గోడలు. ఇది సమానత్వాన్ని, సోదరభావాన్ని నాశనం చేస్తుంది. కులాన్ని నిర్మూలించాలంటే హిందూ మత గ్రంథాలను ప్రశ్నించక తప్పదు."అంతే కాక"నా ఆదర్శ సమాజం స్వాతంత్ర్యం, సమానత్వం, సోదరభావంపై ఆధారపడి ఉంది.ఇది ప్రజాస్వామ్యానికి మరో పేరు." ఈ ప్రసంగం కుల వ్యతిరేక ఉద్యమానికి బలమైన బీజం వేసింది.సామాజిక అసమానతలపై 1949 రాజ్యాంగ సభలో ఆయన ఇలా హెచ్చరించారు

"1950 జనవరి 26 నుండి మనం వైరుధ్యాల జీవితంలోకి అడుగు పెడతాం. రాజకీయాల్లో సమానత్వం ఉంటుంది, కానీ సామాజిక, ఆర్థిక జీవితంలో అసమానతలు కొనసాగుతాయి. ఒక మనిషి-ఒక ఓటు అనే సూత్రం రాజకీయాల్లో ఉంటుంది, కానీ సామాజిక, ఆర్థిక జీవితంలో ఒక మనిషి-ఒక విలువ అనే సూత్రాన్ని మనం తిరస్కరిస్తాం. ఈ వైరుధ్యం ఎంతకాలం కొనసాగుతుంది? దీనిని తొలగించకపోతే,అసమానతల తో బాధపడేవారు ఎక్కువవుతారు తిరుగుబాటు చేస్తారు.





### ఆర్థిక సమానత్వం గురించి 1949, రాజ్యాంగ సభలో



"సమాజంలో ఆర్థిక అసమానతలు ఉన్నంత కాలం, రాజకీయ సమానత్వం ఒక భ్రమణమే. ఒక వైపు కొందరు కోట్లు సంపాదిస్తుంటే, మరోవైపు లక్షలాది మంది ఆకలితో అలమటిస్తుంటేఇది ప్రజాస్వామ్యం కాదు."ఆయన సామాజికవాద ఆలోచనలను సమర్థిస్తూ ఇలా అన్నారు: "నేను సామ్యవాదాన్ని విశ్వసిస్తాను, కానీ అది స్వాతంత్ర్యంతో కూడి ఉండాలి. రాష్ట్రం ఆర్థిక వనరులను నియంత్రించాలి, కానీ వ్యక్తుల స్వేచ్ఛను హరించకూడదు." ఈ ప్రసంగం రాజ్యాంగంలో ఆర్థిక న్యాయాన్ని చేర్చడానికి ఆయన చేసిన ప్రయత్నాలను చూపిస్తుంది. ఆయన ఈ ఆలోచనలను రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాల ద్వారా అమలు చేయడానికి కృషి చేశారు.

**కార్మికుల హక్కులపై ప్రసంగం 1943, ఆల్ ఇండియా (ట్రేడ్ యూనియన్ సమావేశం)**

1943లో ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ సమావేశంలో అంబేద్కర్ గారు కార్మికుల హక్కుల ప్రసంగం చాలా ఆకట్టుకుంది . ఆయన ఇలా అన్నారు:"కార్మికులు ఈ దేశ ఆర్థిక వ్యవస్థ యొక్క నడుము. వారు శ్రమ చేస్తారు, కానీ వారి శ్రమకు తగిన గౌరవం, వేతనం లభించడం లేదు. కార్మికులు ఐక్యంగా ఉండి, తమ హక్కుల కోసం పోరాడితేనే సమాజంలో సమానత్వం సాధ్యమవుతుంది."

ఈ ప్రసంగంలో ఆయన కార్మిక వర్గాన్ని బలోపేతం చేయడానికి విద్య, సంఘటన, మరియు చట్టపరమైన రక్షణ అవసరమని నొక్కి చెప్పారు. "కార్మికులు బానిసలుగా కాకుండా, సమాజంలో సమాన భాగస్వాములుగా జీవించాలి. దీనికోసం వారికి గౌరవప్రదమైన జీవనం, సరైన వేతనం, మరియు ఆరోగ్య సంరక్షణ హక్కు కల్పించాలి," అని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందేశం కార్మిక ఉద్యమాలకు ఊతం ఇచ్చింది మరియు ఆయన తర్వాత కార్మిక మంత్రిగా ఉన్నప్పుడు ఈ ఆలోచనలను అమలు చేయడానికి కృషి చేశారు.

**1942లో షెడ్యూల్డ్ కాస్ట్స్ ఫెడరేషన్ సమావేశంలో అంబేద్కర్ గారు రాజకీయ స్వాతంత్ర్యం మరియు సామాజిక స్వాతంత్ర్యం మధ్య తేడాను వివరించారు:**

"రాజకీయ స్వాతంత్ర్యం అనేది విదేశీ పాలన నుండి విముక్తి మాత్రమే. కానీ సామాజిక స్వాతంత్ర్యం అనేది కులం, వర్గం, మరియు లింగం వల్ల వచ్చే అణచివేత నుండి విముక్తి. రాజకీయ స్వాతంత్ర్యం సాధించినా, సామాజిక స్వాతంత్ర్యం లేకపోతే అది అర్థరహితం."

ఆయన ఇంకా ఇలా అన్నారు: "భారతదేశంలో స్వాతంత్ర్యం కోసం పోరాడుతున్నవారు కుల వ్యవస్థను విస్మరిస్తున్నారు. కానీ నేను చెప్తున్నానుకులం ఉన్నంత కాలం ఈ దేశంలో నిజమైన స్వాతంత్ర్యం సాధ్యం కాదు." ఈ ప్రసంగం ద్వారా ఆయన స్వాతంత్ర్య ఉద్యమంలో సామాజిక న్యాయాన్ని కలపాలని పిలుపునిచ్చారు. ఈ ఆలోచన ఆయన రాజ్యాంగ నిర్మాణంలో కూడా ప్రతిబింబించింది.

1955లో భాషా ఆధారిత రాష్ట్రాల పునర్విభజన గురించి అంబేద్కర్ గారు ఇలా అన్నారు: "భాషా ఆధారంగా రాష్ట్రాలను విభజించడం వల్ల సాంస్కృతిక గుర్తింపు బలపడుతుంది, కానీ ఇది జాతీయ ఐక్యతను బలహీనపరచకూడదు. రాష్ట్రాలు విడిపోయినా, ప్రజల హృదయాలు ఒకటిగా ఉండాలి."

అంతే కాక భాషా విభజన ఒక అడుగు మాత్రమే. కానీ కులం, ప్రాంతీయత వంటి విభజనలు కొనసాగితే, ఈ దేశం బలహీనపడుతుంది." ఈ ప్రసంగం ఆయన జాతీయ ఐక్యతపై ఉన్న నమ్మకాన్ని మరియు సామాజిక సమస్యలను పరిష్కరించాలనే ఆలోచనను చూపిస్తుంది.



**విద్య యొక్క ప్రాముఖ్యతను**

1952లో మౌలానా ఆజాద్ కాలేజీలో విద్యార్థులను ఉద్దేశించి ఆయన ఇలా ప్రసంగించారు: "విద్య అనేది అణగారిన వర్గాలకు అతిపెద్ద ఆయుధం. ఇది మీ మనస్సులను మేల్కొల్పుతుంది, మీ హక్కులను తెలుసుకునేలా చేస్తుంది, మరియు సమాజంలో సమానత్వాన్ని సాధించేలా చేస్తుంది."

ఆయన ఇంకా ఇలా అన్నారు: "విద్య లేని సమాజం అజ్ఞానంలో మునిగి ఉంటుంది. మీరు విద్యను సాధించండి, ఆలోచించండి, మరియు సమాజాన్ని మార్చండి." ఈ ప్రసంగం ద్వారా ఆయన యువతను విద్య ద్వారా సామాజిక సంస్కరణలకు సిద్ధం చేశారు. ఆయన స్వయంగా విద్య ద్వారా తన జీవితాన్ని మార్చుకున్న వ్యక్తి కావడం వల్ల, ఈ సందేశం మరింత బలంగా యువతలో ప్రతిధ్వనించింది.

**మతం మరియు నీతి గురించి**

1950లో బౌద్ధ సమావేశంలో అంబేద్కర్ గారు మతం యొక్క పాత్ర గురించి మాట్లాడారు: "మతం అనేది మానవుడి నీతి ఆధారంగా ఉండాలి, అధికార ఆధారంగా కాదు. మతం సమాజాన్ని ఏకం చేయాలి, విభజించకూడదు. బౌద్ధ ధర్మం ఈ ఆదర్శాలను పాటిస్తుంది కాబట్టే నేను దీనిని ఎంచుకున్నాను."

మరియు"మతం మనిషిని భయపెట్టడానికి కాదు, అతనిని ధైర్యవంతుడిగా, నీతిమంతుడిగా మార్చడానికి ఉండాలి." ఈ ప్రసంగం ఆయన మతంపై ఉన్న హేతుబద్ధమైన దృక్పథాన్ని మరియు సమాజాన్ని నీతిపరంగా ఉన్నతంగా చేయాలనే ఆలోచనను వెల్లడిస్తుంది.

ఈ ప్రసంగాలు అంబేద్కర్ గారి బహుముఖ వ్యక్తిత్వాన్నిసంస్కర్తగా, ఆర్థికవేత్తగా, రాజనీతిజ్ఞుడిగా, మరియు ఆధ్యాత్మిక ఆలోచనాపరుడిగాప్రదర్శిస్తాయి. ఆయన కార్మికుల హక్కులు, సామాజిక స్వాతంత్ర్యం, ఆర్థిక సమానత్వం, మహిళల సాధికారత,యువత విద్యా రంగాలపై,రాష్ట్రాల ఐక్యత, మరియు మతం యొక్క నీతిపై చేసిన ప్రసంగాలు భారతీయ సమాజానికి ఇప్పటికీ స్ఫూర్తినిస్తాయి. ఆయన సందేశాలు కేవలం ఆనాటి సమస్యలకు పరిమితం కాకుండా, ఈ రోజు కూడా సామాజిక న్యాయం కోసం పోరాడే వారికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయి.

..

**ఎల్. ఉపేందర్ 994949267**



### 1951లో హిందూ కోడ్ ప్రాముఖ్యత

"ఈ బిల్ హిందూ సమాజంలో స్త్రీలకు సమాన హక్కులను ఇస్తుంది. వారసత్వంలో, వివాహంలో, విడాకులలో స్త్రీలకు సమానత్వం లేకపోతే, ఆ సమాజం పురోగమించదు. ఈ బిల్ స్త్రీలను బానిసలుగా చూడటం మానేసి, వారిని సమాన భాగస్వాములుగా గుర్తిస్తుంది."

"ఈ బిల్లు వ్యతిరేకించే వారు సాంప్రదాయం పేరుతో అన్యాయాన్ని కొనసాగించాలనుకుంటున్నారు. కానీ నేను చెప్తున్నానుసాంప్రదాయం అన్యాయంగా ఉంటే దానిని మార్చాలి."

ఈ బిల్ అప్పట్లో పాస్ కాలేదు కానీ, ఆయన రాజీనామా చేసిన తర్వాత కొన్ని సంవత్సరాలకు దీని ఆలోచనలు చట్టాలుగా మారాయి. ఈ ప్రసంగం మహిళా సాధికారతకు ఆయన చేసిన కృషిని చూపిస్తుంది.



# 'పోలీస్ వారి హెచ్చరిక' ఆడియో లాంచ్



అభ్యుదయ దర్శకుడు బాబ్జీ రూపొందించిన లేటెస్ట్ ఎంటర్‌టైనర్ """పోలీస్ వారి హెచ్చరిక "" !. తూలికా తనిష్క్ క్రియేషన్స్ బ్యానర్‌పై నిర్మాత బెల్లి జనార్ధన్ ఈ చిత్రాన్ని నిర్మించారు. ఏప్రిల్ 12న ఈ సినిమా ఆడియో లాంచ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ ఈవెంట్ లో తనికెళ్ళ భరణి మాట్లాడుతూ.. "నేను గతంలో బాబ్జీ తో కలిసి పని చేశాను. కానీ ఈ చిత్రంలో ఔట్ డోర్ లో ఉండటం వల్ల చేయలేకపోయాను. కానీ బాబ్జీ తో ఉన్న సాన్నిహిత్యం వల్ల ఈ సినిమా ఆడియో లాంచ్ ఈవెంట్ కి వచ్చాను. ఈ సినిమా కంటెంట్ గురించి విన్నాను. ఆ కంటెంట్ విన్నాక ఈ సినిమాని కచ్చితంగా సపోర్ట్ చెయ్యాలి అనిపించింది. అంత బాగుంది. ఈ సినిమా కంటెంట్ పై నాకు నమ్మకం ఉంది. ఈ సినిమాని తప్పకుండా మీరు ఆదరిస్తారని కోరుకుంటున్నాను" అని అన్నారు. జయసుధ మాట్లాడుతూ, " బాబ్జి సినీ పరిశ్రమ లోకి వచ్చినప్పటి నుంచి నాకు బాగా పరిచయం . చాలా అద్భుతమైన డైరెక్టర్.. ఇప్పుడు వాళ్ళ అబ్బాయితో ఈ సినిమా తీశారు. సినిమా కంటెంట్ చాలా బాగుంది. ఈ సినిమా పాటలు విన్నాను. వినసొంపుగా చాలా బాగున్నాయి. ఈ సినిమా కచ్చితంగా పెద్ద హిట్ అవుతుందని భావిస్తున్నాను. డైరెక్టర్ బాబ్జీకి, నిర్మాత బెల్లి జనార్ధన్ కి ఆల్ ది బెస్ట్ " అని అన్నారు.

## ఫిలిం ఫైనాన్సర్ బంగారు బాబు కుమారుడి వివాహం

ఫార్మా రంగానికి చెందిన ఇద్దరు పారిశ్రామిక దిగ్గజాలు వియ్యమందితే ఆ వివాహ మహోత్సవం ఎంత ఘనంగా, ఎంత వైభవోపేతంగా జరుగుతుందో చెప్పటానికి వేదికగా నిలిచింది హైదరాబాదులోని హైటెక్స్ కన్వె న్షన్ సెంటర్. ఏప్రిల్ రాత్రి జరిగిన ఆ వివాహ వేడుకకు సినీ, రాజకీయ, ఫార్మా రంగాలకు చెందిన వేలాది మంది ప్రముఖులు తరలి రావటం వియ్యమందిన ఆ ఇద్దరు ప్రముఖుల పలుకుబడి, ప్రాభవాలకు నిదర్శనంగా నిలుస్తుంది. తెలుగు చలనచిత్ర పరిశ్రమలో ఎన్నెన్నో ప్రతిష్టాత్మక చిత్రాలకు ఫైనాన్స్ చేసిన ప్రముఖ ఫిలిం ఫైనాన్షియర్ ఆర్. సెక్యూర్డ్ ఫైనాన్స్ అధినేత బంగారు బాబు (ఈవీ రెడ్డి రాజారెడ్డి) చిన్న కుమారుడు క్రాంతి రెడ్డి వివాహ మహోత్సవం ప్రపంచ ఫార్మారంగంలో గొప్ప వ్యక్తిగా, శక్తిగా ఎదిగి వేలాది



మందికి జీవనోపాధి కల్పించిన పారిశ్రామిక దిగ్గజం బాలాజీ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ అధినేత సీతారామిరెడ్డి - రామ సీత దంపతుల కుమార్తె శిరీషతో వైభవోపేతంగా జరిగింది. కాగా బంగారు బాబుకు సినిమా రంగంతో ఉన్న విశేష అనుబంధం నేపథ్యంలో ఈ వివాహ వేడుకకు ఎందరెందరో సినీ ప్రముఖులు విచ్చేసి నూతన వధూవరులకు శుభాశీస్సులు అందజేశారు. ప్రముఖ నటీనటులు డాక్టర్ మురళీమోహన్, నట కిరీటి డాక్టర్ రాజేంద్రప్రసాద్, లేడీ సూపర్ స్టార్ విజయశాంతి, సహజనటి జయసుధ, ప్రముఖ నటులు, నిర్మాత, దర్శకుడు ఆర్. నారాయణ మూర్తి, సాయికు మార్, రఘు బాబు, దాసరి అరుణకుమార్, తదితరులతోపాటు అగ్రశ్రేణి నిర్మాతలు అల్లు అరవింద్, దిల్ రాజు, కే.ఎస్. రామారావు.

## 'త్రిబాణధారి బార్బారిక్' చిత్రంపై నమ్మకంతో ప్రమోషన్స్ లో జోరు పెంచిన సత్యరాజ్



బాహుబలి సినిమాతో నేషనల్ వైడ్‌గా కట్టప్ప పాత్రలో సత్య రాజ్ అందరినీ అలరించారు. సౌత్‌లో సత్యరాజ్ హీరోగా, కారెక్టర్ ఆర్టిస్ట్‌గా వందల చిత్రాల్లో నటించారు. ఇప్పటికీ సత్యరాజ్ చేతి నిండా ప్రాజెక్టులతో కుర్ర హీరోలకు పోటీ అనేట్టుగా పని చేస్తున్నారు. సినిమాని ప్రమోట్ చేయ దంలోనూ కుర్ర హీరోలతో పోటీ పడు తున్నారు సత్యరాజ్. సత్యరాజ్ ప్రముఖ పాత్రలో నటించిన చిత్రం 'త్రిబాణధారి బార్బరిక్'. స్టార్ డైరెక్టర్ మారుతి సమర్పణలో వానర సెల్యులాయిడ్ బ్యానర్‌పై విజయ్‌పాల్ రెడ్డి అడిదాల నిర్మించిన ఈ చిత్రానికి మోహన్ శ్రీవత్స దర్శకత్వం వహించారు. ప్రస్తు తం పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో టీం బిజీగా ఉంది. ఇప్పటి వరకు రిలీజ్ చేసిన కంటెంట్ అందరినీ అలరించింది. పాటలు, టీజర్, గ్లింప్స్ ఇలా ప్రతీ ఒక్కటీ ఆడియెన్స్‌లో సినిమా పట్ల ఆసక్తిని పెంచింది. ప్రస్తుతం మ్యూజి కల్ ప్రమోషన్స్‌లో భాగంగా ట్రెండ్‌ను ఫాలో అయ్యారు సత్యరాజ్. 'అనగా అనగా కథలా' అనే పాట ఈ మధ్య రిలీజ్ అయి యూట్యూబ్‌లో సంచలనంగా మారిన సంగతి తెలి సిందే. తాత, మనవరాలి మధ్య ఉండే బాండింగ్‌ను చూపించేలా ఈ పాటను చిత్రీకరించారు. ఈ పాట ప్రమోషన్స్‌లో భాగంగా సత్యరాజ్ రీల్స్ చేశారు. ప్రస్తుతం సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా హీరో హీరోయిన్లంతా కూడా రీల్స్ చేస్తుం డగా.. సత్యరాజ్ సైతం ఈ ట్రెండ్‌లో పాల్గొన్నారు. త్రిబాణధారి బార్బరిక్ సినిమాను తనదైన శైలిలో ప్రమోట్ చేస్తున్నారు.

# విజయశాంతి మాట్లాడుతుంటే ఈ ఈవెంట్ లో నాన్నలేని లోటు భర్తీ అయింది-ఎన్టీఆర్




నందమూరి కళ్యాణ్ రామ్ మోస్ట్ ఎవైటెడ్ మూవీ అర్జున్ S/O వైజయంతి. ఈ చిత్రంలో విజయశాంతి పవర్ ఫుల్ పాత్రలో కనిపిస్తున్నారు. ఈ యాక్షన్-ప్యాక్డ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌లో ఈ రెండు పాత్రలు మధ్య డైనమిక్స్ కీలకంగా వుండబోతున్నాయి. ప్రదీప్ చిలుకూరి దర్శకత్వం వహించి ఈ చిత్రాన్ని అశోక క్రియేషన్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ బ్యానర్‌లపై అశోక్ వర్ధన్ ముప్పా, సునీల్ బలుసు నిర్మించారు. ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేస్తోంది. 'అర్జున్ S/O వైజయంతి' టీజర్, సాంగ్స్‌కి ట్రెమం డస్ రెస్పాన్స్ వచ్చింది. ఈ సినిమా ఏప్రిల్ 18న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ మ్యాసీవ్ ప్రీరిలీజ్ & ట్రైలర్ లాంచ్ ఈవెంట్ నిర్వహించారు. మ్యాన్ ఆఫ్ మాసెస్ యంగ్ టైగర్ ఎన్టీఆర్ చీఫ్ గెస్ట్‌గా ఈ వేడుక జరి గింది. యంగ్ టైగర్ ఎన్టీఆర్ మాట్లాడుతూ.. ఈ వేదిక పైన నేను అన్న నిలుచున్నప్పుడు నాన్న చాలా సార్లు వచ్చి మాట్లాడడం జరిగింది. నాన్నలేని లోటు తీరినట్లు అయింది విజయశాంతి మాట్లాడుతుంటే. ఈవెంట్‌లో నాన్న ఉంటే ఎలా ఉండేదో విజ యశాంతి మాట్లాడుతూ ఉంటే ఆ లోటు నాకు భర్తీ అయిపోయింది. చాలామంది గొప్ప సిని మాలు చేసి అద్భుతంగా అలరించారు. కానీ విజయశాంతి సాధించినటువంటి గొప్పతనం ఏ మహిళ సాధించలేదు, కర్తవ్యం, ప్రతిఘటన, మగరాయుడు ఇలా ఎన్నో వైవిధ్యమైనటువంటి పాత్రలు చేశారు. నాకు తెలిసి భారత దేశంలో ఏ నటి విజయశాంతి లాంటి వైవిధ్యమైనటువంటి పాత్రలు చేయలేదు. ఆ ఘనత ఆవిడ ఒక్కరికే దక్కింది. భారతదేశ చలనచిత్ర పటంలో హీరోలకి సమానంగా నిలుచున్న ఏకైక మహిళ విజయశాంతే. ఈ చిత్రం ఆలోచన కూడా కర్తవ్యంలో ఉన్న పాత్రకు ఒక కొడుకు పుడితే ఎలా ఉంటుందో అనే ఆలోచన నుంచే మొదలయింటుందని భావిస్తున్నాను. ఈ వేడుకకు రావడం అభిమానులందరినీ కలుసుకోవడం చాలా ఆనందంగా ఉంది. ఈ సినిమా నేను చూశాను. విజయశాంతి లేకపోతే ఈ సినిమా లేదు. పృథ్వీ లేకపోతే, సోహెల్ లేకపోతే ఈ సినిమా లేదు. ప్రదీప్ చిలుకూరి డైరెక్టర్ కాకపోతే ఈ సినిమా లేదు. సునీల్, అశోక్ ప్రొడ్యూసర్స్ లేకపోతే ఈ సినిమా లేదు. ఒక్కొక్కళ్ళు ప్రాణం పెట్టి ఈ సినిమాకు పని చేశారు. సినిమా చుసిన నాకు తెలుసు ఈ సినిమాని వాళ్ళు ఎంత నమ్మారో. 18 తారీఖున మీ అందరి ముందుకు రాబోతుంది ఈ సినిమా. రాసి పెట్టుకోండి. ఆఖరి 20 నిమిషాలు థియే టర్స్‌లో కూర్చున్న ప్రతి ఒక్కరి కళ్ళల్లో నీళ్లు తిరుగుతాయి. అంత అద్భుతంగా మలిచారు. ప్రతిసారి కాలర్ ఎగరేయమని నేను చెప్తుంటాను. ఈసారి కళ్యాణ్ అన్న కాలర్ని నేను ఎగరేస్తు న్నాను. కళ్ళ నుంచి నీళ్లు ఆపుకోవడం నావల్ల కాలేదు. రేపొద్దున్న మీ అందరికీ అర్థమవు తుంది. ఆ ఆఖరి 20 నిమిషాలు అలా రావడానికి కారణం కళ్యాణ్ అన్న మాత్రమే. ఆయన ఆ ఆలోచనని నమ్మక పోయి ఉంటే. ఒక ప్రేక్షకుడిగా నేను ఎంజాయ్ చేసే వాడిని కాదు. ఆయన నమ్మి డెడికేటెడ్‌గా వర్క్ చేశారు. అర్జున్ సన్ ఆఫ్ వైజయంతి కళ్యాణ్ అన్న కెరీర్ లో ఒక స్పెషల్ మూవీగా నిలిచిపోతుంది. విజయశాంతిని అమ్మ అని నమ్మేసి చేశారు. తల్లిగా నమ్మేశారు కాబట్టే అంత అద్భుతంగా పెర్ఫార్మ్ చేయడం జరిగింది.

## ఇంట్రెస్టింగ్‌గా 'పాంచ్ మినార్' టీజర్

రాజ్ తరుణ్ హీరోగా రామ్ కడుముల దర్శకత్వంలో రూపొందిన క్రైమ్ కామెడీ ఎంటర్ టైనర్ 'పాంచ్ మినార్'. గోవింద రాజు ప్రజెంట్ చేస్తున్న ఈ చిత్రాన్ని కనెక్ట్ మూవీస్ ఎల్‌ఎల్‌పి బ్యానర్ పై మాధవి, ఎమ్ఎస్ఎమ్ రెడ్డి నిర్మిస్తున్నారు. ఇప్పటికే రిలీజైన ఫస్ట్ లుక్ మంచి రెస్పాన్స్ వచ్చింది. ఫస్ట్ సింగిల్ మిడిల్ క్లాస్ ఆంథమ్ 'ఏం బతుకురా నాది' సాంగ్ వైరల్ అయ్యింది. డైరెక్టర్ మారుతి టీజర్ ని లాంచ్ చేశారు. ఈ సంద ర్భంగా డైరెక్టర్ మారుతి మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. పాంచ్ మినార్ టైటిల్ చాలా బాగుంది.



గోవిందరాజు చాలా ప్యాషన్ ఉన్న వ్యక్తి. ఎలాగైనా సాధించాలి నిలబడాలనే కసి పట్టుదలతో ఈ సినిమాని తీశారు. కెమెరా వర్క్ చాలా ప్రామిసింగ్ గా ఉంది. సినిమాని చాలా రిచ్ గా తీశారు. టీజర్ చాలా ఇంట్రెస్టింగ్ గా ఉంది. డెఫినెట్ గా ఈ సినిమా మంచి విజయాన్ని సాధిస్తుందని నమ్మకం ఉంది. ఈ సినిమాతో రాజ్ తరుణ్ కి కూడా బెస్ట్ స్టార్ట్ అవుతుందని నమ్ముతున్నాను. టీజర్ చూడగానే సినిమా హిట్ అవుతుందని నమ్మకం కలిగింది. మంచి సినిమా. డెఫినెట్ గా ఎంకరేజ్ చేయాలని ఈ వేడుకకు రావడం జరిగింది. ప్రోడక్ట్ చాలా ప్రామిసింగ్ గా క్వాలిటీ గా ఉంది. చిన్న బడ్జెట్ లో క్వాలిటీ ప్రోడక్ట్ తీయడం అంత ఈజీ కాదు. చాలా కష్టపడాలి. అలాంటి కష్టం ఈ సినిమాకి పడ్డారు. ఇలాంటి మంచి సినిమాలు ఎంకరేజ్ చేయండి. గోవిందరాజు అండ్ టీం ని బ్లెస్ చేయండి. అందరికీ థాంక్యూ సో మచ్'అన్నారు. నిర్మాత ఎస్ కే ఎన్ మాట్లాడుతూ... ఈ సినిమా చాలా మంచి విజయాన్ని సాధించి అందరికీ మంచి లాభాలు రావాలని కోరుకుంటున్నాను. డైరెక్టర్ గా పరిచయం అవుతున్న రామ్ కి అభినందనలు. శేఖర్ చంద్ర మంచి మ్యూజిక్ ఇచ్చారు. లిరిక్ రైటర్ అనంత శ్రీరామ్ ఇందులో మంచి పాట రాశారు. హీరోయిన్ రాశి సింగ్ తెలుగు నేర్చుకొని చాలా చక్కగా మాట్లడుతున్నారు. ఆమె మంచి సినిమాలు చేయాలని కోరుకుంటున్నాను. ఈ ఈవెంట్ చూస్తుంటే చాలా పాజిటివ్ గా ఉంది. రాజ్ తరుణ్ టైమింగ్ చాలా బాగుంటుంది. ఈ సినిమాతో స్పాంటేనియస్ స్టార్ రాజ్ తరుణ్ అనే టైటిల్ ఇవ్వాలని నిర్మాతల్ని కోరుతున్నాను. తనది నేచురల్ టైమింగ్. తనకి ఇక్కడి నుంచి అన్ని మంచి శుభాలే జరగాలని కోరుకుంటున్నాను' అన్నారు.



## ఏప్రిల్ 18న పాడింగ్టన్ ఇన్ పెరూ ట్రైలర్

'పాడింగ్టన్ ఇన్ పెరూ' తాజా ట్రైలర్‌లో అందరికీ ఇష్టమైన ఎలుగుబంటి పెరూ అడవుల గుండా తన గొప్ప సాహసయాత్రకు బయలుదేరినట్లు కనిపిస్తుంది. ఈ ప్రసిద్ధ కుటుంబ వినోదం యొక్క మూడవ భాగం సాహసం మరియు రహస్యాలతో నిండి ఉంది, ప్రేమగల ఎలుగుబంటి అత్త లూసీ మరియు ఎల్ డొరాడోలను వెతుకుతూ ప్రమాదకరమైన అడవులు, అస్థిర నదులు మరియు పురాతన శిథిలాల గుండా ప్రయాణిస్తుంది. లిపాడింగ్టన్ ఇన్ పెరూలి యొక్క తాజా ట్రైలర్ ఇక్కడ ఉంది. పాడింగ్టన్ ఇన్ పెరూను డౌగల్ విల్సన్ దర్శకత్వం వహించారు మరియు మార్క్ బర్టన్, జాన్ ఫోస్టర్, జేమ్స్ లామోంట్ రాశారు. ఈ చిత్రంలో హ్యూ బోన్నెవిల్లే, ఎమిలీ మోర్టిమర్, జూలీ వాల్టర్స్, జిమ్ బ్రాడ్‌బెంట్, ఇమెల్డా స్టాంటన్, కార్లా టౌస్ నటించగా, ఒలివియా కోల్మన్, ఆంటోనియో బాండెరాస్, బెన్ విన్షా పాడింగ్టన్ గాత్రదానం చేశారు.



## మయూర భంగిమలో

**శ్రీలీల నాట్యమాడితే మయూరం పురి విప్పి ఆడినట్టు ఉంటుంది. అంత అందంగా నాట్యం చేయగల ప్రతిభావని. మాస్ డ్యాన్స్ క్లాస్ డ్యాన్స్ కలగలిపి ఉర్రూతలూగించగల సమర్థురాలు. అందుకే బాలీవుడ్ కోలీవుడ్ టాలీవుడ్ అనే తేడా లేకుండా అన్నిచోట్లా అవకాశాలొస్తున్నాయి. ఈ బ్యూటీ తాజాగా ఇన్ స్టాలో షేర్ చేసిన ఓ ఫోటోగ్రాఫ్ ఇంటర్నెట్‌ని షేక్ చేస్తోంది. ఇందులో పసుపు రంగు చీరలో కనిపించిన శ్రీలీల నాభి సొగసును ఆవిష్కరిస్తూ హొయలు పోతోంది.**

అలా విరహంగా ఒళ్లు విరుచుకుంటున్న భంగిమలో ఎంతో హాలి గా కనిపిస్తోంది. మయూరం పురి విప్పినట్టుగా ఉంది భంగిమ! అంటూ ఫ్యాన్స్ ప్రశంసలు కురిపిస్తున్నారు. పసుపు రంగు చీర రవికెలో శ్రీలీల ఎంతో అందంగా కనిపిస్తోంది. బాలీవుడ్‌లో కార్తీక్ ఆర్యన్ సరసన ఓ చిత్రంలో నటిస్తున్న శ్రీలీల తెలుగులోను పలు చిత్రాలకు సంతకాలు చేసింది. బాలీవుడ్ సినిమా చిత్రీకరణలో ఉండగానే యువహీరో కార్తీక్ ఆర్యన్ తో శ్రీలీల డేటింగ్ చేస్తోందంటూ ప్రచారం సాగుతోంది. ఆ ఇద్దరూ జంటగా ఉన్న ఫోటోలను అభిమానులు వైరల్ చేస్తున్నారు. బ్లాక్ బస్టర్ ఫ్రాంఛైజీ ఆషిఖీ ఫ్లేవర్ తో పార్ట్ 3 తెరకెక్కిస్తున్నారని అభిమానులు భావిస్తున్నా కానీ, పూర్తిగా కొత్త కథతో రూపొందిస్తున్నామని ఆషిఖీ మేకర్స్ వెల్లడించారు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044